ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**


బుధ వారము, ఫిబ్రవరి 21, 2007

12 వ శా. స. IX స. వాల్యూం -- I నంబరు --5

శక సంవత్సరము - 1928, ఫాల్గుణం - 2

**WEDNESDAY, THE 21st FEBRUARY, 2007**

**12 L.A. IX S. VOL-- I No. - 5**

**2 - Phalgun, 1928 - S.E.**


#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాధరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( తొమ్మిదవ సమావేశము : ఐదవ రోజు )
**బుధవారము, ఫిబ్రవరి 21, 2007**
**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము
వాయిదా తీర్మానముల గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. ప్రభుత్వ బిల్లు
2007, ఆంధ్రప్రదేశ్ అధికార భాషల (సవరణ) బిల్లు
4. జీరో అవర్
5. ప్రకటన
6. 2007–2008 సం.పు వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెట్)పై – సాధారణ చర్చ
**(మొదటి రోజు)**

**&&&&&&&&**

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: I wish a happy morning to all of you. To-day, I have received the Adjournment Motions:

1. Adjournment Motion given notice of by Sri D. Narendra Kumar garu and others regarding failure of the Government in providing remunerative price for turmeric is disallowed.

2. Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao garu and others regarding payment of remunerative price for turmeric is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding fixation of minimum support price for turmeric and the need for market intervention by markfed is disallowed.

4. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding attempts of the State Government to attack Eenadu with political motives and the consequential apprehensions among the media is disallowed.

5. Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding minimum support price for turmeric and sugar cane is disallowed.

6.Adjournment Motion given notice of by Sri L. Raja Rao garu regarding supply of inferior quality cement and cement sheets for the houses constructed under Indiramma Scheme is disallowed.

ఈరోజు జనరల్ బడ్జెటుపై చర్చ మొదలవుతుంది.

(ఈదశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు – ప్రభుత్వం మొద్దు నిద్ర లేవాలి, పసుపు రైతును ఆదుకోవాలి అని వ్రాసివున్న ప్లకార్డులను సభలో ప్రదర్శించారు. అదే విధంగా టిఆర్ఎస్ పార్టీ సభ్యులు కూడా – పసుపుకు కనీస మద్దతు ధర కల్పించాలి, పసుపు రైతును కాపాడాలి అని వ్రాసి వున్న ప్లకార్డులను ప్రదర్శించారు. )

డా. జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్) : సార్, తెలంగాణా ప్రాంతమైన నిజామాబాదు జిల్లాలోని 30 వేల మంది పసుపు రైతులకు సంబంధించిన అంశం ఇది. పసుపుకు మద్దతు కల్పించాలని ప్రభుత్వానికి అనేక రైతు సంఘాలు ప్రభుత్వానికి రెప్రజెంటేషన్స్ ఇచ్చాయి. పసుపు పండించిన రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు సార్. ప్రత్యేకంగా నిజామాబాదు, మెదక్, కరీంనగర్ జిల్లాల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది.

మిస్టర్ స్పీకర్ : పసుపు ధరపై మాట్లాడడానికి ఈరోజు మీకు అవకాశం వస్తుంది. ఈరోజు బడ్జెటుపై చర్చ మొదలవుతుంది కాబట్టి అప్పుడు వివరంగా మాట్లాడండి. దీనిపై ప్రభుత్వం కూడా స్పందిస్తుంది. చర్చలో మీమీ అభిప్రాయాలు చెప్పండి, then the Government will react.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) : సార్, మీ జిల్లా కూడా వుంది, ప్రభుత్వంతో ఒక స్టేటుమెంటు ఇప్పించండి.

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు) ః సార్, ప్రభుత్వం స్పందించాలి, పసుపు రైతులను ఆదుకోవలసిన అవసరం వుంది.

మిస్టర్ స్పీకర్ ః నరేంద్ర కుమార్‌గారూ, పసుపు ధరపై ఈరోజు మీరే మాట్లాడతారు, ఈరోజు బడ్జెటుపై చర్చను మీరే ఇనీషియేట్ చేస్తున్నారు, మీకు అవకాశం ఉంటుంది కాబట్టి ఆ విషయంపై ఎక్కువ సేపు మాట్లాడవచ్చు .

శ్రీ డి. నరేంద్ర కుమార్ ః సార్, ఇది చాలా ఇంపార్టెంటు ఇష్యూ . రైతులకు సంబంధించిన అంశం .

మిస్టర్ స్పీకర్ ః అవునండీ, ఇంపార్టెంటు కాదని ఎవరూ అనలేదు. ఖచ్చితంగా దానిపై మాట్లాడండి. ప్రభుత్వం నుంచి స్పందన వస్తుంది.

శ్రీ డి. నరేంద్ర కుమార్ ః ప్రభుత్వంతో మాట్లాడినా లాభం లేకుండా పోతోంది సార్ . ముఖ్యమంత్రి గారిని ఇప్పటికే మూడు సార్లు కలిశాం .

(Interruptions)

శ్రీ డి. శ్రీనివాస్ ః అధ్యక్షా, ఆందోళనకరమైన పరిస్థితిని ప్రభుత్వం గమనిస్తోంది. Government is very much concerned about it. సంబంధిత మంత్రిగారు లేరు, మీరు ఒక టైము ఫిక్స్ చేస్తే government will make a Statement.

మిస్టర్ స్పీకర్ ః పసుపు ధరపై ప్రభుత్వం ఒక స్టేటుమెంటు చేస్తుంది, నేను టైము ఫిక్సప్ చేస్తాను. Now, Question Hour.

డా. జి. విజయరామారావు ః ఈరోజా, రేపా? టైము ఎప్పటికి ఫిక్స్ చేస్తారో చెప్పండి సార్ .

మిస్టర్ స్పీకర్ ః కన్‌సర్న్డ్ మినిష్టర్ గారు ఇప్పుడు లేరు. మిమ్ములనందరినీ సంప్రదించి ఒక స్టేటుమెంటు ఇప్పిస్తాను. ఈరోజు వారితో మాట్లాడి, మీతో చర్చించి, టైము ఫిక్సప్ చేసి చెబుతాను.

Question No.41(7209) is postponed at the request of the Member.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## వాయిద్య కళాకారుల సంక్షేమం

ప్రశ్న నెం.**42(7056)**

Sri J. Ranga Reddy (Miryalaguda), Nomula Narasimhaiah (Nakrekal), M.A. Gafoor (Kurnool), T. Veerabhadram(Khammam), Paturu Ramaiah (Nidumolu), M. Nrsimha (Ibrhaimpatnam), K. Lakshmana Murthy (Nagur), Sunnam Rajaiah (Bhadrachalam) and Sri K. Venkatanarasaiah (Madhira) - Will the Minister for Rural Development, Rural Water Supply, Employment Generation and Backward Classes Welfare be pleased to state:

a) whether there is any proposal to constitute Cooperative Federation at the State level with units in the districts and villages to promote welfare of Vayidya Kalakarulu;

b) if not, whether the same will be considered at least now; and

c) whether any action has been taken to fill up vacant musician posts in the temples, supply of instruments on subsidy, sanction of old-age pension, house sites and issue of identity cards etc. to Vayidya Kalakarulu (Musicians) as part of welfare activity to the weaker sections?

**MINISTER FOR RURAL DEVELOPMENT(SRI D. SRINIVAS):**

a) No, Sir,

b) No, Sir,

c)
1. The Government in Revenue (Endowments) Department are taking necessary action for filling up the (3) vacancies of Bajantries as per rules.
2. There is no provision to supply instruments on subsidy to Vayidya Kalakarulu.
3. The Government in Panchayat Raj & Rural Development (Rural Development) Department are considering for sanction of old-age pension to Vayidya Kalakarulu among others who have attained the age of 65 years and are below the poverty line, subject to availability of funds.

   The Government in Youth Advancement, Tourism and Culture Department is giving g financial assistance @ Rs. 500/- per month to 2905 eligible artists including Vayidaya Kalakarulu.

4. The Government in Revenue Department are allotting house sites to the poor people including Vayidya Kalakarulu, who are not owning houses and are below the poverty line, subject to availability of Government land.
5. The Government in Youth Advancement, Tourism & Culture Department have issued 36,000 Identity Cards to all artists including Vayidya Kalakarulu so far.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా ఆరు లక్షల మంది వాయిద్య కళాకారులు పని చేస్తున్నారు. పోయిన శాసనసభా సమావేశాల సందర్భంగా 30 వేల మంది కళాకారులు ఇక్కడికి వచ్చి, వారి సమస్యలపై ప్రభుత్వానికి ఒక మెమోరాండమ్ సమర్పించడం జరిగింది. వారి సంక్షేమానికి సంబంధించి మేము స్పెసిఫిక్‌గా కొన్ని విషయాలు ప్రభుత్వాన్ని అడిగితే ప్రభుత్వం తరపున సమాధానం ఇచ్చిన మంత్రిగారేమో లేదండీ, లేదండీ అంటున్నారు. లేదండీ, లేదండీ అంటే ఇక ప్రభుత్వం ఎందుకు సార్? లేదండీ అని అంటే మాత్రం, వాయిద్య కళాకారులు ప్రభుత్వాన్ని వాయించి వదలిపెడతారు, ఊరుకోరు. ఈరోజు శాసనసభలో ప్రశ్న వచ్చింది కాబట్టి ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి వారికి సంబంధించినటువంటి రాయితీలు స్పష్టంగా ప్రభుత్వం ప్రకటిస్తుందని వాళ్లంతా ఎదురు చూస్తున్న తరుణంలో మంత్రిగారు ఆరకమైన సమాధానం చెప్పడం సరైనది కాదు. ఎందుకంటే గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఈ వృత్తి మీద ఆధారపడి ఆరు లక్షల మంది పని చేస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో ఒక ఫెడరేషన్ ప్రత్యేకంగా తమకోసం ఏర్పాటు చేయాలని వీళ్లు కోరుతున్నారు. ఎందుకంటే, వీళ్లకు అవసరమైన పరికరాలు కొనాలంటే ఒక యూనిట్‌కు లక్ష రూపాయల పెట్టుబడి పెట్టవలసిన పరిస్థితి వుంది. ఆవిధంగా లక్ష రూపాయలు పెట్టి పరికరాలు కొనలేక ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి వారికి సొసైటీలు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పించి, లక్ష రూపాయల రుణాన్ని సబ్సిడీ మీద ఇప్పించి వాళ్లు పరికరాలు కొనుక్కునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అదే విధంగా ఈ కళాకారులకు సంవత్సరం పొడవునా పని వుండదు, సంవత్సరంలో కేవలం మూడు మాసాలు మాత్రమే పని వుంటుంది. కాబట్టి మిగతా కాలానికి వారికి పెన్షన్లు ఇవ్వాలని కోరుతున్నారు. కళాకారులు ఒక గ్రామం నుంచి మరొక

గ్రామానికి, ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వెళ్లినపుడు పోలీసులు వారిని ఆపడం, వేధించడం జరుగు తోంది. కావున ఈ కళాకారులకు ప్రభుత్వపరంగా గుర్తింపు కార్డులు ఇచ్చినట్లయితే ఇబ్బంది లేకుండా ఉంటుంది.
ఉ.8.40

అదేవిధంగా చాలామంది లారీలలో, ట్రాక్టర్లలో వెళుతుంటే యాక్సిడెంట్సు జరుగుతున్నాయి. అందువల్ల వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వపరంగా ఇన్స్యూరెన్సు స్కీమ్ ఏర్పాటు చేసి ఇన్స్యూరెన్సు ఇవ్వాలని కోరుతున్నాము. వారికి ప్రభుత్వపరంగా ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు ఇవ్వాలి. రాష్ట్ర లెవెల్‌లో ఒక ఫెడరేషన్ ఏర్పాటు చేస్తే , వారి సంక్షేమం గురించి చర్చించడానికి అవకాశం ఉంటుంది. అది ప్రభుత్వం తప్పనిసరిగా ఆలోచించాలి. లేదండీ, లేదండీ అనకుండా చేస్తామండీ అనే పద్ధతిలో ప్రభుత్వం సమాధానం చెప్పాలి తప్ప లేదంటే ఆరులక్షల మంది నిరుత్సాహానికి, అన్యాయానికి గురి అవుతారు. అందువల్ల మంత్రిగారు మరొకసారి ఆలోచించి వీరి సమస్యలు పరిష్కారం చేయడానికి పూనుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్)ః అనేక మంది ఎండోమెంట్సు ఆధ్వర్యంలో దేవాలయాలలో పనిచేస్తున్నారు. అక్కడ వారికి పూర్తి స్థాయి జీతం ఇచ్చినట్లయితే ఉపాధి దొరుకుతుంది. దేవాలయ కార్యక్రమాలకు ఉపయోగపడతారు. ఆ విధంగా ఎండోమెంట్సు డిపార్ట్‌మెంట్ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ః లేదండీ అనాలనే ఉద్దేశ్యము లేదు. ప్రభుత్వం ఎప్పుడూ అవునండీ అనే ప్రయత్నమే చేస్తుంది. బేసిక్‌గా వాయిద్య కళాకారులు నాయిబ్రాహ్మణ కులానికి చెందిన వారు. వారికి సెపరేట్ ఫెడరేషన్ ఉంది. ఇందులో ఎండోమెంట్సు, రెవిన్యూ, రూరల్ డిపార్ట్‌మెంట్, బిసిడబ్ల్యు, యూత్, కల్చరల్ అండ్ టూరిజమ్ డిపార్టుమెంట్సుకు సంబంధించిన చమత్కారమైన ప్రశ్న. You can see the officers gallery wherein officers from various departments have present for the purpose of this question. పెన్షన్సు గురించి మాట్లాడారు. I have referred the both the departments**.** రు.500 పర్‌మంత్ ఇస్తున్నారు. Including eligible artists ఐడెంటిటీ కార్డ్స్ 36 వేల మందికి ఇచ్చారు. అనదర్‌గా 5వేలు పెండింగులో ఉన్నాయి. బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫైనాన్సు కార్పొరేషన్‌లో మార్జిన్ మనీ అనేది ఉంది తప్ప సబ్సిడీ అనేది లేదు. వాళ్లు ఎవరైనా ఈ స్కీమ్స్ క్రిందకు వచ్చే ప్రయత్నం చేస్తే within the available amount, the Government will try to consider their request. అన్నిరకాల అసిస్టెన్సు ఇస్తున్నారు. ఇందిరమ్మ కార్యక్రమం క్రింద హౌసెస్, హౌస్ సైట్సు ఇస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్యః మంత్రిగారు వీరికి ప్రొవిజన్ లేదని అన్నారు. వాయిద్య కళాకారుల సంక్షేమాన్ని పెంపొందించడానికి జిల్లాలో గ్రామాల యూనిట్సుతో గ్రామ స్థాయి సహకార సమాఖ్య ఏర్పాటు చేసే ప్రతిపాదన లేదన్నారు. ఇప్పుడైనా పరిశీలిస్తారా? మొత్తం ప్రభుత్వానికి సంబంధించి అంశాలు రాబట్టడానికి కస్టోడియన్‌గా పేద ప్రజల సమస్యలను తీర్చడానికి ఉన్నాము. ప్రభుత్వం లేదని సమాధానమిస్తే 6లక్షల మంది బాధపడతారు. దీనిలో ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ పేదలున్నారు. యాభై శాతం మంది మైనారిటీలున్నారు. మైనారిటీల సంక్షేమం అంటున్నారు. వారు నోటితో ఊదడం వల్ల నోటి క్యాన్సర్ వస్తుంది. రోశయ్యగారు ఆరోగ్య శ్రీ పథకం పెట్టారు. అది వారికి కూడా పెట్టండి. సంబంధిత కార్పోరేషన్ అవైలబుల్ అమౌంట్ చెబితే

బాగుంటుంది. బిసి కార్పోరేషన్ నుండి వారికి పైసా రిలీజ్ అయితే తమరి ముందు నేను చెవికోసి ఇచ్చి పోతాను. తమరు సిద్ధపడతారా? ప్రతిదానికి ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ బండ్లు అనే కార్యక్రమాలతో జిందాతిలిస్మాత్‌తో ఎన్ని రోజులు బ్రతుకుతారు? 6లక్షల మందిని ఐడెంటిఫై చేయండి. యంత్రం మీ దగ్గర ఉంది. యంత్రం ద్వారా వివరాలు తెప్పించి వీరికి సంబంధించినవి చూడండి. కోనేరు రంగారావుగారు శబ్ధ కాలుష్యంతో కొంత నియంత్రిస్తామంటే వీళ్లు వాడే సన్నాయిమీద , బ్యాండ్ చప్పుడు ఎక్కువ ఉందని అంటున్నారు. వాటిని పరిశీలించమని అంటున్నాము. ఇందిరమ్మ రాజ్యం పేరుతో ఇంటింటి సౌభాగ్యం అన్నారు. మాటలలో కాదు, ప్రతిపాదన చేస్తారా, లేదా చెప్పండి.

శ్రీ డి. శ్రీనివాస్ః అధ్యక్షా, నేను ఒక మాట క్లియర్‌గా చెప్తాను. ఒక ప్రొఫెషన్ ఎనీబడీ కెన్ టేకప్. నార్మల్‌గా నాయిబ్రాహ్మణ కులానికి సంబంధించిన వారు ఇందులో ఎక్కువ ఉన్నారు. వేరే వారు టేకప్ చేస్తే కాదనరు. మూడు టెంపుల్సు మినహా అన్ని ఎల్జిబుల్ టెంపుల్సులో అపాయింటెడ్ మనుష్యులున్నారు. శాంక్షన్డ్ స్ట్రెంగ్త్ కంటే ఎక్కువ మంది అపాయింట్ అయ్యారు. మూడు టెంపుల్సులో కూడా అపాయింట్ చేయిస్తామని చెప్పడం జరిగింది. పెద్ద టెంపుల్సులో అయితే స్కేల్సు రు. 3452 నుండి రు.5072 వరకు ఉన్నాయి. ఎవరైతే ఉద్యోగాలు లేకుండా ఉన్నారో సంబంధిత ఆర్గనైజేషన్సు ద్వారా ప్రయత్నం చేస్తే దానికి బిసిఫెడరేషన్ కాని wherever they are available, they can apply. యంగ్‌స్టర్సు ఉంటే రాజీవ్ అభ్యుదయ అప్లై చేయవచ్చు. లేడీస్‌కు అయితే సోనియా అభ్యుదయ ప్రోగ్రామ్‌లో అప్లై చేయవచ్చు. ఇన్ని రకాల ఫెసిలిటీస్ ఉన్నాయి. వారికి మినిమమ్ ఫెసిలిటీస్ కల్పిస్తున్నాము. Therefore, the eligible persons can make use of this opportunity. Where there is a will there is a way. ఇటువంటి ఇబ్బందికర పరిస్థితులలో ఉన్న వారికి మనం సలహాలు చెప్పాలి. ఏరకంగా అవకాశాలున్నాయో చెప్పాలి. బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌లో వంద కులాల పైన ఉన్నాయి. వాషర్ మెన్ ఫెడరేషన్, ఫిషర్‌మెన్ ఫెడరేషన్, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్, ఒడ్డెర ఫెడరేషన్ మొదలైనవి చాలా ఉన్నాయి. ఇన్ని ఫెడరేషన్సు వల్ల అడ్మినిస్ట్రేషన్ ఎక్స్‌పెన్సెస్ పెంచుకుంటున్నాము తప్ప బెనిఫిట్ కావడం లేదు. మనకున్న రీసోర్సెస్‌లో సరైన ప్రయత్నం చేద్దాము. పోలీసు వారు ఇబ్బంది పెడుతున్నారని అంటున్నారు. పెండ్లి, పేరంటం చేసుకునే వారే దే షుడ్ గివ్ ది ప్రొటెక్షన్. Anyhow, I will certainly bring it to the notice of the Minister concerned to look into the matter.

శ్రీ నోముల నర్సింహయ్యః మీరు చెప్పినట్లుగా పూర్తిగా సంతృప్తి కరంగా లేదు. కాని వారు మాట్లాడుతూ కొంత సంతృప్తి పరిచే ప్రయత్నం చేశారు. సలహాలు అడుగుతున్నారు. వాయిద్య కళాకారులకు ప్రొటెక్షన్ అంటే మంత్రిగారు లేరంటే he is otherwise busy. పెండ్లి చేసుకునేవాడు ప్రొటెక్షన్ ఇస్తాడంటే ఎలా? త్రాగినోడు కట్టే తాళ్ల పన్ను అన్నట్టు ఉంటే మనం ఎందుకు సర్?

ఉ 8.50

వాళ్లు సలహాలు అడుగుతున్నారు. ఒక్క మాట ......

( అంతరాయం )

MR. SPEAKER ; Would you like to add something more to it. ఇప్పుడు ఏదైతే బ్యాండ్, బాజా వుందో మొన్న ఈ ప్రశ్న వచ్చినప్పుడు వీళ్ల పైన కాదు. After certain level సౌండ్ అనేది ఒక సర్టెన్

లెవల్ తరువాత పెరిగితేనే పక్క వాళ్లకు ఇబ్బంది కలుగుతుంది. దానిని ఆపడానికి ప్రయత్నాలు తప్ప వీళ్లను పూర్తిగా ఆపాలి అనేది హౌస్‌లో రాలేదు. It was only beyond certain level.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, తమరు చెప్పిన దానితో నేను ఒప్పుకుంటున్నాను. మనకు తెలుసు. మనకు వున్న వ్యవస్థలో పోలీసులకు ప్రత్యేకంగా వున్న కమిట్‌మెంట్. ఏదో పేరుతో వాళ్లను బెదిరించినట్లుగా కళ్లతో చూస్తే, ఇప్పుడు ఒకటి సార్. ఎట్లా పిండితే పాలు వస్తాయనేది వారికి తెలుసు. ఏదో పద్ధతులలో చేస్తే తీసుకున్న వాడు, పిలిపించుకున్న వాడు ఇబ్బందులకు గురి కావలసి వస్తుంది. అందుకని ఒక జనరల్ ఇన్‌స్ట్రక్షన్. రెండవదేమిటంటే తమరు గాని, వాయిద్య కళాకారులకు సంబంధించి గాని, ఇక్కడ వున్న మంత్రిగారు గాని మరి అడుగు, బడుగు, బలహీన వర్గాల నుండి ప్రతినిధులుగా వచ్చిన వారు గాని, వారి రాజ్యంలో కొంత లాభం అవుతుందనుకుంటే కాలేదు. ఇప్పుడు నేను అంటున్నదేమిటంటే వాయిద్య కళాకారులకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో 3,4 సంఘాలు వున్నాయి. వాళ్లను పిలవండి. వాస్తవాలను తెలుసుకుందాము. క్షేత్రస్థాయి వాస్తవాలేమిటో చూద్దాము. మీరు కనీసం వాటిని పరిశీలించడానికి ప్రయత్నం చేయండి. ఫ్లోర్ లీడర్స్‌ను పిలవండి. ఇందులో పెద్దగా మునిగిపోయేది కూడా లేదు. అందరం కలిపితే 5,6 గురు వున్నారు. మొత్తం కలిపితే ఒక పది మంది కంటే ఎక్కువ కారు. మీరు ఒక మీటింగ్‌ను కండక్ట్ చేయండి. సమస్యలు మీరు పరిష్కారం చేస్తారా, లేదా? ఇందిరమ్మ రాజ్యంలోకి తీసుకుపోతారో లేక ప్రియాంక రాజ్యంలోకి తీసుకుపోతారో మీ ఇష్టం.

MR. SPEAKER : That is enough.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు నోముల నర్సింహయ్య గారికి కోపం వస్తే బాగుండదు. మీ ఇష్టం అనే మాట మరీ అంత కోపంగా అంటే బాగాలేదు. ఇప్పుడు ఐ.డి. కార్డులు కల్చరల్ డిపార్టుమెంట్ వారు ఇవ్వాలి. వాళ్లకు ఉద్యోగాలు ఎండోమెంట్ డిపార్టుమెంట్ వారు ఇవ్వాలి. ప్లాట్స్ ఇవ్వాలంటే రెవిన్యూ డిపార్టుమెంట్ వారు ఇవ్వాలి. పెన్షన్స్‌కు సంబంధించి రూరల్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్ గాని, కల్చరల్ డిపార్టుమెంట్ వారు గాని ఇవ్వాలి. యూత్ అడ్వాన్స్‌మెంట్ కల్చరల్ వారు ఇవ్వాలి. First of all సంబంధిత మంత్రులతో, సంబంధిత అధికారులతో will have a review meeting. After that we will certainly call the representatives concerned and also all the Floor Leaders and discuss with them. మేము ఇవన్నీ రెవ్యూ చేసిన తరువాత, తెప్పించుకున్న తరువాత తప్పకుండా రిప్రజెంటేటివ్స్‌ను పిలిచి, వారితో మాట్లాడుతాము. ఫ్లోర్ లీడర్స్‌ను కూడా ఇన్‌వైట్ చేయడానికి ఎటువంటి అభ్యంతరము లేదు.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్య గారూ మీకు తెలుసు. Apart from this, మన శాసన సభకు బి.సి. వెల్ఫేర్ కమిటీ వుంది. This Committee can discuss this issue and make necessary recommendations to the Government. అవసరమనుకున్నప్పుడు వాళ్లతో కోఆర్డినేట్ చేసి, వాళ్లతో ఒక అవగాహనకు వచ్చిన తరువాత then he will call the Floor Leaders అని చెప్పారు.

## ఆరోగ్య, వైద్య శాఖలో ఎస్.సి., ఎస్.టి.ల బ్యాక్‌లాగ్ ఖాళీలు

ప్రశ్న నెం.43 (7196)

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి (కోయిలకుంట్ల) – గౌరవనీయులైన ఆర్థిక, చిన్న మొత్తాల పొదుపు, లాటరీలు, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) వైద, ఆరోగ్య శాఖలోని అన్ని కేటగిరిలలో వున్న ఎస్.సి., ఎస్.టి., బ్యాక్‌లాగ్ ఖాళీల సంఖ్య ఎంత?

(ఆ) ఆ పదవులను భర్తీ చేయడానికి తీసుకున్న చర్యలు ఏమిటి, ఇప్పటి వరకు భర్తీ చేసిన పదవుల సంఖ్య ఎంత?

(ఇ) భవిష్యత్తులో ప్రజారోగ్యాన్ని దృష్టిలో వుంచుకుంటూ అన్ని స్థాయిలలోని ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్ల ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఏవేని చర్యలు చేపట్టడం జరుగుతుందా?

**ఆర్థిక, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ కె. రోశయ్య )ః**

(అ) వైద్య, ఆరోగ్య శాఖలోని అన్ని కేటగిరిలలో 320 ఎస్.సి., కేటగిరి పదవులు, 697 – ఎస్.టి. కేటగిరి పదవులు ఖాళీగా వున్నాయి.

(ఆ) ఎస్.సి, ఎస్.టి., కేటగిరిలకు చెందిన బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయడానికి ఎప్పటికప్పుడు నోటిఫికేషన్లను జారీ చేయడమయింది. ఇప్పటి వరకు 187 – ఎస్.సి కేటగిరి పదవులను, 400 – ఎస్.టి కేటగిరి పదవులను భర్తీ చేయడం జరిగింది.

(ఇ) డాక్టర్ల పదవుల ఖాళీలను భర్తీ చేసేందుకు ఎప్పటికప్పుడు ప్రభుత్వం అన్ని చర్యలను చేపడుతున్నది. 2005వ సంవత్సరములో 946 డాక్టర్ల పదవులను భర్తీ చేయడమయింది. మరో 451 డాక్టర్ల పదవులను భర్తీ చేసే విషయాన్ని ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నది.

ఉ 9.00

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి ః నమస్కారం సార్. రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా గత 20,25 సంవత్సరాలుగా వైద్య, ఆరోగ్య శాఖలో ఏర్పడినటువంటి దుర్భర పరిస్థితుల వల్ల తమరి ద్వారా ఈ సభకు తమ అనుమతితో నిక్కచ్చిగా కొన్ని నిజాలు చెప్పవలసిన అవసరం వుంది. ఇది ఈ ప్రభుత్వానికి సంబంధించింది కాదు. ఇప్పుడు నేను చెప్పే విషయాలు సుస్థిర సమర్థ పాలనకు మారుపేరైన రాజశేఖర్ రెడ్డి గారు చేస్తే తప్ప సమీప భవిష్యత్తులో చేసే అవకాశాలు కూడా లేవని ఘంటాపథంగా చెబుతున్నాను.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

సార్, ఇది నిజం కాదని చెప్పండి. స్టాటిస్టిక్స్ ఎప్పుడూ తప్పు చెప్పలేదు. ఇప్పుడు మీరు వినండి. గ్రామీణ ప్రజల యొక్క ఆరోగ్యాన్ని కాపాడడానికి ప్రతి మండల కేంద్రములో నాకు తెలిసినంత వరకూ పిహెచ్‌సి.,లు అనగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వున్నాయి. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్స్ పోస్టులు దాదాపు 8 వేలు ఖాళీగా వున్నాయి. ఇది నిజం కాదా? especially male

Physical Health Assistants, ఈ ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లో పనిచేస్తున్న మేల్ హెల్త్ అసిస్టెంట్స్ అపాయింట్‌మెంట్‌కు చాలా కాలం నుండి పర్మిషన్ లేదు. ఇందులో మేల్, ఫిమేల్ అసిస్టెంట్స్ రెండూ వున్నాయి. ఇది కూడా నిజం కాదా? వీళ్లు ఈ యొక్క నేషనల్ హెల్త్ ప్రోగ్రాంకి సంబంధించినటువంటి అంటువ్యాధులలో అతిసార, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వున్నాయి. వీటికి సంబంధించిన వ్యాధి నిరోధక టీకాలు, మాతా శిశు సంరక్షణ గాని వీరి ద్వారానే జరుగుతుంది. ఈ పోస్టులు ఖాళీగా వున్నందున తమరి ద్వారా ఈ సభకు నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ సభను గాని, మరొక ప్రభుత్వాన్ని గాని తప్పు పట్టే సామర్థ్యం నాకు లేదు. Though I had got award in the field of agriculture, I am very much interested in the field of medical and health. హెల్త్ అసిస్టెంట్స్ పోస్టులు చాలా కాలంగా ఖాళీగా వున్నాయి. ఇలాంటి పోస్టులు ఖాళీగా వుంటే ఎవరు సార్ హెల్త్‌ను కాపాడాలి?

మిస్టర్ స్పీకర్ : మీరు ప్రశ్నలు అడగండి.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : పిహెచ్‌సి.,లలో పనిచేసే డాక్టర్ తాను పనిచేసే పిహెచ్‌సి.,నే కాకుండా ఇంకా అదనంగా 2,3,4 హాస్పిటల్స్‌కు ఇన్‌ఛార్జ్‌గా వున్నారు. ఈ విధంగా వుంటే వారు ఏమి విధులు నిర్వర్తిస్తారో మీరు ఆలోచన చేయండి. ఆ యొక్క హాస్పిటల్స్‌లో టి.ఏ., బిల్స్‌ను పాస్ చేస్తూ, ఉద్యోగం చేయడానికి తప్ప, వైద్యం చేయడానికి కాదని తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను. రెండవదేమిటంటే ప్రైమరీ హెల్త్ సెంటర్స్ నుండి జనరల్ హాస్పిటల్స్ వరకు వున్న అన్ని రకాల హాస్పిటల్స్‌లో ల్యాబ్ టెక్నీషియన్స్ వున్నారు. ల్యాబ్ టెక్నీషియన్స్ అంటే వ్యాధి నిర్ధారణ చేసే వారు. డాక్టర్ దగ్గరకు వెళ్లినప్పుడు తమరికి తెలియంది ఏముంది? డాక్టరు దగ్గరకు పేషెంట్ వెళ్లినప్పుడు ఇది ఏ వ్యాధికి సంబంధించినటువంటి జబ్బు అనే విషయాన్ని నిర్ధారణ చేయడానికి ఈ ల్యాబ్ టెక్నీషియన్స్ హాస్పిటల్స్‌లో పని చేస్తారు. హాస్పిటల్‌కు పేషెంట్ వెళ్లినప్పుడు యూరిన్ టెస్ట్, మోషన్ టెస్ట్, బ్లడ్ టెస్ట్ వంటి పలురకాల టెస్ట్‌లను చేస్తారు. ఈ టెస్ట్‌లు చేసేటటువంటి ల్యాబ్ టెక్నీషియన్స్ మాత్రం అన్ని హాస్పిటల్స్‌లో లేరు. అదే విధంగా పిహెచ్‌సి.,ల నుండి జనరల్ హాస్పిటల్స్, టీచింగ్ హాస్పిటల్స్‌లో కూడా స్టాఫ్ నర్సులు లేరు. ఇది నిజమా, కాదా అని మంత్రిగారిని అడుగుతున్నాను. రిక్రూట్‌మెంట్ సమయంలో రోస్టర్ విధానాన్ని అవలంబిస్తున్నారు. ఒకవేళ రోస్టర్ విధానాన్నే అవలంబిస్తుంటే ఏ విధానాన్ని అవలంబిస్తున్నారు. మీరు చేసేటటువంటి ఈ పోస్టుల యొక్క ఖాళీల భర్తీలను మీరు రెగ్యులర్‌గా అపాయింట్ చేస్తున్నారా, లేక కాంట్రాక్ట్ బేసిస్ పైన అపాయింట్ చేస్తున్నారా? రెగ్యులర్‌గా అపాయింట్ చేస్తే ఎంతమందిని భర్తీ చేశారు? ఎంత మంది జాయిన్ అయ్యారు?

మిస్టర్ స్పీకర్ : చల్లా రామకృష్ణా రెడ్డి గారూ, ఇది ప్రశ్నోత్తరాల సమయం. మీరు సూటిగా ప్రశ్నలు అడగండి, వారు సమాధానాలు ఇస్తారు.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : గౌరవ హెల్త్ మినిష్టు గారు చాలా అనుభవం కలిగిన వ్యక్తి. ఈ సమాధానాలు ఈ హౌస్‌లో గత 20 సంవత్సరాల నుండి బయట పేపర్లలో చదువుతున్నాను. ఎక్కడో సెక్రటేరియట్‌లోని రీసెంట్ సమాధానములు మాత్రమే చదవడం కాకుండా, బయట ఏ విధంగా జరుగుతున్నాయనేది తెలియజేయాలి. టీచింగ్ హాస్పిటల్స్ కనెక్టెడ్ టు మెడికల్ హాస్పిటల్స్ ........

మిస్టర్ స్పీకర్ : దయచేసి ఒక్క నిమిషం మీరు వినండి. ఈ ప్రశ్న No.of S.C. S.T. backlog vacancies in all the categories in Medical and Health Department. మీరు ఏవైనా సజెషన్స్ వుంటే ఇవ్వండి. లేకుంటే any questions immediately.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : అట్లాగే సార్, మీరు దయతో దీనిని చెప్పడానికి నాకు అవకాశం ఇవ్వండి. జనరల్ హాస్పిటల్స్ అంటే కనెక్టెడ్ టు మెడికల్ కాలేజెస్‌లోని స్పెషలిస్ట్‌ల ఖాళీలను చాలా కాలం నుండి భర్తీ చేయలేదు. అదే విధంగా కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ, సిటీ సర్జరీకి సంబంధించిన పోస్టులలో దాదాపు 50 నుండి 75 శాతం వరకూ ఖాళీలు వున్నాయి. ఇవన్నీ వున్నాయా, లేదా అని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

( అంతరాయం )

ఈ యొక్క ఎస్.సి., ఎస్.టి., బ్యాక్‌లాగ్ పోస్టులు మామూలుగా వారి యొక్క కుల ప్రాతిపదికన ఒకటి నుండి వంద వరకూ వరుస క్రమంలో .........

మిస్టర్ స్పీకర్ : రామకృష్ణా రెడ్డి గారూ, పూర్తి చేయండి. మినిష్టరు గారి సమాధానం రానివ్వండి, కావాలంటే ఆ తరువాత అడగండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, రామకృష్ణా రెడ్డి గారు అడిగినటువంటి ప్రశ్నలకు జవాబులు చెప్పుకుంటూ మిగిలిన వారికి కూడా అవకాశం ఇస్తే అన్నీ కలిపేటప్పటికి కొన్ని మర్చిపోయే ప్రమాదం వుంది. చాలా........ పర్టినెంట్‌గా........ కొన్ని ప్రశ్నలు వేశారు. వాటికి సంబంధించి సమాధానం చెబుతాను. యాక్చువల్‌గా ఎస్.సి., ఎస్.టి., బ్యాక్‌లాగ్ పోస్టుల గురించి ప్రధానమైనటువంటి ప్రశ్న 'ఏ' 'బి'లో, 'సి'లో డాక్టర్స్ వేకన్సీల గురించి అడిగారు. వారు చెప్పిన దానితో పెద్దగా విబేధించవలసిన లేదా తర్కించవలసిన అవసరం లేదు. ఈ రాష్ట్రంలో ప్రైమరీ హెల్త్ సెంటర్స్ అనేటటువంటి ఏరియా హాస్పిటల్స్‌లో గాని, వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో వున్న హాస్పిటల్స్, లేదా even మెడికల్ కాలేజెస్‌లో కూడా అకడమిక్ లైన్‌లో వుండవలసిన వారు లేరు అనే మాట నగ్నసత్యం అన్నది అనేకసార్లు చెప్పాను. ఆ వేకెన్సీలను ఫిలప్ చేయడానకి గతంలో ఎన్నడూ జరుగనటువంటి ప్రయత్నం మేము చేస్తున్నాము. కాబట్టి రామకృష్ణా రెడ్డి గారి సమాధానం ద్వారా ఈ విషయాన్ని రాష్ట్ర శాసనసభకు తెలియజేస్తున్నాను. 2005వ సంవత్సరములో 906 డాక్టర్ల పదవులను, 2006 వ సంవత్సరములో 946 డాక్టర్స్ పదవులను భర్తీ చేయడమైనది. This is on regular pay scales and not on contractual basis. ఏయన్‌యం., గురించి చెప్పారు. దీనిలో భాగం కాకపోయినా ...............

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మినిష్టరు గారిని చెప్పనివ్వండి.

శ్రీ కె. రోశయ్య : పారా మెడికల్ స్టాఫ్ గురించి కాదు సార్ వారు అడిగింది. ఎస్.సి., ఎస్.టి., క్యాటగిరీలో ఏ పోస్టులు అని అడగకపోయినా ప్రస్తుతం వున్నవన్నీ కూడా చెప్పాను. 1017 పోస్టులు వేకెంట్‌గా వుంటే 587 పోస్టులను ఎస్.సి., ఎస్.టి.,లతో ఫిలప్ చేసినప్పటికీ కూడా ఇంకా వున్నాయి. వాటిని కూడా ...........

(అంతరాయం )

శ్రీ ఎ. గోవింద నాయక్ (ఖానాపూర్) ః పోస్టులు ఎట్లా ఫిలప్ చేశారో చెప్పమనండి.

MR. SPEAKER : మినిష్టరు గారిని కంప్లీట్ చేయనివ్వండి.

శ్రీ కె. రోశయ్య ః ల్యాబ్ టెక్నీషియన్స్ అనే మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్స్ పోస్టులను ఫిలప్ చేయడానికి నోటిఫికేషన్స్ ఇవ్వడంలో ప్రాసెస్ అవుతుంది. మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులకు సంబంధించి సుప్రీంకోర్టులో ఒక కేసు పెండింగ్‌లో వుంది . క్వాలిఫికేషన్ 10వ తరగతా లేక ఇంటర్‌మీడియెటా అనేది సుప్రీంకోర్టు పరిశీలనలో వున్నందు వలన మేము ఆశించిన రీతిలో ఇది ఫైనలైజ్ చేయలేని పరిస్థితి ఏర్పడింది. ల్యాబ్ టెక్నీషియన్స్ గురించి రామకృష్ణా రెడ్డి గారు అడిగారు. Lab Technicians are being appointed on contract or on out-sourcing basis. డాక్టర్స్‌కు సంబంధించి 950 పోస్టులు వున్నాయి. ఇవి రెగ్యులర్ పే స్కేల్స్‌లో రిక్రూట్ చేసేందుకు శతవిధాలా ప్రయత్నం చేస్తున్నాము. నర్స్‌లకు సంబందించి 1000 వున్నాయి. The Government has in-principle decided to fill-up all the backlog vacancies pertained to para-medical staff. As on the date the vacancy position is like this. ప్యారా మెడికల్ 2,500 వున్నాయి. వీటిని కూడా చేస్తున్నాము. 2005-06 సంవత్సరములో కావచ్చు, 2006-07వ సంవత్సరములో కావచ్చు కాని సుమారుగా నేను డేట్స్ లేకుండా చెబుతున్నాను. Last one year కాలంలో డాక్టర్స్, నర్సెస్, స్టాఫ్ నర్సెస్, ప్యారా మెడికల్ టెక్నీషియన్స్ అన్ని క్యాటగిరీలలో కూడా పర్మినెంట్‌గా అంటే రెగ్యులర్ పే స్కేల్స్‌లో కొన్ని కేటగిరీలు, పర్మినెంట్‌లో కొన్ని కేటగిరీలు, కాంట్రాక్ట్ బేసిస్ మీద మరికొన్ని, అవుట్ సోర్సింగ్ ద్వారా మరికొన్ని పోస్టులను ఫిలప్ చేయడానికి శతవిధాలా ప్రయత్నం చేస్తున్నాము. డాక్టర్స్‌కు సంబంధించినంత వరకూ ఏజెన్సీ ప్రాంతములో చాలా వేకెన్సీలు వున్నాయి. ఏజెన్సీలకు ఎవరూ వెళ్లడం లేదు అనేది చాలా కాలంగా వున్న బాధ. ఇది నగ్న సత్యం. ఈ బాధను నివారించేందుకు గతంలో ప్రయత్నం చేసి వుండవచ్చు. ఈ రోజు కూడా ప్రయత్నం చేస్తున్నాము. కాని సంపూర్ణంగా సఫలీకృతం కావడం లేదు. ఇటీవల అనేక సందర్భాలలో మెడికల్ డాక్టర్స్‌గా వున్నటువంటి వారితో మాట్లాడే సందర్భాలలో ఇక్కడ గాని, even ఇతర సందర్భాలలో కూడా ఒకటి చెప్పాను. మిమ్ములను డాక్టరుగా తయారు చేయడానికి సమాజం సొమ్మును సుమారు 20,25 లక్షల రూపాయల వరకూ ఖర్చు పెడుతుంది. సమాజపు ఖర్చుతో మీరు చదువుకొని అదృష్టవశాత్తూ మీరు డాక్టర్లు అయ్యారు. తిరిగి మీరు సమాజానికి అందిస్తున్న సేవ ఏమిటి? రెండు సంవత్సరములు రూరల్ ఏరియాలో పనిచేయమంటే మీరు విముఖత చూపుతున్నారు. మేము దండనాయుధం పట్టుకొని మిమ్ములను గ్రామాలలోకి వెళ్లి పనిచేయించే పరిస్థితి లేదు. ఇది ప్రజాస్వామ్య పాలన. వారి ఆలోచనలు కూడా తెలుసుకోవాలి. డాక్టర్స్ ప్రొఫెషన్ అంటే చాలా గౌరవప్రదమైన వృత్తి అన్న విశ్వాసం వున్న వారికి నచ్చచెప్పే దానికి ప్రయత్నం చేస్తున్నాము. గత సంవత్సరములోనే ప్రతిపక్ష నాయకులతో 5,6 సార్లు సమావేశములు నిర్వహించి, అన్ని విషయాలు చర్చించాము. మేము చేస్తున్న ప్రయత్నాలు ఎంతవరకూ ఫలిస్తున్నాయంటే అధ్యక్షా, 250 గైనకాలజిస్ట్‌లకు అదనంగా పారితోషికం ఇస్తాము అని అంటే అంతంత మాత్రంగా ఫిలప్ అవుతున్నాయి. ఏజెన్సీ ఏరియాలలో, స్పెసిఫిక్ ఏరియా రిక్రూట్‌మెంట్ గ్రామాలు వున్నటువంటి ఏజెన్సీ ఏరియాలు పనిచేసే వారు ఈ క్రింది జాబితాలో వున్నారు. వారు దయచేసి పనిచేయండి, మిగతా వారు అక్కరలేదు అని నోటిఫికేషన్‌లో ఇస్తే కూడా కొంతమంది మాత్రమే ఇంటర్వ్యూకి వస్తున్నారు. అందులో కొంతమందిని మాత్రమే అపాయింట్‌మెంట్‌కు తీసుకుంటున్నారు. అక్కడకు వెళ్లి వారం రోజులు, పది రోజులు, నెల రోజులు వున్న తరువాత, క్షమించాలి శాసనసభ్యులు అయినా, మంత్రులు గాని మనలోనే డాక్టర్స్, వారి కుటుంబాలతో వున్న

పరిచయంతో ఒక ఏజెన్సీ ఏరియాకు రిక్రూట్ అయిన డాక్టర్‌ను 10,15 రోజులు కాకుండానే ఆయనను ఇక్కడ ఉస్మానియాకు వేయండని సిఫార్సు చేస్తున్నారు. ఏమి చేయమంటారో చెప్పండి నన్ను అని అడుగుతున్నాను. నేను ఇది వరకు కూడా అప్పీలు చేశాను. ఇది డాక్టర్స్‌తో కూడిన చాలా డెలికేట్ సమస్య అధ్యక్షా. మనం మామూలుగా చట్టం చేశామంటే చాలదు. అందువలన వేకెన్సీలను ఫిలప్ చేయడానికి ఎవరో మిత్రులు చెప్పారు. రాజశేఖర్ రెడ్డి గారు డాక్టర్, వారికి ప్రాక్టికల్ అనుభవం వుంది, అవసరం కూడా గుర్తించిన వారు. టీచింగ్ సైడ్ గురించి కూడా చెప్పారు. టీచింగ్ సైడ్‌న వున్న వారికి యుజిసి., స్కేల్స్‌ను ఆఫర్ చేస్తున్నటువంటి రాష్ట్రం భారతదేశంలోని ముప్ఫయి నాలుగు రాష్ట్రాలలో ఈ రాష్ట్ర తప్ప మరొక రాష్ట్రం ఎక్కడైనా వుందా అని అడుగుతున్నాను.

ఉ.9-10

అంతేకాదు, ఎమ్.సీ.ఏ నార్మ్స్ ప్రకారం 58 సంవత్సరాలకు రిటైరైన తర్వాత కూడా 65 సంవత్సరాలవరకు పనిచేయవచ్చు అంటే మనకు అకడమిక్ లైన్‌లో తీవ్రమైన కొరత ఉంది కాబట్టి ఇండివిడ్యువల్ కేసు మాట్లాడి ప్రొఫెసర్‌గారూ మీరు ఉండండి, ఇంత మొత్తం అదనంగా ఇస్తాము, సంవత్సర కాలం పనిచేయండని అడుగుతున్నాము. అలాగే ఇన్‌సర్వీస్ డాక్టర్లు బయటకు వెళ్లకుండా కూడా బాండ్ తీసుకొని పీజీ కోర్సులలో ముప్పై శాతం ఉంటే యాభై శాతానికి పెంచి అవి కూడా ఫిలప్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం . పీజీ కోర్సు కంప్లీట్ కావాలి, కంప్లీట్ అయిన తరువాత వారు సర్వీసు చేయడానికి రావాలి. ఇదంతా కూడా 6 మాసాల నుంచి ఒక సంవత్సరంలో పూర్తి కావాలంటే అయ్యేది కాదు. మేం మా ప్రయత్నం చేస్తున్నాం . దయచేసి మా ప్రయత్నాలను అప్రిషియేట్ చేయండి. మేం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నాం . ఈ విధంగా ఉన్న ఖాళీలను భర్తీ చేయడమే కాకుండా హాస్పిటల్ డెవలప్‌మెంట్ కోసం శత విధాలా ప్రయత్నం చేస్తున్నాం . మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటును క్షాళన చేయవలసిన అవసరముంది. ఆ దిశలో ప్రయత్నం మొదలుపెట్టాం. ఆ దిశలో రిక్రూట్‌మెంట్ ఒక్కటే చాలదు. రిక్రూట్‌మెంట్ ఇవాళ ఇచ్చేదానికి ప్రయత్నం చేస్తున్నాం . కొన్నిచోట్ల ఎక్విప్‌మెంట్ విషయంలో కూడా పశ్చిమ బెంగాల్ తరహాలోనే మన రాష్ట్రంలో కూడా కొన్ని ఔట్‌సోర్సింగ్ చేద్దామనే ప్రయత్నం చేస్తున్నాం . కావున, ప్రభుత్వం ఈ శాఖను అలక్ష్యం చేస్తుందనే భావం అక్కరలేదు. మిత్రులు రామకృష్ణారెడ్డిగారు చాలా సమగ్రమైన సమాచారంతో వచ్చారు. వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. వారి ఆలోచనలన్నీ కూడా ప్రభుత్వం శ్రద్ధతో పరిశీలిస్తూ, ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునే ప్రయత్నం చేస్తున్నాం . అంతే కాకుండా ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ ఖాళీలన్నింటికి కూడా మరలా నోటిఫికేషన్ కూడా ఇస్తున్నాం . డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌లో ఖాళీలున్నాయి, ఆయుష్‌లో ఉన్నాయి. కమీషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌లో, డైరక్టర్ ఆఫ్ హెల్త్‌లో ఉన్న ఖాళీలన్నీ కలిపి మొత్తం నేను మనవి చేశాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్‌గారు సమాధానంలో చాలా వివరంగా చెప్పారు. నరేంద్రకుమార్‌గారూ, స్పెసిఫిక్‌గా ఏమైనా ఉంటే అడగండి.

శ్రీ డి.నరేంద్రకుమార్ (పొన్నూరు)ః అధ్యక్షా, రోశయ్యగారు వారి అనుభవంతో చాలా విస్తృతమైన సమాధానం చెప్పారు. నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు ఎస్సీ కేటగిరిలో 187, ఎస్టీ కేటగిరీలో 400 పోస్టులు భర్తీ చేయడం జరిగిందని చెప్పారు. ఇంకా 140 ఎస్సీ కేటగిరీ పోస్టులు, 297 ఎస్టీ కేటగిరీ పోస్టులు భర్తీ చేయాల్సిన అవసరముంది. వాటిని ఎప్పటిలోగా భర్తీచేస్తారు, భర్తీ చేయకపోవడానికి కారణాలు ఏమిటో వివరించాలి. రెండవది ఇంతకుముందు రోశయ్యగారు చెబుతూ బ్యాక్‌లాగ్ ఖాళీలను

కొన్నింటిని ఔట్‌సోర్సింగ్ చేస్తున్నామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులలో కూడా మీరు ఔట్‌సోర్సింగ్ చేయాలని అలో చేస్తున్నారా, లేదా? మూడవది కొన్ని ఆసుపత్రుల కేటగిరీ పెంచారు. ఉదాహరణకు వరంగల్లులోని ఎంజీఎం ఆసుపత్రి. అక్కడ పడకల సంఖ్యను 500 నుంచి 1000కు పెంచారు. దానికి అనుగుణంగా స్టాఫ్‌గానీ, స్టాఫ్ స్ట్రెంగ్త్‌కానీ పెంచకపోవడంవల్ల సమస్యలు ఎదురవుతున్నాయి. కాబట్టి మీరు ఏ ఏ హాస్పిటల్స్‌ను అప్‌గ్రేడ్ చేశారో వాటికి స్టాఫ్‌ను అప్‌గ్రేడ్ చేసే విధంగా ఏమి చర్యలు తీసుకుంటున్నారు. ఇక నాల్గవది వైద్య ఆరోగ్య శాఖను క్షాళన చేసే ప్రయత్నం చేస్తున్నామని ఇంతకు ముందు రోశయ్యగారు చెప్పారు. మీరు ఆ విధంగా ప్రయత్నం చేయమనే మేం కూడా కోరుతున్నాను. కాకపోతే రాబోయే రెండున్నర సంవత్సరాలు ఆ ప్రయత్నంలోనే ఉంటే ఈ రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య శాఖలో సమస్యలు వస్తాయని మా బాధ . దానికి అంతం పలకండి. అసలు మొత్తం డాక్టరు పోస్టులెన్ని ఉన్నాయి. 2005-06 సంవత్సరంలో 9006 మందిని రిక్రూట్ చేశారు. రిక్రూట్ అయిన వారిలో ఎంతమంది జాయిన్ అయ్యారు. ఇంకా 455 పోస్టులు భర్తీ చేయాలని చెప్పారు. ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? ఏజెన్సీ ఏరియాలో డాక్టర్లు ఉండడంలేదని చెబుతున్నారు ఇంతకు ముందు మంత్రి చెప్పారు. నా నియోజకవర్గ కేంద్రంలోని ముప్పై పడకల ఆసుపత్రిలో నలుగురు డాక్టర్లు ఉండాలి కానీ కేవలం ఒక్క డాక్టరే ఉన్నారు. మిగతా ముగ్గురు డాక్టర్లు లేదు. ఆ డాక్టరు కూడా 250, 300 మంది ఔట్ పేషెంట్లను చూడాలి. ఆ డాక్టరు మూడు, నాలుగు రోజులు సెలవు పెడుతున్నారు. యాక్సిడెంట్స్ జరిగితే శవాలను పోస్టుమార్టం చేసే దానికి కూడా దిక్కు లేదు. ఏజెన్సీ ఏరియాలో ఉన్న పరిస్థితి కాదు. వీటి గురించి ఎప్పటిలోగా చర్యలు తీసుకుంటారో స్పెసిఫిక్‌గా చెప్పవలసిన అవసరముంది.

శ్రీ ఎ.గోవింద నాయక్‌ః అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ ఖాళీలు భర్తీ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. మంత్రి రోశయ్యగారు చాలా మటుకు జవాబు చెప్పారు. నేను ఒక నెల క్రితం ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ డాక్టరు పోస్టులు భర్తీ చేయమని మెదక్ కలెక్టరుకు ఒక లేఖ రాశాను. వారి నుంచి నిన్ననే సమాధానం వచ్చింది. ఆ సమాధానమేమంటే బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీపై బ్యాన్ ఉన్నదని వారి దగ్గరనుంచి నాకు సమాధానం వచ్చింది. ఈ పరిస్థితుల్లో మీరు చెప్పినవారికి పోస్టు ఇవ్వలేను, బ్యాన్ ఎత్తివేసిన తరువాత ఫిలప్ చేస్తానని తెలియజేశారు. మంత్రిగారేమో ఫిలప్ చేస్తున్నామని ఏవో పేర్లు చెప్పారు. నోటిఫికేషన్లు ఇస్తున్నారు కానీ ఫిలప్ చేయడంలేదు. దయచేసి వెంటనే బ్యాక్‌లాగ్ పోస్టులను ఫిలప్ చేయాల్సిన అవసరముంది.

డా.జి.కుతూహలమ్మ (వేపంజరి)ః అధ్యక్షా, మంత్రిగారు ఎస్సీ, ఎస్టీ ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కానీ ఆ ఖాళీలకు నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత నెలల తరబడి వాటి జోలికి పోవడంలేదు. ఉదాహరణకు చిత్తూరు జిల్లాలో ఏఎన్ఎం పోస్టులకోసం ఎస్సీ కేటగిరీలో మూడు నెలల క్రితం పేపర్‌లో అడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చారు. ఎంప్లాయ్‌మెంట్ ద్వారా కూడా కాదు. పేపర్ అడ్వర్‌టైజ్ కాబట్టి పేపర్ చదివిన వారంతా దరఖాస్తు చేసుకున్నారు. దానికి సంబంధించిన మార్గదర్శక సూత్రాలు రాలేదు, అందువల్ల మేం భర్తీ చేయడానికి చర్యలు తీసుకోలేదని చెబుతున్నారు. ఎస్సీ బ్యాక్‌లాగ్ పోస్టులు కాబట్టి క్వాలిఫికేషన్ ఉన్నవారందరూ అప్లై చేసుకున్నారు. ఆ మార్గదర్శక సూత్రాలు ఏమిటో నాకైతే అర్థం కావడంలేదు. నియోజక వర్గంలో దరఖాస్తుచేసుకున్నవారు మా వెంట పడుతున్నారు. మేం దరఖాస్తు చేసుకున్నాము, కానీ భర్తీచేయడంలేదని. ఏఎన్ఎమ్ పోస్టులకోసం దరఖాస్తు చేసుకున్న వారు అంతా అమ్మాయిలే. దాని విషయమై అనగా ఆ ఖాళీలను త్వరితంగా భర్తీ చేయడానికి ఎటువంటి చర్య తీసుకుంటారని మీద్వారా మంత్రిగారిని అడుసగుతున్నాను. ఇంకొక విషయమేమంటే మల్టీ పర్పస్ హెల్త్

అసిస్టెంట్స్ పోస్టులు వైద్య ఆరోగ్య శాఖలో ఉన్నాయి. సుమారు పది సంవత్సరాలుగా ఈ పోస్టులను భర్తీ చేయడంలేదు. ప్రతి హాస్పిటల్‌లో ఇటువంటి పోస్టులు రెండు రెండు ఖాళీలు కూడా ఉన్నాయి. ఆ విషయం గురించి కూడా ఆలోచించాలని కోరుతున్నాను. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి అభ్యర్థుల కొరత ఉన్నందువలన 1017 ఖాళీలుంటే యాభై శాతం మాత్రమే చేయగలిగామని, other candidates are not available అని చెబుతున్నారు. మీరు దీనికి alternative arrangements ఏమి చేస్తున్నారనేది కూడా తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, తమరు అనుమతిస్తే ఇంకొక రౌండ్ చెబుతాను. కొన్ని మరచిపోతే మా ప్రశ్నకు జవాబు రాలేదంటారు. వాస్తవంగా ఎస్సీ, ఎస్టీ పోస్టులకు సంబంధించిన ప్రధానమైన చర్చ కాబట్టి. పెద్దలు గోవిందనాయక్‌గారికి కలెక్టర్‌గారి నుంచి లేఖ వచ్చిందని చెప్పారు. అలాంటి బ్యాన్ ఏమీ ఇంపోజ్ చేయలేదు. వారు ఏ బ్యాన్‌గురించి ప్రత్యేకంగా చెప్పారో నాకు తెలియదు. నేను చెప్పిన సమాధానంలోనే క్లుప్తంగా చెప్పాను. రిపీటెడ్‌గా అడ్వర్‌టైజ్‌మెంట్స్ ఇస్తున్నాం . నోటిఫికేషన్స్‌కు సరైన రెస్పాన్స్ రావడంలేదు. చాలా గమ్మత్తైన సిట్యుయేషన్. డాక్టర్ల రిక్రూట్‌మెంట్‌కు ఒక ఫూల్‌ప్రూఫ్ సిస్టం పెట్టాము. క్వాలిఫయింగ్ మార్క్స్ 45 శాతం పెట్టాము. కాంట్రాక్టు పీరియడ్‌లో రూరల్ ఏరియాలో పని చేస్తుంటే 12 మార్కులు ఇచ్చి subject to a maximum of 45, అర్బన్ ఏరియాలో పనిచేస్తుంటే పది మార్కులు subject to a maximum of 45 లేదా ఏజెన్సీ ఏరియాలో పనిచేస్తుంటే ఇంకొక మార్కు అదనంగా ఇచ్చి subject to a maximum of 45. నలభై ఐదు, నలభై ఐదు కలిపి తొంభై. అధికారులెవరూ వేలుపెట్టి, వారేదో చేశారని వారికి నింద రాకుండా, అధికారంలో ఉన్న పార్టీ వారు తప్పు చేశారని ఏ ఒక్కరు కూడా ఇంత మంది డాక్టర్ల రిక్రూట్‌మెంట్‌లో నిందలు వేసే దానికి గానీ, అపోహపడేదానికి గానీ ఆస్కారం లేకుండా క్వాలిఫయింగ్ ఎగ్జామినేషన్ పాసైన దగ్గరనుంచి ఆయన ఎంత కాలం నుంచి వేచియున్నాడు, అలా సంవత్సరానికి ఒక మార్కు చొప్పున subject to a maximum of 10 పెట్టాం . ఈ గైడ్‌లైన్స్‌లో సెలక్షన్ కావాలి. ఈ గైడ్‌లైన్స్‌లో రానటువంటివారు చాలా మంది ఉన్నారు. వేకెన్సీలు ఉన్నాయి, డాక్టర్లు కావాలి కానీ వారిని ఎలా తీసుకోవడం . మనం పెట్టుకున్న నిబంధనలకు అనుగుణంగా లేరు. లేకపోతే మిత్రులు నరేంద్రకుమార్‌గారే ఒకవేళ ఏవరినైనా మార్క్స్ రానటువంటి వారిని వేస్తే దీనిలో కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని అంటారు. దీనిని రాజకీయం చేయడానికి మీరుగానీ, మేం గానీ ప్రయత్నం చేయవద్దు. వాస్తవాన్ని అంగీకరిద్దాం . వరంగల్లు ఆసుపత్రి అప్‌గ్రేడేషన్ గురించి నరేంద్రకుమార్‌గారు చెప్పారు. ఒక్క వరంగల్లు ఆసుపత్రే కాదు. 1994లో తూర్పు గోదావరి జిల్లా అనపర్తిలో ఆనాడు ప్రభుత్వంలో నేను ఆరోగ్య శాఖామంత్రిగా ఉండి ముప్పై పడకల ఆసుపత్రిగా ఏర్పాటుచేసి ప్రారంభించడం జరిగింది.
ఉ.9.20

గత పది సంవత్సరాల్లో ఒక్క నర్సును గాని, లేదూ ఒక బెడ్‌ను అదనంగా పెంచడం గాని, ఒక్క డాక్టర్‌ను గాని నియమించలేదు.....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మీరు అడిగిన దానికే సమాధానం చెపుతున్నాను. మీరు యువకులు, నేను చెప్పే దానిని కొంత సహనంతో వినాలి.

(శ్రీ డి. నరేంద్ర కుమార్ నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : నరేంద్ర గారూ కూర్చోండి.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : సార్ మంత్రిగారికే సహనం ఉండాలి మాకు కాదు. మేమైనా ఎదురుదాడి చేశామా? రాజకీయం చేశామా?

MR. SPEAKER: You first sit down. What is this? మంత్రిగారు సమాధానం మధ్యలో ఉన్నారు. Let him complete. మినిస్టరూ మాట్లాడవద్దు, స్పీకరూ మాట్లాడవద్దు , నేను మాట్లాడాలి అనే పద్ధతి అయితే ఎట్లా? What kind of behaviour is this?

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ డి. నరేంద్ర కుమార్ : మేము క్వశ్చన్ మీదే అడిగాము. రోశయ్యగారికి మల్లే రాజకీయ అభాండాలు వేశామా మేము? మేమేమి రాజకీయం మాట్లాడలేదు. ఎప్పటిలోగా చేస్తారు అని చెప్పి అడిగాము. మేము ఏదో తిన్నామని అంటూ ఎందుకు ముందర కాళ్ల బంధం వేస్తారు మంత్రిగారు?

MR. SPEAKER: Please sit down. There is a lot of information. Let him come out. Will you please sit down?

శ్రీ కె.రోశయ్య : మీరు తిన్నారు అని నేను అన్నానా? పొరపాటున కూడా నేను అలా అనలేదు. ఎందుకు అనవసరంగా మీరు ఆపాదించుకుంటారు? మీరు వేసిన ప్రశ్నను చూడండి. మీ ప్రశ్నను దృష్టిలో ఉంచుకుని నేను కూడా సమాధానాన్ని వివరంగా చెప్పవలసిన అవసరం ఉంది. చెప్పడానికి స్పీకర్‌గారి అనుమతి కోరుతున్నాను.

ఉదాహరణకు తీసుకోండి. మీరు వరంగల్ హాస్పిటల్‌ను అప్‌గ్రేడ్ చేశారు, దాంట్లో ఏవీ లేవన్నారు. దయాకర్‌రావుగారిని అడగండి ఇక్కడే ఉన్నారు. మీ సభ్యులే. నేను వచ్చి వెళ్లిన తర్వాత అడిషనల్‌గా ఈ సంవత్సరం రూ.20 కోట్లు ఎక్విప్‌మెంట్‌కు గాని.........

శ్రీ వి. నరేందర్ రెడ్డి : ఎక్విప్‌మెంట్ ఎక్కడ?

MR. SPEAKER: This kind of interference is not good. Let him complete.

శ్రీ కె. రోశయ్య : దయచేసి గుర్తు పెట్టుకోండి. ఈ ఫైనాన్షియల్ ఇయర్‌లో ఇస్తానని చెప్పాను. అక్కడ కార్డియాలాజిస్టు లేరు. నేను దయాకర్‌రావుగారి సలహా అడిగాను. ఒక రిటైర్డ్ కార్డియాలాజిస్టు ఉన్నారు, దయాకర్‌రావూ, మీతో మా ఆఫీసర్ కూడా మాట్లాడుతారు, దయచేసి నువ్వు కూడా మాట్లాడి, నీ good office ఉపయోగించాలి, చారి అనే డాక్టర్ ఉన్నాడు, ప్రజలందరూ యాక్సెప్ట్ చేయబడిన వ్యక్తి, ఆయన్ని రిటైర్ అయిన తర్వాత కూడా రిటేయిన్ చేద్దామని చెప్పాను. వారు కూడా కొంత ప్రయత్నం చేశారు. అయితే ఆ డాక్టర్ నెల రోజులుండి, ఇక నేను ఉండలేనని వెళ్లిపోయారు. నేను కూడా మనవి చేస్తున్నాను. డాక్టర్ల కొరత ఉంది. వాళ్లను రిక్రూట్ చేయడానికి ప్రయత్నిస్తున్నాము. కొన్ని నిబంధనలు ఉన్నాయి. ఈ ఫేజ్ ఆఫ్

రిక్రూట్‌మెంట్ అయిపోయిన తర్వాత ఏమి చేయాలో నేను నిన్న, మొన్న కూడా మాట్లాడాను. మీ అందరితో కూడా మాట్లాడుతాను. మీరందరూ అనుమతిస్తే -- ఇప్పటికే కొన్ని హాస్పిటళ్లో Hospital Development Committees కే సంపూర్ణమైన అధికారాలు ఇచ్చాము. Walk-in-interview depending upon necessity చేసుకోమని చెప్పాము. అయితే వీటన్నింటిని ఫిలప్ చేయడానికి ఖచ్చితమైన డేట్ మీరు అడగవచ్చు కాని నేను చెప్పలేను. ఎందుకంటే రెస్పాన్స్ ఉండాలి. ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ వేకన్సీల భర్తీ కోసం నోటిఫికేషన్లు ఇచ్చి ఇచ్చి ఉన్నాము. మరొకసారి కూడా ఇస్తాము. అయితే రెస్పాన్స్ ఉండాలి. దయచేసి మీకెవరికైనా తెలిసిన వారు ఉండే ప్రోత్సహించి పంపించండి, మాకేమి అభ్యంతరం లేదు.

సార్, నేను అనేది ఒకటే. చాలా కాలంగా దాదాపుగా 226 హాస్పిటల్స్ కాగితాల మీద మాత్రమే అప్‌గ్రేడ్ అయి ఉన్నాయి. ఎవరైనా కానివ్వండి. ఫలానా వారు అని నేను చెప్పడం లేదు. చాలా కాలంగా ఉన్నాయి. వాటిలో డాక్టర్లను వేయాలి. బెడ్స్‌ను ప్రొవైడ్ చేయాలి. స్టాఫ్ నర్సులను వేయాలి. ప్యారా మెడికల్ స్టాఫ్‌ను పెట్టాలి. వీటన్నింటిని ఫేజ్డ్ మ్యానర్‌లో చేయడానికి శతవిధాల ప్రయత్నం చేస్తున్నాము. దానికి తోడుగా కొన్ని ముఖ్యమైన హాస్పిటల్స్ ఉన్నాయి. తెలంగాణలో హైదరాబాద్‌లో ఉన్న ఉస్మానియా, గాంధీ హాస్పిటల్సే కాకుండా, వరంగల్‌లోని పెద్ద హాస్పిటల్ అయిన ఎం.జి.ఎం. మీద దృష్టిని పెట్టి దానిని డెవలప్ చేయడానికి శతవిధాల ఆలోచన చేస్తున్నాము. అకడమిక్ వైపు కానివ్వండి, స్టాఫ్ విషయంలో కానివ్వండి, అక్కడ ఒక నర్సింగ్ కాలేజ్ పెట్టి, అక్కడ ఇంకేమైనా బిల్డింగ్స్ అవసరం ఉంటే, వాటి గురించి కూడా ఆలోచన చేస్తున్నాము. అయితే ఇవన్నీ ఫలానా తేదీకల్లా అయిపోతుంది అని చెప్పడం సాధ్యమయ్యే మాట కాదు. సిన్సియర్‌గా ప్రయత్నం చేస్తున్నాము. ఆ ప్రయత్నాన్ని మేము కొనసాగిస్తాము.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : సార్, ఒక చిన్న సజేషన్. ఒకసారి అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER: It is over. One hour is over. We decided.

(శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి తనకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వవలసిందిగా పదే పదే కోరసాగారు)
మీకు సరిపోయేంత టైమ్ ఇవ్వడం జరిగింది. It is almost half-an-hour.

(అంతరాయం )

ప్రశ్నోత్తరాల సమయంలో ఉపన్యాసాలు ఇస్తే ఇలాగే సమస్య వస్తుంది. క్వశ్చన్ అవర్‌లో సూటిగా ప్రశ్న వేసి, సమాధానం రాబట్టడానికి ప్రయత్నం చేయాలి. మనం ఉపన్యాసాలు ఇస్తే పదే పదే ఇబ్బంది కల్గుతుంది. It is not good. Q.No. 7176. Minister for Finance, Medical and Family Welfare.

(అంతరాయం )

MR. SPEAKER: Ramakrishna Reddy garu, that is enough. You have been given ample time. Please co-operate. There are so many questions. You have ample opportunities.

(Interruptions)

No. That is enough. You will have ample opportunities. I have already made it very clear. When you are putting supplementary each Member has to discipline himself. Now, we have completed the second question. Already one hour is over. That is enough.

(Interruptions)

I am sorry. Next question. That is enough. Please take your seat.

SRI K. ROSAIAH: Sir, with your permission to enable my young friend, Mr. Akbaruddin Owaisi and other friends who have put this Question I will try to answer it in English.

## బి.యు.ఎం.ఎస్. డిగ్రీ కోర్సులో ఉర్దూ భాషరాని అభ్యర్థుల ప్రవేశం

ప్రశ్న నెం.**44(7176)**

Sri Akbaruddin Owaisi(Chandrayanagutta), Mumtaz Ahmed Khan (Yakatpura), Md. Muqtada Khan (Karwan), Syed Ahmed Pasha Quadri (Charminar), Mohd. Moazam Khan (Asif Nagar) - Will the Minister for Finance, Small Savings and Lotteries, Health, Medical and Family Welfare be pleased to state:

a) Whether it is a fact that the non-Urdu Knowing candidates are taking admissions in the BUMS (PG) Degree;
b) Whether it is also a fact that the BUMS, PG Admissions are not yet completed for the academic year 2006-07;
c) If so, Ithe details and the reasons thereof;
d) The details of CCIM norms for admissions into the said course;
e) The steps taken by the Government to rectify the Lapses, if any in the said admissions.

MINISTER FOR HEALTH, MEDICAL AND FAMILY WELFARE (SRI K. ROSAIAH):

a) No, Sir.
b) Yes, Sir.
c) Dr. NTR University of Health Sciences has informed the Counseling for Admission to the BUMS Course at Government Nizamia Tibbi College, Charminar, Hyderabad and Dr. Abdul Haq Unani Medical College at Kurnool for the year 2006-07 was held on 27.10.2006. During the Counseling out of the total Forty Eight (48) seats thirty one (31) candidates were selected for admission to BUMS Course in Government Nizamia Tibbi College, Hyderabad and out of the total Forty Nine (49) seats twenty seven (27) were selected for Dr. Abdul Haq Unani Medical College, Kurnool. While counseling was under progress disturbance was created by certain persons and therefore, the University decided to postpone the counseling. Thereafter, since many writ petitions were filed and admitted by the Hon'ble High Court, the University did not recommence the counseling as it has been awaiting the final orders of the Court.
d (i) A candidate seeking admission to main Kamil-E-Tib-O-Jarahat (BUMS) course must have passed Senior Secondary (12th Standard/Intermediate examination with Sciences (Physics, Chemistry and Biology) or its equivalent examination OR has passed the pre-Tib examination of one year duration.
(ii) A candidate seeking admission to one year pre-tib course must have passed the Oriental qualification equivalent to Intermediate Examination, recognized by the Central Council of Indian Medicine (CCIM) leading to main Unani Course.

Note: For Kamil-e-Tib-O-Jarahat Main course (Urdu Medium) the candidate should have also
passed the qualifying examination with Urdu either MIL (Modern Indian Language) examination with Urdu.

e) The Hon'ble High Court in its order dated 2.2.2007 in W.P.M.P. No. 29774 of 2006 of WP No. 23365 of 2006 directed the Respondents to follow the qualifications for the purpose of admissions to students to BUMS Course as prescribed in the Note to

Regulation 2 (2) of the CCIM regulations and without reference to the Note under clause 6.5 of the prospectus issued by the University. (Which read as: A candidate who has not studied Urdu/Arabic at qualifying exam has to produce a certificate of proficiency in Urdu/Arabic issued by the head of any Urdu school subject to the satisfaction of the Selection Committee). Upon receipt of the orders of the Hon'ble High Court, the Government have instructed the Registrar, NTRUHS in letter No. 24549/R2/2006 dated 19.2.2007 to take necessary action for admission of students in BUMS course as per the above orders and to commence the counseling within two weeks.

SRI K. ROSAIAH: Because the answer is lengthy it is placed on the Table of the House. In short, I can tell one thing. Counseling has gone. 39 seats are still vacant in both Hyderabad and Kurnool Medical Colleges. For that the Government, on 19th of this month, has issued instructions - not instructions - guidelines to the NTR University of Health Sciences to go strictly according to the recent judgement given by the High Court of Andhra Pradesh. We wanted them to consult the Law Department, if necessary and go accordingly.

SRI AKBARUDDIN OWAISI: Sir, firstly, the Hon'ble Minister had given the reply. I would like to bring to your kind notice about the variation in the question. In the Paper which has been given to us the (a) Question reads like this: 'Whether it is a fact that the non-Urdu knowing candidates are taking admissions in the BUMS (PG) Degree'. But, in the List of Questions for Oral Answers the same (a) Question is printed like this: 'Whether it is a fact that the non-Urdu knowing candidates are taking admissions in the B.U.M.S. Degree course'. At one place it is printed as 'PG Degree' and at another place it is printed as 'Degree'. I have to speak on the PG Course or Degree? This should be rectified. With the variation totally the question is changed.

MR. SPEAKER: It gets limited to P.G.

SRI AKBARUDDIN OWAISI: The question is totally changed.

MR. SPEAKER: What is that you want to ask you ask.

SRI AKBARUDDIN OWAISI: Sir, for the last one year the same issue was raised in this House and it was brought to the notice of the Government and the Health Department. Inspite of bringing to the notice of the Government and the Health Department no justice was done to the Urdu knowing students. It was so sad that a Legislator who raised the same question in the House was not addressed or was not taken seriously. Therefore, the Legislator had to knock the doors of the Court. It is me, who has filed the case in the Court and got these orders. My submission through you to the Government and my submission to you also is that we raised the issue. All the Legislators are now talking about the interference of the Judiciary with the Legislature.

ఉ.9.30

Sir, if the issues are well addressed and understood by the Legislature, there would not be any need for the judiciary to interfere in the work of the legislature. This is very important. I only want to know from the Hon'ble Minister as to what would be done for those students who have already been admitted before. Has the Government sought a clarification from Law Department on what would be the future of the students who are admitted and what would be the future of those students whose right was denied

because of admitting such students who just know alif and bay. The answer for question (a) is 'No Sir.' The non-Urdu students have been admitted. I have the details. What does the CCIM regulation say? The regulation says that only Urdu knowing students should be admitted. Whether for Degree or for Post-graduation, it is one and the same. But here those rules were violated by the Health Department, by issuing some other notification and prospectus and because of that mal-practices have been committed. Most important thing is I raised the issue in this House in the morning. At 11 o' clock Court gave the first judgment, i.e., interim orders that Urdu-speaking students should be taken in admission. At 6 o' clock the judgment was given to the Health Department and the Registrar. Late in the night at 10 o' clock the counseling was conducted and most of the seats were filled up. Again we had to go to Court. You please see the certificate issued by the Azad Oriental Education Society. In this certificate it is said that 'this is to certify that Mr. so and so--I do not want to name the student-- has studied in alternate school in the year 2004 and learnt alif and bey. He can read and write alphabet also'. What does the CCIM norm say? The student should pass 10th or Matriculation and should have studied Urdu for two years. He should have a qualification. In this he says he knows alif and bey and he has been admitted.

Sir, I would like to thank for Hon'ble Minister for issuing orders for counseling for the remaining seats. But once again I want to ask what would be the future of students studying there and also those who have already been admitted and what about the students who have been denied their right.

Secondly, it relates to the same issue. The Nizamia Tibbi College at Charminar was built at the time of Nizam. The land was totally dedicated for the purpose of Tibbi College. In that campus an Ayurvedic College has come up. There was a very big agitation. After that in the year 1999-2000 a G.O. was issued stating that Ayurvedic College would be shifted from that campus. At Erragadda a massive building was constructed for Ayurvedic College for shifting of this college. In spite of that building constructed for the Ayurvedic College being operational there, the Ayurvedic College has not been shifted from Nizamia Tibbi College. Again an agitation was carried out. One G.O. was issued in the year 2005. I would like to read it. "Taking up the construction of M.C.H. building already handed over at Darulshafa. This college would be shifted." This has also been addressed. I would like to say that this is a lengthy question. Hon'ble Minister is very kind enough. I would like to make only one submission to him. Please call for a meeting. Students will come. I will come. We can address this issue. P.G. seats are getting reduced because of less space. All these issues need to be addressed. I would only say that if you call for a meeting we can sort out the issue in the best possible way.

SRI K.ROSAIAH: Sir, there are two questions. One is about shifting of the Ayurvedic College to the other space. The decision was taken long back, but it was not implemented. About that I will certainly call for a meeting to look into the convenience of both of us and officers. We will discuss it and decide.

Sir, now about the main question. My answer to (a) was for BUMS degree only. For P.G., those people who have passed BUMS will be admitted. That is why I thought the question pertains to the Degree course. Sir, he is right. CCIM guidelines are very specific. Actually if I understand well, the boy or girl who wants admission in BUMS should have qualification in Urdu. But unfortunately the Government is not dealing with the admissions directly. It is done through N.T.R. Health University. That University is an autonomous body, as all of us know. They held in a different manner. When this came before the Government, the Government tried to contact them and advise them. They said that according to their Act they were admitting all these years. That means not passed or qualified, but with Urdu knowledge. He has read out a certificate also issued by somebody. So, like that without looking into the qualification in Urdu, simply if the

people know one or two Urdu words, N.T.R. University took it as Urdu knowledge and they have admitted them. That is what has happened. Now the stage is all these years writs were pending. There was an interim order. When we talked to the N.T.R. University they were pleading that it was only an interim order and they would wait for the final judgment of the Court. Now since the High Court of Andhra Pradesh has given a final judgment very recently, orders are now issued to the University. Straightaway we cannot direct the University to do like this. We can only advise them. We have advised them and about the future admissions I am sure that the University will also take into consideration the qualification, i.e., passing the Urdu subject as a basic need. About the boys who got admission, Sir that has to be looked into separately. Law will be asked. That is one thing. University people will also have to look into it. We will definitely advise them. Their future is also very important. Now what we have proposed and what we have said is very clear. We said about the rest of the seats according to the spirit of the judgment admissions in the counseling must be done. It will be done. About the rest of the things according to law opinion we will see how best it can be sorted out.

MR.SPEAKER: Even meeting has been agreed to.

SRI AKBARUDDIN OWAISI: I thank the Hon'ble Minister for agreeing upon for calling for a meeting. My only submission is that I request the Government to please take action for enquiry to be conducted on all the irregularities that have been committed by the then Registrar also and all the students who have given fake certificates. It should be enquired as to how many students have submitted fake certificates. If any irregularities are found, stern action should be taken Sir.

SRI K.ROSAIAH: The Hon'ble Member's suggestion is well taken. We will look into it from that angle.

MR.SPEAKER: Now it is 9.40. Only single supplementary.

ఉ. 9.40

## ప్రతి గ్రామంలో చెరువుల అభివృద్ధి

ప్రశ్న నెం. 45(6988)

సర్వశ్రీ/శ్రీమతి జి.చిన్నారెడ్డి (వనపర్తి), వి. సునీత, లక్ష్మారెడ్డి (నర్సాపూర్),జి. కుతూహలమ్మ, ఎస్.శైలజానాథ్ (శింగనమల), నాదెండ్ల మనోహర్ (తెనాలి), డి. శ్రీధర్‌బాబు (మంథని), టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల), జె.రత్నాకర్‌రావు (బుగ్గారం) – గౌ. గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, ఉపాధి కల్పన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ) జాతీయ గ్రామీణ ఉపాధి పథకం అమలులో భాగంగా ప్రతి గ్రామంలో కనీసం ఒక చెరువును ఇందిరమ్మ చెరువుగా అభివృద్ధి పరచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఇప్పటి వరకు ఎన్ని జిల్లాల్లో ఇందిరమ్మ చెరువుల పథకాన్ని అమలు పరిచారు?

(ఇ) మిగతా జిల్లాల్లో ఎప్పటిలోగా సదరు పథకాన్ని ప్రారంభిస్తారు?

**గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, ఉపాధి కల్పన శాఖ మంత్రి (శ్రీ డి. శ్రీనివాస్):**

(అ) అవునండీ. ఎపిఆర్ఇజిఎస్ క్రింద ప్రతి గ్రామ పంచాయితీలో ఒకటి చొప్పున చిన్నతరహా సాగునీటి చెరువుల సమగ్ర పునరుద్ధరణను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

(ఆ) ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఉపాధి హామి పథకం కింద రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ఇందిరమ్మ చెరువు కార్యక్రమాన్ని అమలు చేయడమవుతున్నది.

(ఇ) నాన్--ఎన్.ఆర్.ఇ.జి.ఎ. జిల్లాల్లో ఇందిరమ్మ చెరువు పథకం అమలులో లేనందున ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా.జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, తెలంగాణా, రాయలసీమ జిల్లాలలో చిన్న నీటి చెరువులు ఎక్కువగా ఉన్నాయి. తెలంగాణా ప్రాంతంలో వీటిని గొలుసు చెరువులు అంటాము. చాలా కాలంగా ఈ చెరువులు పునరుద్ధరణకు నోచుకోలేదు. అలాంటిది గ్రామీణ ఉపాధి హామి పథకం క్రింద చేపట్టడం అందరూ హర్షించదగిన విషయం. 13 జిల్లాలలో గ్రామీణ ఉపాధి హామి పథకం అమలవుతుంది. ఈ 13 జిల్లాలలో ఉన్నటువంటి ప్రతి గ్రామ పంచాయతీలో ఒక చెరువుకు చేపట్టడం జరుగుతుందని గౌరవ ముఖ్యమంత్రి గారు తెలియజేయడం జరిగింది. ఈ 13 జిల్లాలలో ఎన్ని గ్రామాలున్నాయి? ఎన్ని చెరువుల పనులు మొదలయ్యాయో తెలియజేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. ముఖ్యంగా నాకు తెలిసినంతవరకూ జాతీయ ఉపాధి హామి చట్టం క్రింద చెరువుకు కావలసిన అరవై శాతం నిధులు వేస్ట్ కాంపొనెంట్‌గా ఇస్తామని అన్నారు. మిగతా నలభై శాతం మెటీరియల్ కాంపొనెంట్‌గా డిపార్ట్‌మెంట్ ఇస్తుందనే మాట వేము విన్నాము. మెటీరియల్ కాంపొనెంట్‌లో ఈ చెరువు కట్ట పైన ఉన్నటువంటి చెట్లను తీసి వెయ్యడానికి, తోవ మరమ్మత్తుకు, డీసిల్టింగ్‌కి వాడుకోవడం జరుగుతుంది. ఈ చెట్లను తీసి వేసే విషయంలో మనం లేబర్‌తో చేయిస్తే లేబర్‌కు ఏ మాత్రం కూలీ గిట్టుబాటు కావడం లేదు. చెట్లను కొట్టేస్తున్నా మళ్లీ సంవత్సరంలో పెరుగుతున్నాయి. అందుకే మెషీన్ ఎంగేజ్ చేసి వేళ్లతో ఈ చెట్లను తీసి వెయ్యగలిగితే శాశ్వత పరిష్కారం ఉంటుంది. దీనికి ప్రస్తుతం ఒక స్క్వేర్ మీటర్‌కు రెండు రూపాయల నలభై పైసలు ఇస్తున్నారు. ఇది ఏ మాత్రం గిట్టుబాటు కావడం లేదని మనవిచేస్తున్నాను. డిపార్ట్‌మెంట్ వర్కవుట్ చేసిన ప్రకారంగా స్క్వేర్ మీటర్‌కు మూడు రూపాయల ముప్పై పైసలు ఇస్తే వర్కవుట్ అవుతుందని మనవి చేస్తున్నాను. అందుకని, ఈ చెట్లు తీసివేసే కార్యక్రమానికి స్క్వేర్ మీటర్‌కు డిపార్ట్‌మెంట్ ఎస్టిమేట్ చేసిన విధంగా మూడు రూపాయల ముప్పై పైసలు ఇచ్చే అవకాశం ప్రభుత్వ పరిశీలనలో ఉందా? అదే విధంగా డీసిల్టింగ్‌కి కేవలం ఆ చెరువు క్రింద ఉన్నటువంటి ఆయకట్టుదారులకే ఆ ఒండ్రు తీసుకోడానికి అవకాశం ఉందని ఒక ప్రతిపాదన చేశారు. ఆ మాదిరిగా కాకుండా ఏ రైతు తన ట్రాక్టర్ లేక ఎడ్ల బండి తీసుకొని వస్తాడో, లేబర్ ద్వారా ఆ ఒండ్రును తీసి ఆ ట్రాక్టర్‌ని గాని బండిని గాని నింపే అవకాశం అ రైతుకు ఇవ్వగలిగితే అందరూ ఆ ఒండ్రును వాడుకునే అవకాశం ఉంటుంది. అటువంటి ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఉందా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, అందరూ ఊహించకున్నటువంటి ప్రశ్నలకు నేను జవాబు చెబుతాను. సింగిల్ సప్లిమెంటరీ అన్నారు, సింగిల్ మెంబర్ సప్లిమెంటరీగా నిన్న కేశవ్ గారు అన్నట్లుగా చాలా డీటెయిల్డ్‌గా సప్లిమెంటరీ అడగడం జరిగింది. వాస్తవంగా ఇది ఒక మహత్తరమైన కార్యక్రమం. డబ్బు అవైలబుల్‌గా ఉంటుంది. కాని, కొన్ని సార్లు ఆ డబ్బును ఏ విధంగా ఖర్చు పెట్టాలనే ఆలోచన ఎవరికి ఉండదు. ప్రభుత్వాలు డబ్బులు వినియోగించుకోకుండా, అవి ల్యాప్స్ అయిపోవడం, రిటన్ చెయ్యడం ఎన్నోసార్లు చూసాము. ఉపాధి హామి పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం, నిబంధనల మేరకు ఎంత పనులు చేయించుకుంటే అంత డబ్బు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. కేవలం రాష్ట్రప్రభుత్వ కాంట్రిబ్యూషన్ పది శాతమే ఉన్నప్పుడు దానిని సద్వినియోగం చేసుకోడానికి, వారి, నిబంధనల మేరకు, ఇచ్చిన పనులు మాత్రమే చెయ్యడం జరుగుతుంది. గౌరవ ముఖ్యమంత్రి గారికి ఒక బ్రహ్మాండమైన ఆలోచన వచ్చింది. ఈ చెరువుల మరమ్మత్తుల కొరకు 13

జిల్లాలలో ప్రతి గ్రామ పంచాయతిలో కనీసం ఒక చెరువును టేకప్ చేసి, సుమారు 12 వేల 915 గ్రామాలలో 11,796 ట్యాంక్స్ ఐడెంటిఫై చెయ్యడం జరిగింది. దీని ద్వారా దాని యొక్క పూర్వ వైభవాన్ని తీసుకురావడం జరుగుతోంది. దాని క్రింద ఒరిజినల్ ఆయకట్టు ఏదైతే ఉందో, కొన్ని చోట్ల ఆ ఒరిజినల్ ఆయకట్టు కంటే ఎక్కువ పెరిగే అవకాశం ఉండే విధంగా అన్ని రకాల రిపేర్స్ చేపట్టాము. వంద సంవత్సరాల క్రింద ఉన్నటువంటి చెరువులున్నాయి. చాలా సిల్టింగ్ అయిపోయాయి. డీసిల్టింగ్ చెయ్యడం, బండిని స్ట్రెంగ్తెన్ చెయ్యడం, స్లూయిస్‌ని రిపేర్స్ చెయ్యడం, మెషీన్స్‌కి సంబంధం లేకుండా ఇది టేకప్ చెయ్యాలనే భావనతో ఈ కార్యక్రమాన్ని చేపట్టి, సుమారు వంద కోట్ల రూపాయల ఖర్చుతో ఈ చెరువులను ఐడెంటిఫై చెయ్యడం జరిగింది. చిన్నారెడ్డి గారు ఒక మాట అన్నారు. చెట్లను మెషీన్స్ ఉపయోగించి రూట్స్‌తో తీసేస్తే బాగుంటుందని అన్నారు. ఈ ప్రోగ్రామ్ చేపట్టినప్పుడే చాలా క్లియర్‌గా మేము డైరెక్షన్స్ ఇచ్చాము. ఇది క్వార్డినేషన్ మీద ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌తో చేస్తున్నాము. కాబట్టి ఆ రకమైన పనులు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ఫండ్స్ ద్వారా వాళ్లకు అవసరం ఉన్న మెషీనరీని యూజ్ చేసుకొని, ఆ పనులు పూర్తి చేసిన తరువాత గ్రామీణాభివృద్ధి శాఖ చేపట్టడం జరుగుతుంది. మెటీరియల్ కాంపొనెంట్ విషయమై 40:60 అని అన్నారు. అది ఒక నిబంధన. ప్రతిచోటా 40:60 అనేది లేదు. నలభై శాతం ఖర్చు పెట్టాలని రూల్ ఏమి లేదు. అవసరమైన చోట ఖర్చు పెట్టొచ్చు. చెరువుల డీసిల్టింగ్ చేసినప్పుడు ఆ ఆయకట్టుదారులకు కాకుండా వేరే ఎవరైనా వచ్చి స్వంత ట్రాక్టర్ పెట్టుకొని మట్టి తీసుకెళ్తామంటే అందులో ఇబ్బంది లేదు. అది గ్రామస్తులు, గ్రామ పెద్దలు క్వార్డినేట్ చేసుకొని చేసుకుంటే బాగుంటుంది. In a way అది ప్రభుత్వానికి బెనిఫిట్ అవుతుంది. స్వంత ట్రాక్టర్స్ తెచ్చుకుంటే ప్రభుత్వానికి ఉపయోగం అవుతుంది. అథర్‌వైజ్ ప్రభుత్వం ట్రాక్టర్స్ పెట్టవలసి వస్తుంది. అంతే కాకుండా జిల్లా వారీగా ఒకొక్క జిల్లాలో ఎన్ని గ్రామ పంచాయతీలున్నాయి, ఎన్ని ఐడెంటిఫై చేశాము అనే విషయాలు సర్క్యులేట్ చెయ్యడం జరిగింది.

MR. SPEAKER: Minister garu, If district wise details are not given, you can circulate it to the Hon'ble Members.

SRI D. SRINIVAS: No problem Sir, we will circulate the details. చదవాలంటే చాలా ఉన్నాయి, నాకు అభ్యంతరం లేదు. I will give the details today itself. ఈ ప్రోగ్రామ్ ద్వారా ఒక వైపు జలయజ్ఞం అనే పేరుతో ఇంత పెద్ద ఎత్తున ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ చేపడుతున్నాము. వాస్తవంగా ఇది చాలా గొప్ప కార్యక్రమం అధ్యక్షా. ఇది ఎవరికో వచ్చిన ఆలోచన కాదు. చీఫ్ మినిస్టర్ గారికి ఈ ఆలోచన వచ్చినందుకు వారికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ రకమైన మంచి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని, ప్రజలకు ఉపయోగపడే విధంగా వాడుకుందామనే మాటను అందరికీ తెలియజేస్తున్నాను. దీంట్లో, there is no limit to the money. Only thing is నిబంధనల ప్రకారం జరగాలి.

ఉ.9.50

నిబంధనల ప్రకారం జరగాలి. నిబంధనలకు విరుద్ధంగా జరగడానికి వీలు లేదు. నేను అనుకుంటాను, శాసన సభ్యులు అడిగిన ప్రశ్న లన్నింటికీ సమాధానాలు చెప్పేనని అనుకుంటున్నాను.

డా. జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, చెట్లు తీసే కార్యక్రమంలో స్క్వేర్ మీటరుకు రూ.2.40 చొప్పున ఇస్తున్నారు. అది గిట్టుబాటు కావడం లేదు.

డా. ( శ్రీమతి) జి. కుతూహలమ్మ : అధ్యక్షా ..

MR. SPEAKER: Kuthuhalamma Garu, after 9-3- AM, only single supplementary is allowed. ఈ యొక్క విషయంలో దయచేసి, సహకరించండి. 9.30 గంటల తర్వాత only single supplementary. I am sorry. There is no exemption on this even for Lady Members.

డా. జి. చిన్నారెడ్డి : ఈ మెటీరియల్ కాంపొనెంట్ కింద డిపార్టుమెంటు ఇచ్చే డబ్బు మెషీన్సుకు పెడుతున్నాము. మెషీన్సుకి డిపార్టుమెంటు స్క్వేర్ మీటరుకు ఇచ్చే రూ.2.40 గిట్టుబాటు కావడం లేదు. డిపార్టుమెంటు వాళ్లే రూ.3.30 చొప్పున ఇస్తే గిట్టుబాటు అవుతుందని చెప్పడం జరిగింది. ఆ ప్రకారంగా రేటు పెంచడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా? డీసిల్టింగ్ చేయాలనుకుంటే ఈ చెరువులు రిపేరుకు నోచుకోడానికి ట్యాంక్‌బెడ్స్ నిండా చెట్లు నిండి వున్నాయి. మొదలు ఆ చెట్లను తీస్తేనే డీసిల్టింగ్‌కు అవకాశం ఉంటుంది. అప్పుడే డీసిల్టింగ్ చేసుకోగలుగుతాము. ఎక్కువ నీరు నిల్వ ఉంచుకోడానికి అవకాశం ఉంటుంది. చెరువు గట్ల మీద చెట్లను ఏ విధంగా తీస్తున్నామో ట్యాంకు బెడ్స్‌లో ఉండే చెట్లను కూడా అదే విధంగా తీయడానికి ప్రభుత్వం అనుమతి ఇస్తుందా? స్క్వేర్ మీటర్‌కు రూ.3.30 చొప్పున ఇస్తుందా అనేది చెప్పాలి.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, నేను చాలా క్లియర్‌గా చెప్పాను. మెషిన్ అనే పదం గ్రామీణ ఉపాధి హామీ పథకానికి వర్తించదు. మెషిన్ వర్కు ఇరిగేషను డిపార్టుమెంటు ద్వారా జరుగుతుంది. రేట్సుకు సంబంధించినది ఇరిగేషను పరిధిలోకి వస్తుంది. గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నను మైనర్ ఇరిగేషను డిపార్టుమెంటు వారికి తెలియజేసి, దాని పైన వారు స్పందించవలసిందిగా కోరతాను.

MR. SPEKER: Question No.46(7308) has been postponed at the request of Member.

## హైద్రాబాదులో ట్రాఫిక్ సిగ్నళ్లు పనిచేయకుండుట

ప్రశ్న నెం.**47(6891)**

**శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట) –** గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ. హైదరాబాదు నగరంలో అనేక ప్రధాన క్రాస్ రోడ్లలో ట్రాఫిక్ సిగ్నళ్లు సక్రమంగా పనిచేయకపోవడం వల్ల, పెద్ద ఎత్తున ట్రాఫిక్ ఇబ్బందులు వస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, హైదరాబాదు నగరంలో ట్రాఫిక్ సిగ్నళ్ల నిర్వహణను ఎవరికి అప్పగించారు?

ఇ. ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**హోం శాఖ మంత్రి ( శ్రీ కె. జానారెడ్డి) :**

అ. హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాలలో ముఖ్యమైన ప్రధాన క్రాస్ రోడ్ల వద్ద ప్రస్తుతం 100 ట్రాఫిక్ సిగ్నళ్లు అందుబాటులో వున్నాయి. అందులో 17 సిగ్నళ్లు రోడ్డు వెడల్పు, ఫ్లైఓవర్ పని చేస్తున్న

కారణంగా ప్రస్తుతం పని చేయటం లేదు. అయితే, ట్రాఫిక్ రాకపోకలు సాఫీగా వుండేలా చూడటానికి ట్రాఫిక్ కానిస్టేబుళ్లు జంక్షన్లను నిర్వహిస్తున్నారు.

ఆ. దైనందిన స్వభావం గల వార్షిక నిర్వహణను నగర పోలీసులు నిర్వర్తిస్తున్నారు. స్థాపన, భారీ మరమ్మతు పనులను పౌర అధికార వర్గాలు, కంటోన్మెంటు బోర్డు, ఎంసిహెచ్ చేపడుతున్నాయి.

ఇ. రోడ్డు వెడల్పు / కటింగ్ చేయడం / త్రవ్వడం, జంక్షన్ బాగుసేత, ఫ్లైఓవర్ పనులు పూర్తి అయిన తర్వాత వెంటనే సిగ్నళ్ల మరమ్మతులను చేపట్టి, పునరుద్ధరించవలసిందిగా సంబంధించిన వారికి ప్రభుత్వం లేఖలను వ్రాసింది.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, హోం మినిస్టరు గారు సమాధానం అయితే చెప్పారు, ట్రాఫిక్ ప్రాబ్లెం ఉందని, సిగ్నల్సు ప్రాబ్లెం ఉందని ఒప్పుకున్నారు. అధ్యక్షా, మీరు కూడా చూస్తున్నారు. ప్రతి రోజూ హైదరాబాదులో అసలు బయలుదేరితే ఎంత సమయానికి గమ్యం చేరతామో తెలియని పరిస్థితి. ఎక్కడికక్కడ ట్రాఫిక్ చిన్న సమస్య వస్తే కంట్రోల్ చేయడంలో అక్కడక్కడ ఇబ్బందులు వస్తున్న మాట మనమందరం చూస్తున్నాము. ఈ ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కంటే కూడా, రోడ్డు పక్కన కూర్చుని చలానాలు రాయడంలోనే పోలీసులు ఎక్కువగా నిమగ్నమవుతున్నారు. ట్రాఫిక్ సిగ్నల్సు పని చేస్తున్నాయా లేదా అనే దానికంటే కూడా ఈ కార్యక్రమంలోనే ఎక్కువ ఉంటున్నారు. హోం మినిస్టరు గారు దీని మీద రెవ్యూ చేసి, హైదరాబాదు పోలీస్, లా అండ్ ఆర్డర్ గాని అందరినీ కోఆర్డినేట్ చేసుకుని, దాని మీద మాట్లాడితే తప్ప ఇది సాధ్యం కాదు. ఒక్క ట్రాఫిక్ పోలీసుల వల్లే ఇది జరిగిందని, వారే చేయలేకపోతున్నారని మేము అనడం లేదు. అక్కడ ఉన్న మునిసిపల్ కార్పొరేషన్ సమస్య ఉంది. మెట్రోవాటర్ బోర్డు సమస్య ఉంది. వీరందరినీ కోఆర్డినేట్ చేయకపోతే రోజు రోజుకు ట్రాఫిక్ వల్ల గంటలతరబడి వాహనాలు రోడ్ల మీద నిలిచిపోయే ప్రమాదం ఉంది. సిగ్నల్సు పనిచేయకపోవడానికి కారణం వాళ్లు రోడ్లు తవ్వడం, వాటర్ బోర్డు వాళ్లు తవ్వడం, ఇంకా వేరే కారణాలు ఉండవచ్చు. హైదరాబాదు నగరంలో ఉండే అన్ని శాఖలను కోఆర్డినేట్ చేసి, ట్రాఫిక్ యొక్క నియంత్రణ చేయకపోతే హైదరాబాదులో నడవటం కూడా కష్టం అవుతుంది. అందువల్ల ప్రత్యేకంగా వాళ్లందరినీ కోఆర్డినేట్ చేసి, హైదరాబాద్ నగరానికి చెందిన ఎమ్మెల్యేలం మమ్మల్ని కూడా పిలిస్తే, మేము కూడా సజెషన్సు ఇస్తాము. ప్రతి రోజు మేము కూడా చూస్తున్నాము. అందువల్ల కోఆర్డినేషన్ మీటింగ్ పెట్టమని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఇప్పటికే ఆ సమస్యలను అధిగమించడానికి మేము రోడ్ల శాఖ, మునిసిపల్ శాఖల సమన్వయంతో సమావేశాలు జరిపి, నిర్ణయాలు తీసుకుంటున్నాము. ఇంకా సమస్యలు పరిష్కరించడానికి సభ్యులు అందించే సూచనలను తీసుకోడానికి ఈ 3 శాఖలను సమావేశపరచి, హైదరాబాదు నగర శాసన సభ్యులను కూడా పిలుస్తాము.

**MR. SPEAKER : Question Nos.48(6968), 49(6924) and 50(6808) have been postponed at the request of Members against whose names the questions have been listed.**

## ప్రభుత్వ బిల్లు

## 2007, ఆంధ్రప్రదేశ్ అధికార భాషల (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI D SRINIVAS : Sir, with your permission, on behalf of the Hon'ble Chief Minister, I beg to move :

"That leave be granted to Introduce the Andhra Pradesh Official Languages (Amendment) Bill, 2007."

MR. SPEAKER : Motion moved.
Now, the question is :

" "That leave be granted to Introduce the Andhra Pradesh Official Languages (Amendment) Bill, 2007."

(Pause)

The motion was adopted and the Bill was Introduced.

## జీరో అవర్

శ్రీమతి పి. అరుణ (గజపతినగరం) : స్పీకర్ సార్, నా నియోజకవర్గ పరిధిలో మొన్న, అనగా 19వ తేదీన ఆర్ అండ్ బి రోడ్డు శంకుస్థాపన జరిగింది. అది రెండు నియోజకవర్గాలకు సంబంధించింది. తెర్లాం, గజపతినగరం శాసన సభ్యులం మాకు తెలియకుండా పార్లమెంటు సభ్యురాలి చేత శంకుస్థాపన చేయడం చాలా దురదృష్టకరం. ఎందుకంటే, ముఖ్యమంత్రి గారు చెబుతూవుంటారు, ఎమ్మెల్యేల ప్రోటోకాల్‌ను మరవవద్దని. ఇక్కడ శాసన సభ జరుగుతూ వుండగా, 19వ తేదీన బడ్జెటు ప్రవేశ పెడుతున్న సమయంలో అక్కడ శంకుస్థాపన చేయడం శాసన సభ్యులను కించపరచే విధంగా ఉందని మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి, పెద్ద లందరికీ తెలియజేస్తున్నాను. దీని మీద చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. శాసన సభ గాని, పార్లమెంటు గాని జరుగుతున్న సమయంలో ఎట్టి పరిస్థితులలోనూ శంకుస్థాపనలు చేయకూడదని, కనీసం శాసనసభ్యులకు తెలియజేయాలని ఉంది. రేపు ప్రారంభోత్సవం అనగా సాయంత్రం ఫోను చేసి చెబుతున్నారు. 18వ తేదీన జడ్‌పి జనరల్ బాడీ సమావేశం కూడా జరిగింది. ఆ సమయంంలో కూడా మాకు తెలియజేయకుండా ఈ రకంగా శాసన సభ్యులను అగౌరవపరచడం మంచిది కాదు.

**ఉ 10 .00**

మా నియోజకవర్గం ప్రోటోకాల్ డీవియేషన్ అవుతుంది కాబట్టి దీనిపై చర్యలు తీసుకోవాలి . మాకే కాదు . గౌరవ శాసనసభ్యులందరికీ ఈ విధంగానే జరుగుతున్నది . ఇక్కడ శాసనసభ సమావేశాలు, ముఖ్యంగా బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నపుడు ఈ శంఖుస్థాపనలు జరపడం ఆపుచేయాలని మీద్వారా గౌరవ పెద్దలకు తెలియజేస్తున్నాను . అధికారులు సరైన నిర్ణయం తీసుకోవాలి . ఇప్పటివరకు నాలుగు రిప్రజెంటేషన్స్ ఇచ్చినా కూడా సరైనచర్య తీసుకోలేదు .

మిస్టర్ స్పీకర్ : ప్రోటోకాల్ ఏ విధంగా పాటించాలనేదానిపై వివరాలు గౌరవసభ్యులందరికీ అందజేయబడతాయి . If there is any protocol violation, certainly necessary action will be taken on that.

( తెలుగుదేశం పార్టీ గౌరసభ్యులు నిరసన తెలుపసాగారు )

మీరు చెప్పారు . దానిపై స్పందించి చెప్పాను . ప్రోటోకాల్ వివరాలు మీకు సర్క్యులేట్ చేస్తాను . If any violation is there and if it will come to my notice, certainly I will take necessary action on that.

శ్రీ ఎం . ఎ గఫూర్ (కర్నూలు) : సార్, దయచేసి గౌరవ ముఖ్యమంత్రిగారు వినాలి . ఇది వక్ఫ్ ప్రాపర్టీలకు సంబంధించిన విషయం . రాష్ట్రంలో ఉండే వక్ఫ్ ప్రాపర్టీలు దురాక్రమణకు గురి అవుతున్నాయి అనేది వాస్తవం . ఈ ఆస్థులను పరిరక్షిస్తామని ప్రభుత్వం పదేపదే చెబుతున్నది . మైనారిటీలకు రక్షణ కల్పిస్తామని చెబుతున్నారు . ఇది నెల్లూరు టౌన్‌లో వున్న అబ్బాస్ ఆలీఖాన్ మసీదుకు సంబంధించిన 23 ఎకరాల స్థలం నెల్లూరు పట్టణంలో ఉంది . సర్వే నెం . 601, 602 లో 8 ఎకరాల 77 సెంట్ల భూమిని తాజుద్దీన్ అనే వ్యక్తికి వక్ఫ్ బోర్డు అధికార పూర్వకంగా లీజుకు ఇచ్చారు . అతను డబ్బు చెల్లించి భూమి స్వాధీనం చేసుకోడానికి వెళితే అక్కడ ఉండే స్థానికులు ఈ భూమిలోకి రానివ్వము, పరాయి వ్యక్తుల నుండి కొన్నామని అడ్డు పడుతున్నారు . ఈ తగాదాలో వక్ఫ్ ట్రిబ్యునల్‌కు వెళ్లింది . వారు మొత్తం విచారించిన తరువాత వక్ఫ్ బోర్డుకు సంబంధించిన భూమి వారు లీజ్‌కు ఇచ్చారు కాబట్టి లెస్సీకి కబ్జా దఖలు పరచాలని వక్ఫ్ ట్రిబ్యునల్ తీర్పు చెప్పింది . అక్కడ కొంతమంది చట్టానికి విరుద్ధంగా ఎవరైతే వక్ఫ్ భూములు కాజేయాలని చూస్తున్నారో వారికి అధికారపార్టీతో ప్రమేయం ఉంది . అందువలన మునిసిపల్ కమీషనర్ ఆ భూమి వక్ఫ్ బోర్డుది కాదు, మాది అని హైకోర్టుకు వెళ్లారు . అందులో హైకోర్టు చాలా స్పష్టంగా, జిల్లా కలక్టరుకు వక్ఫ్ ప్రాపర్టీ స్టేటస్‌కో, లక్షణాలు వివరించాల్సిన అవసరంలేదని చెప్పింది . వక్ఫ్ ట్రిబ్యునల్ చెప్పినట్లుగా ఈ భూమి వక్ఫ్ బోర్డుకు దఖలు పరుస్తున్నామనిచెప్పింది . సుప్రీం కోర్టుకు మునిసిపల్ కమీషనర్, సదరు అధికారపార్టీతో ప్రమేయం ఉన్నవ్యక్తులు పోయారు . అప్పుడు సుప్రీంకోర్టు చీవాట్లు పెట్టి ఈ భూమి వక్ఫ్ బోర్డుది, వక్ఫ్ బోర్డు స్వాధీనంలో ఉన్నది . ఎవరైతే లీజుకు తీసుకున్నారో వారికి దఖలు పరచడం చట్టరీత్యా న్యాయం అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత లెస్సీ పోతే రానివ్వలేదు . వక్ఫ్ బోర్డు అధికారులు నెల్లూరు వెళ్లారు . వెళితే జిల్లా కలక్టరు ఈ భూమి మీది కాదంటే మీరు మాటిమాటికి వస్తున్నారు, ఈ భూమి మీకు దఖలు పరిచే ప్రశ్నే లేదని ............

మిస్టర్ స్పీకర్ : చెబుతారు . గఫుర్ గారూ, ఇది జీవో అవర్ . పూర్తి చేయండి .

శ్రీ ఎం . ఏ గఫూర్ : ప్రభుత్వం కంటే ముందు మీరే స్పందించితే ఎట్లా సార్, మా బాధ అర్థం చేసుకోండి .

మిస్టర్ స్పీకర్ : గఫుర్ గారూ , మీరు దయచేసి వినాలి . ముందు దయచేసి కూర్చోండి . ఒక్కొక్క ఇస్యూకు ఒక్కొక్క ఇంపార్టెన్స్ ఉంటుంది . జీరో అవర్‌కు ఒక ఫిక్స్‌డ్ టైం ఉంటుంది . అందువలన ఎలాటెడ్ టైంలో పూర్తి చేయాలని చెప్పాను . If you feel that the issue is of

paramount importance to you, then other options are available to you. You can very well utilize them. నేను పూర్తిచేసే వరకు మైక్ ఉండాలని చెప్పడం పద్ధతి కాదు. My duty here is to advice the Members. Beyond your allotted time also I had permitted you to speak. దయచేసి మీరు వినాలి . త్వరగా పూర్తి చేసుకోవాలని చెబుతున్నాను .

శ్రీ ఎం . ఎ గఫూర్ ః సార్, మీకు అధికారం ఉంది . కాదని అనడంలేదు . ఇష్యూ చాలా ముఖ్యమైనది . పని లేకుండా మేము మాట్లాడము కదా ? సుప్రీంకోర్టు జడ్జిమెంట్, హైకోర్టు జడ్జిమెంట్, ట్రిబ్యునల్ జడ్జిమెంట్ కాదని జిల్లా కలక్టరు ఈ భూమి మీకు స్వాధీనపరచమని చెబుతున్నారు . ఎస్పి దగ్గరకు పోతే వక్ఫ్ బోర్డు వారిని బెదిరిస్తున్నారు . భూమి లేదని చెబుతున్నారు . ఇదేమి న్యాయం ? గవర్నమెంట్ వక్ఫ్ భూములు కాపాడుతుందా ? సుప్రీక్రోర్టు జడ్జిమెంట్ అమలుచేస్తుందా ? దయచేసి ప్రభుత్వం స్పందించాలి . ముఖ్యమంత్రిగారు స్పందించాలి . దీనిపై చెప్పండి . ఏ రకమైన చర్య తీసుకుంటారు ?

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ ః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను . వక్ఫ్ ఆస్థులు అధికారపార్టీకి సంబంధించినవారు కానీ, ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదు . తప్పకుండా చర్య తీసుకుంటాము .

శ్రీ ఎ . చంద్రశేఖర్ (వికారాబాద్) ః అధ్యక్షా, 2006- డిఎస్‌సి పరీక్షలు రంగారెడ్డి జిల్లాలో జరిగినపుడు దాదాపు సగం మంది స్థానికేతరులు ఆ పరీక్షలు రాశారు . అందులో 250 మందిని రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాలకు చెందిన స్థానికేతరులుగా గుర్తించిన తరువాత కూడా వారిని నియామకం చేయాలనే ఆలోచనతో జిల్లా అధికారులు ఉన్నారు కాబట్టి , దయచేసి మంత్రిగారు వారికి ఆదేశాలు ఇచ్చి, ఆ 250 మందిని తీసివేసి, వారిస్థానంలో వెంటనే స్థానికులను నియమించాలని కోరుతున్నాను .

శ్రీమతి ఎన్ . రాజ్యలక్ష్మి ః అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను . అటువంటి పొరబాటు ఉంటే తప్పకుండా దానిపై చర్య తీసుకోవడం జరుగుతుంది .

శ్రీ ఆర్ . రవీంద్రకుమార్ (దేవరకొండ) ః అధ్యక్షా, నల్గొండ జిల్లాలో ఆడశిశువుల అమ్మకాల గురించి రెండు సంవత్సరాల క్రితం బడ్జెట్ సమావేశాలలో మొదటి విడత శాసనసభ్యునిగా వచ్చినపుడు ఈ ప్రశ్న వేశాను . దానిపైన గౌరవ మంత్రిగారు నల్గొండ జిల్లాకు సంబంధించి దేవరకొండ ప్రాంతంలో గిరిజన ఆడశిశువుల అమ్మకాల గురించి ప్రతిరోజూ పేపర్లో చూస్తున్నాము . కొన్ని పట్టణాలలో మార్కెట్లో పెట్టుకుని అమ్ముతున్న సదర్భం ఉంది . వారి సంక్షేమానికి సంబంధించి నల్గొండ జిల్లా కలక్టరుగారు రు . 26 కోట్ల 40 లక్షలకు ప్రత్యేక్మైన ప్యాకేజ్‌కు సిఫారసు చేశారు . వాటిని అమలుచేయడం కోసం ప్రత్యేకమైన ప్యాకేజ్ ఏర్పాటుచేస్తామని మంత్రిగారు శాసనసభలో హామీ ఇచ్చారు . మరి ఇంతవరకు రు . 26 కోట్లు ఎక్కడపోయిందో అర్థం కావడంలేదు . ఈ మధ్యకాలంలో రు . 2 కోట్ల 40 లక్షలు ట్రైబల్ వెల్ఫేర్ నుండి నల్గొండ జిల్లాకు ఇచ్చామని చెబుతున్నారు . ప్రత్యేకమ్తెన హామీ ఇచ్చినా , ప్యాకేజ్ లేకుండా పోయింది . ఈ మధ్యకాలంలో మరీ దారుణంగా గిరిజనులు ఆడశిశువులను అమ్ముకోవడం జరుగుతున్నది . వాస్తవంగా ఆ ప్రాంత గిరిజనులకు పిహెచ్‌సి లేదు, రవాణా సౌకర్యం లేదు,

పాఠశాలలు, హాస్టల్స్ లేక చాలా ఇబ్బంది పడుతున్నారు . దానిపై ఒక ప్యాకేజ్ ఇవ్వాలని జిల్లా కలక్టరు సిఫారసు చేసి వున్నారు . గత సమావేశాలలో గౌరవ మంత్రి రెడ్యానాయక్‌గారు హామీ ఇచ్చారు . ఆ హామీ నెరవేరలేదు కాబట్టి గౌరవ మంత్రిగారికి గుర్తు చేస్తున్నాను .

శ్రీ డి . ఎస్ . రెడ్యానాయక్ ః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను . తప్పకుండా చర్యలు తీసుకుంటాము .
ఉ.10.10

MOHD. MUKTHADA KHAN .

جناب محمد مقتداءخان۔ ضیاء کوڑہ اور رنمست پورہ کمیلوں کو کھولنے کیلئے حکومت سے ہماری جانب سے کئی بار نمائندگی کی گئی ہے ۔ حکومت ہمیشہ تیقن دیتی رہی ہے کہ فوری کاروائی کی جائے گی اور کمیلوں کو عصری بنایاجائے گا ۔ لیکن افسوس کی بات ہے کہ ایک طرف غریبوں سے ہمدردی کی بات کی جاتی ہے لیکن کاروائی میں کوئی پیش رفت نہیں ہورہی ہے۔ بلدیہ کا عملہ اور عہدیدار ہمیشہ کوئی بھی حیلہ و حوالہ بتاتے ہوئے ٹال مٹول کررہے ہیں ۔ یہ کمیلے بند ہونے کی وجہہ سے غریب لوگ بہت متاثر ہورہے ہیں وہ لوگ فاقہ کشی کی زندگی گزار رہے ہیں۔ محکمہ پولیوشن کی جانب سے سر ٹفکیٹ بھی آچکا ہے اس کے باجود حکومت کوئی کاروائی نہیں کر رہی ہے۔ اسپیکر صاحب میں آپ کے ذریعہ یہ کہنا چاہتا ہوں کہ بعض عہدیدار حکومت کو بدنام کرنے کی کوشش کررہے ہیں۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ جلد سے جلد ان دو کمیلوں کو عصری بناتے ہوئے ان کی کشادگی عمل میں لائی جائے۔ چیف منسٹر صاحب سے ہم جب کبھی بھی ریلیف فنڈ کیلئے نمائندگی کرتے ہیں وہ فوری ریلیف جاری کردیتے ہیں۔ میں پھر ایک بار حکومت سے درخواست کرتا ہوں کہ فوری ان دو کمیلوں کو عصری بناتے ہوئے ان کی کشادگی عمل میں لائی جائے بصورت دیگر ہم لوگ دھرنا دینے کیلئے مجبور ہوجائیں گے ۔

---

శ్రీ కోనేరు రంగారావు ః అధ్యక్షా, ఈ విషయం కోర్టులో పెండింగ్‌లో వుంది. కోర్టులో తేలిన తరువాత దీని పరిష్కారానికి కృషి చేస్తాము.

శ్రీ జి.కిషన్ రెడ్డి ః అధ్యక్షా, ఇది హైదరాబాదు నగరంలో మెట్రో వాటర్ వర్క్సుకు సంబంధించిన ఇష్యూ. గతంలో రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్స్‌కు ఒకే ఒక వాటర్ కనెక్షన్ ఇచ్చేవారు. ఆ అపార్ట్‌మెంట్‌లో ఎన్ని ఫ్లాట్‌లు వున్నప్పటికీ, ఆ వాటర్‌ను ఒక సంప్‌లో పట్టుకుని ఆ అపార్ట్‌మెంట్‌లో ఎన్ని ఫ్లాట్‌లు వుంటే అన్ని ఫ్లాట్‌ల వాళ్లు ఉపయోగించుకునే వారు. ఇప్పుడు ప్రభుత్వం కొత్తగా ఒక జి.ఒ. జారీ చేసింది. దాని ప్రకారం, ఒక అపార్ట్‌మెంట్‌కు ఒకే వాటర్ కనెక్షన్ ఇచ్చినప్పటికీ, అ అపార్ట్‌మెంట్‌లో ఎన్ని ఫ్లాట్‌లు వుంటే అన్ని ఫ్లాట్‌ల వాళ్లు, ఒక్కొక్క ఫ్లాటుదారుడు రు.120 నుంచి రు.3200 వరకూ వాటర్ బిల్ కట్టాలి. ఉదాహరణకు ఒక

అపార్ట్‌మెంట్‌లో 50 ఫ్లాట్‌లు వున్నట్లయితే ప్రతి ఒక్క ఫ్లాట్ దారుడూ 120 నుంచి 3200 వరకూ మొత్తం బిల్లు చెల్లించాలి.

ఇందువల్ల నా నియోజక వర్గంలో రు.800 బిల్లు నెలకు వచ్చే చోట్ల ఇప్పుడు ప్రభుత్వం కొత్తగా ఇచ్చిన జి.ఒ. వల్ల రు.6,328 బిల్లు వస్తోంది. అన్ని అపార్ట్‌మెంట్లలోనూ అదే పరిస్థితి వుంది. ఒక గ్లాస్ వాటర్ ఇచ్చినపుడు ఒక్క గ్లాస్ వాటర్‌కే ఛార్జ్ చేయడం సముచితంగా వుంటుంది. కాని ఒక గ్లాస్ వాటర్ ఇచ్చి, 10 గ్లాసులకు బిల్ చేయడం అనేది మిస్‌యూజ్ ఆఫ్ పవర్ అవుతుంది. మీకు అధికారం వుంది కదా అని వాటర్ వర్క్స్ వారు అధికార దుర్వినియోగం చేసి ఈ విధంగా ఒక్కొక్క ఫ్లాట్ నుంచి సెపరేట్‌గా బిల్లు మొత్తాలు వసూలు చేయడం చాలా అన్యాయం, అందువల్ల హైదరాబాదు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఇటువంటి చర్యలను ఉపసంహరించుకోక పోయినట్లయితే, రానున్న రోజులలో పెద్ద పెద్ద ఉద్యమాలు వస్తాయి. అందువల్ల ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకుని, ఈ జి.ఒ.ను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. ఈ విషయంపై వెంటనే విచారణ జరిపించి తగు చర్య తీసుకుంటాను.

శ్రీమతి ఎస్.స్వర్ణ సుధాకర్ (అమరచింత) : అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వికలాంగులను ఆదుకోవడానికి ఎన్నో విధాలుగా చర్యలు చేపట్టడం జరుగుతోంది, అందుకు అందరూ చాలా సంతోషంగా వున్నారు. మేము పల్లెలలో తిరగడానికి వెళ్లినపుడు చాలా మంది వికలాంగులు మాతో చెప్పిన మాటలేమిటంటే, " ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు వచ్చిన తరువాత మేము కలలో కూడా ఊహించని విధంగా పెన్షన్ మొత్తాన్ని నెలకు రు.200 వరకూ పెంచారు, చాలా సంతోషం, కాని మాకు ట్రై సైకిల్స్ దొరకడం లేదు, ట్రైసైకిల్స్ దొరకడం లేదని డిపార్ట్‌మెంట్ వారికి చెబితే, వారికి కూడా రావడం లేదని చెబుతున్నారు " అని అంటున్నారు. ఇందిరా క్రాంతి పథకం ద్వారా ట్రై సైకిల్స్‌ను సప్లయ్ చేయాలని వారు కోరుతున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని మంత్రి గారు తగు సహాయాన్ని పేద వారికి చేయాలని కోరుకుంటున్నాను.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి : సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది, ఈ విషయంలో ఇప్పటికే అన్ని జాగ్రత్తలూ కూడా తీసుకున్నామని, అందరికీ కావలసినవన్ని సప్లయ్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలియజేస్తున్నాను.

శ్రీ టి.రామా రెడ్డి (అనపర్తి) : అధ్యక్షా, ఇది తూర్పుగోదావరి జిల్లాలో పేపర్ మిల్స్ వారు తమ పొల్యూషన్‌ను పవిత్రమైన గోదావరి నదిలోకి వదులుతున్నారు. గతంలో, 1990వ సంవత్సరంలో హైకోర్టులో ఈ విషయంపై ఒక రిట్‌ను వేయడం కూడా జరిగింది. 2003 లో ప్రభుత్వానికి అనుకూలంగా హైకోర్టు తీర్పును ఇవ్వడం కూడా జరిగింది. కాని దానిని ఇంత వరకూ ఇంప్లిమెంట్ చేయడం జరగలేదు. అందువల్ల ఒక డెడికేటెడ్ ఛానెల్ ను ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. ఆ విధంగా డెడికేటెడ్ ఛానెల్ లేకపోయినట్లయితే మా జిల్లాలో ఇండస్ట్రీలు ఏ రకంగానూ డవలప్ అయ్యే అవకాశం లేదు. 1992-93

సంవత్సరంలోనే దీనిని ప్రతిపాదించడం జరిగింది. దీని మీద కిర్లోస్కర్ కమిటీని వేస్తే, అందుకు రు.30 కోట్లు ఖర్చవుతుందని అంటున్నారు. అందుకు ప్రతిపాదనలు తయారు చేసారు.

ఆ తరువాత ప్రభుత్వం మారడం జరిగింది, ప్రభుత్వం మారిన నేపద్యంలో దీనిని గురించి పట్టించుకోలేదు. కనీసం హైకోర్టు ఇచ్చిన ఆర్డర్‌ను ఇంప్లిమెంట్ చేయడానికి మళ్లీ మొన్న ఎస్టిమేట్లు తయారు చేయిస్తే సుమారు రు.100 కోట్లు ఖర్చవుతుందని అన్నారు. ఆ డ్రెయిన్ కంప్లీట్ అయితే తప్ప మా జిల్లాలో ఎటువంటి డవలప్‌మెంట్ వర్క్ జరగదు. ఇప్పటికి అనేక ఇండస్ట్రీలు అప్లికేషన్లు పెట్టుకుంటే వారికి లైసెన్సులు ఇవ్వలేదు. దాని గురించి ప్రభుత్వం ఎటువంటి చర్యా తీసుకోకపోతే, డెడికేటెడ్ ఛానెల్‌ను ఏర్పాటు చేయకపోతే చాలా కష్టమవుతుంది. డెడికేటెడ్ ఛానెల్ గుజరాత్ రాష్ట్రంలో వుంది. మా జిల్లాలో కూడా అటువంటి ఛానెల్‌ను ఏర్పాటు చేయించాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, తగు చ ర్య తీసుకునే నిమిత్తం సంబంధిత మంత్రిగారికి పంపించడం జరుగుతుంది.

శ్రీ పి.శ్రీనివాసులు రెడ్డి (కోవూరు) : అధ్యక్షా, 2003-04 సంవత్సరంలో, నెల్లూరు జిల్లాకు సంబంధించి, రైతుల పంటలు ఎండిపోతున్నాయనే ఉద్దేశ్యంతో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ' సేవ్ ది క్రాప్ ' అనే పేరు మీద ఒక జి.ఒ.ను ఇవ్వడం జరిగింది. రైతులు 50 శాతం, ప్రభుత్వం 50 శాతం ఖర్చు భరించే విధంగా ప్రభుత్వం ఒక జి.ఒ.ను విడుదల చేయగా, రైతులు పెద్దఎత్తున మోటార్లు పెట్టుకుని, కాల్వలను ఏర్పాటు చేసుకుని, లక్షలాది రూపాయలను తమ పంటలను కాపాడుకునేందుకు గాను ఖర్చు పెట్టుకోవడం జరిగింది. అయితే ప్రభుత్వం తరపున, ప్రభుత్వ వాటాగా లక్షలాది రూపాయల బకాయిలను చెల్లించవలసిన అవసరం వుండగా ఆ విధంగా ప్రభుత్వం చెల్లించలేదు. రైతులు గత 2 సంవత్సరాల నుంచీ చాలా ఆందోళనలో వున్నారు. జిల్లా కలెక్టర్ గారు ఇప్పటికే 2 సార్లు బకాయిలు చెల్లించడానికి ప్రభుత్వానికి సూచించడం జరిగింది. రైతులందరినీ ముఖ్యమంత్రి గారు కాపాడాలి. ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో చొరవ తీసుకుని, ప్రభుత్వ వాటాగా చెల్లించవలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్: నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియచేసి తగు విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.
ఉ.10.20

శ్రీ వి. నరేందర్ రెడ్డి (మహబూబాబాద్)అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవ సందర్భంగా ఈ రోజు మనందరం మన భాష యొక్క ఔన్నత్యాన్ని గుర్తు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. మాతృ భాషా దినోత్సవం ద్వారా యునెస్కో మన దేశ భాషను గుర్తు చేస్తున్నది. ముఖ్యంగా మన భాష శ్రీ కృష్ణదేవరాయల యొక్క కాలం నుండి మన భాష ప్రాధాన్యత ఏమనేది మనందరికి తెలిసిన విషయం. ' ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ తేనె లొలికే తెలుగు భాష' అని అందరికి తెలిసిన విషయమే. ఇటువంటి భాషను ప్రాచీన భాష హోదాను కల్పించే విషయంలో ఇప్పటికే ఈ అసెంబ్లీలో తీర్మానం చేశాము. పెద్దలు సత్యనారాయణరావుగారు ఉన్నప్పుడు అఖిల పక్షం అప్పుడు ఢిల్లీకి వెళ్లి వచ్చింది. ఇంతవరకూ కేంద్ర ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోలేదు. అది దురదృష్టకరమైన విషయం. ఇక్కడ ముఖ్యంగా తెలుగు భాష గొప్పదనాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన

నందమూరి తారక రామారావుగారి ఆశయం కోసం ఈ భాషయొక్క గొప్పతనాన్ని మనం గుర్తించి ముందుకు తీసుకుపోయే విధంగా పోవడానికి ముఖ్యంగా దీని మీద తప్పకుండా తిరిగి అవసరమయితే ఒక తీర్మానం చేయవలసిన అవసరం ఉంది. ఆ రోజుల్లో కేంద్ర మంత్రిగా జయపాల్‌రెడ్డిగారు ఉన్నప్పుడు తమిళ భాషకు ప్రాచీన హోదాని కల్పించారు కానీ, మన ఆంధ్ర రాష్ట్ర మంత్రిగా ఉన్న వారు మన భాషను పట్టించుకోలేదు. ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌కి ప్రాముఖ్యతను సంతరించే విధంగా ప్రపంచ వ్యాప్తంగా మన తెలుగువారు 11 కోట్ల మంది అంతటా ఉన్నారు. తెలుగువారు లేని రాష్ట్రం లేదు. ప్రతీ రాష్ట్రంలో తెలుగువారి అవసరం, అవగాహన కొట్టివచ్చినట్లు కనబడుతోంది. ఈ రోజయినా ప్రభుత్వం దీనిని గుర్తించి తెలుగులో మాట్లాడకపోవడం కరెక్టు కాదు. దీని మీద తప్పకుండా చర్య తీసుకోవాలి. తెలుగు భాషకు ప్రాచీన హోదా కల్పించడం ద్వారా రు.100 కోట్లు ఈభాషా, సంస్కృతి నిలబెట్టడానికి దీనిలో ప్రాచీనతను కాపాడడానికి మూడు అవార్డ్స్, రెండు అంతర్జాతీయ అవార్డులు, ఒక జాతీయ అవార్డు ఇవ్వడానికి అవకాశం ఉంది. ఇటువంటి ముఖ్యమయిన అంశాన్ని ప్రభుత్వం నెగ్లెక్ట్ చేయడం సరయినది కాదు. తెలుగు భాషను కాపాడుకోవలసిన అవసరం ఉంది. మన సభలో తెలుగు భాషకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తించడం కోసం అందరం ఆ భాషను కాపాడుదామనే తప్పకుండా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడానికి తిరిగి తీర్మానం అవసరమయినా ఈరోజు ఏకగ్రీవంగా ప్రవేశపెట్టాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: తెలుగు భాష ప్రాముఖ్యతను గుర్తించడం జరిగింది. ఈ తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించాలని ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టడం జరుగుతోంది. గౌరవ సభ్యులు చెప్పినట్లు అసెంబ్లీలో, బయట ముందు మనందరం తెలుగు మాట్లాడితే, ఈ విషయాన్ని ఎలా గుర్తించాలో తెలుస్తుంది. మన పిల్లలను తెలుగు నేర్పించే ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని అందరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

## ప్రకటన

MR. SPEAKER: The cut motons on Demands for Grants on the Budget presented for the financial year 2007-2008 will be received upto 5 p.m., on 26th February, 2007. మొన్న అనౌన్స్ చేసినట్లు ఈ 'టీ ' విరామంలో మళ్లీ కంప్యూటర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ప్రారంభమవుతోంది. దయచేసి గౌరవ సభ్యులందరిని ఈ కార్యక్రమంలో పాల్గొనాలని మనవిచేస్తూ, మరొకసారి అనౌన్స్‌చేస్తున్నాను. The computer-training programme will be started during the tea break. Now, tea break for fifteen minutes.

(Then the House adjourned at 10.24 a.m., for fifteen minutes tea break)

(సభ టీ విరామానంతరం ఉ.10.53 ని.లకు తిరిగి సమావేశమైంది.
ప్యానల్ స్పీకర్ శ్రీ యు.పురుషోత్తమరెడ్డి గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## 2004-2008 సం.పు ఆదా య - వ్యయ పట్టిక (బడ్జెట్)పై - సాధారణ చర్చ (మొదటిరోజు)

ఛైర్మన్ :- దేవేందర్ గౌడ్ గారు మీరు మాట్లాడడానికి ఎంత సమయం తీసుకొంటారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- బడ్జెటు చాలా కీలకమైన అంశం.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, శాసనసభ్యులకు కంప్యూటర్ యూసేజీపై అవగాహన సదస్సుని కమిటి హాలో ఏర్పాటు చేశారు. నేను కూడా కంప్యూటర్‌లో ఎ,బి, సి, డి లు నేర్చుకొందామని లెర్నర్‌గా వెళ్లాను. ఈ గ్యాప్‌లోనే సభ సమావేశమయింది. అందుకని సభకు రావడంలో కొంత ఆలస్యం జరిగింది. మన్నించాలని కోరుతున్నాను.

ఛైర్మన్ :- బడ్జెటుపై చర్చకు కాంగ్రేస్ పార్టీకి 5 గంటలు, తెలుగుదేశం పార్టీకి రెండున్నర గంటలు, టి.ఆర్.ఎస్.కు ఒకటిన్నర గంటలు, సి.పి.ఎమ్. పార్టీకి 50ని.లు, సి.పి.ఐ. పార్టీకి 50 ని.లు, ఎ.ఐ.ఎమ్.ఐ.ఎమ్. పార్టీకి 40 ని.లు, బి.జె.పి. పార్టీకి 30ని.లు బి.ఎస్.పి. పార్టీకి 15ని.లు, ఎస్.పి. పార్టీకి 15 ని.లు ఇండిపెండెంట్స్‌కి 20 ని.ల చొప్పున కేటాయించాము. దేవేందర్ గౌడ్ గారూ మీరు ఎంత సమయం తీసుకొంటారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, ఎవరికీ ఇబ్బంది లేకుండా తక్కువ సమయాన్నే తీసుకొంటాను. గంటన్నర సమయం తీసుకొంటాను. పార్లమెంటరీ సాంప్రదాయం ప్రకారం, బడ్జెట్ ఇనీషియేటీవ్ చేసే సందర్భంలో ప్రధాన ప్రతిపక్షానికి ఇంత సమయమని ఫిక్స్ చేయడం భావ్యం కాదు. తమరు చెప్పినట్లే నేను సహకరిస్తాను. సాధ్యమైనంత త్వరగానే ముగిస్తాను.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇది నాల్గవ బడ్జెటు. దీన్ని గౌరవ ఆర్థిక మంత్రి గారు సభలో పెట్టారు. ఇంకా మిగిలింది ఒక బడ్జెట్ మాత్రమే. వచ్చేది ఎన్నికల సంవత్సరం. ఆకాశమే హద్దుగా ఎన్నికల సంవత్సరంలో పెట్టబోయే బడ్జెటు ఉంటుంది. వచ్చేది ఎన్నికల సంవత్సరం, చాలా మంది మిత్రులకు అయ్యో, అప్పుడే అయిపోయిందా సమయం అనిపించవచ్చు. ఈ బడ్జెటు నాల్గవది. ఈ బడ్జెటు, ఈ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను ప్రతిబింబించే విధంగా, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసే విధంగా, అభివృద్ధికి దోహద పడే విధంగా ఉండాల్సిన అవసరం ఉంది. కానీ వారు ప్రవేశపెట్టిన బడ్జెటులో ఇవేమీ కనిపించడం లేదు. గౌరవనీయులైన పెద్దలు రోశయ్య గారు, ఆర్థిక మంత్రిగా 12వ పర్యాయం బడ్జెటును ప్రవేశపెట్టారని నేను పత్రికల్లో చూశాను. నాకు తెలిసినంతవరకు, బహుశా రాష్ట్ర మరియు దేశ చరిత్రలో ఇన్ని పర్యాయాలు బడ్జెటుని ప్రవేశపెట్టిన వారు ఎవరూ లేరని నేను అనుకొంటున్నాను. వీరి రికార్డుని ఎవరూ బ్రద్దల కొట్టలేరేమో. అపారమైన అనుభవం కలిగిన రోశయ్య గారంటే నాకు గౌరవం ఉంది. ఎంతో అనుభవశాలి బడ్జెటు ప్రవేశపెడుతూ, అనేక విషయాలు ప్రస్తావించారు. వీరికి ఎంత అనుభవం ఉందంటే, వారు ఇటువైపు ప్రతిపక్షంలో ఉండి బడ్జెటుపై ఎంతో గట్టిగా విమర్శించి, అటువైపు (పాలకపక్షం)కి వెళ్లి బలపరుస్తూ ఎంతో గట్టిగా సమర్థించగలరు. ఇటు వైపు ఉన్నప్పుడు, అంతే గట్టిగా విమర్శించే చాకచక్యం, నైపుణ్యం తెలివితేటలు కలిగి ఉన్న పెద్ద మనిషి ఆయన. ఎవరు ముఖ్యమంత్రిగా ఉన్నా ఆయననే ఆర్థికమంత్రిగా, లెజిస్లేటివ్ అఫైర్స్ మంత్రిగా పెట్టుకోవడం జరుగుతోంది. ప్రభుత్వాలు ఏది చెపితే, ఆనాడు ఉన్న నాయకులు ఏది చెపితే, దానికి అనుగుణంగా నడుచుకొని, ఆ విధంగా నడిపించడంలో ఎంతో అనుభవం కలిగి ఉన్నారు. ఆ విధంగా నడిపించుకొంటూనే వస్తున్నారు. నేను ఆయనతో సంభాషించినప్పుడు, రెండు మూడు సందర్భాలో ఆయనతో రిక్వెస్ట్ చేశాను. ఈ ప్రభుత్వంలో 'అంతో ఇంతో అనుభవం ఉన్న వ్యక్తులు, చాలా విషయాలు తెలిసిన వ్యక్తి, మీరు కాబట్టి, వాస్తవాలు మీరైనా మాట్లాడతారా అన్నాను. ఆర్థిక మంత్రి గా మీకు వస్తున్న నిధులు ఎలా ఖర్చు చేయాలో తప్పకుండా రెవ్యూ చేయాలి. ఈనాడు బడ్జెటుకి శ్యాంక్టిటీ లేకుండా పోతోంది. ఆర్థిక మంత్రి పూర్తిగా అకౌంటెంట్ గా మారిపోయారు. బ్యాంకులో అకౌంటెంట్ ఏమి చేస్తారంటే, ఎంత వచ్చింది, ఎవరి నుండి వచ్చింది, అన్న వివరాలు కరెక్టుగా ఆ పద్దు క్రింద ఎంట్రీ చేస్తారే తప్ప మిగిలిన విషయాలకు వెళ్లరు. But you are the Finance Minister of the State. You are not just Accountant. మీరు అకౌంటెంట్ లాగానే పనిచేస్తానంటే కుదరదు. వచ్చిన నిధులు ఎట్లా ఖర్చౌతున్నాయి. సక్రమంగా ఖర్చు అవుతున్నాయా, లేదా, ఖర్చు కాకపోతే ఎటువంటి చర్యలు తీసుకోవాలి వంటి విషయాలను కూడా మీరే చూసుకోవాల్సిన బాధ్యత ఉంది.

ఉ.11.00

నేను అనేక సందర్భాలలో సాగునీటి రంగంలో జరుగుతున్న అక్రమాల గురించి వారి దృష్టికి తీసుకు వెళ్లాను. ఇక్కడ ఇష్టానుసారంగా జరుగుతున్న అవినీతి కార్యక్రమాలు, అక్రమ కార్యక్రమాలు తీసుకు వెళ్లి , మీరు వీటన్నిటినీ రివ్యూ చేయండి అన్నాను. మీరు మీకున్న అనుభవంతో వాటిని రివ్యూ చేసి కంట్రోలు చేయాలని అనేక సందర్భాలలో వారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. అందుకు వారు తనకు అసలు టెండర్లు అంటే ఏమిటో తెలియదు, ఆ ఇరిగేషన్ సంగతి అంటే ఏమిటో తెలియదు అని నిర్మొహమాటంగా చెబుతున్నారు. ఇది పూర్తిగా వారి బాధ్యతా రాహిత్యం, ఇర్రెస్పాన్సిబిలిటీ అని స్పష్టంగా తెలుస్తున్నది. నాకు వారి మీద ఉన్న గౌరవంతో కూడా నేను వారికి ఈ విషయాన్ని చెప్ప దలచుకున్నాను. You are not acting as a responsible Finance Minister of the State. చాలా డబ్బు వాస్తవంగా దుర్వినియోగం అవుతున్నది. పెట్టుబడుల గురించి నేను తర్వాత వస్తాను. దుర్వినియోగం అవుతున్న డబ్బు విషయంలో

చూస్తే , మీరు సక్రమంగా దానిని నడిపించడంలో ఫెయిల్ అవుతున్నారని ఈ సందర్భంలో చెప్పదలచుకున్నాను.

ఇది ఎలా ఉందంటే, బట్టలు కుట్టుకోవడానికి మన వద్ద ఉన్న బట్టను ఇస్తే అది కొంచెం ఎక్కువ తక్కువ అయినా సరే, మన మేలు కోరే మిత్రులు ఏదో విధంగా మనం అడిగిన దానిని తయారు చేస్తారు. ఆ విధంగా మీరు ఏదో విధంగా తక్కువ ఉన్న దానిని అందులో ఉన్న లోటు కనిపించకుండా, మీకున్న నైపుణ్యంతో ఏదో రకంగా ఫిటాప్ చేస్తున్నారు. చాలా మంది అన్నట్లుగా అక్కడ ఒక సేటు ఉండి, దర్జీని " క్యా దర్జీకా జీనా జిందగీ భర్ సీనా హై " అని చెప్పారు. ఆ విధంగా జీవితాంతం అతడు కుడుతూనే ఉండాలి. అలా కుడుతూ ఉంటేనే గానీ అతని జీవితం గడవదు. ఆ విధంగా మీరు బడ్జెటును ఊరికే ప్రవేశ పెట్టడం జరిగింది తప్ప మరొకటి కాదు. అందులో ఇచ్చిన నిధులు సరైన దశలో కేటాయించ వలసిన బాధ్యత కూడా మీ మీద ఉంది. అలాగే కేటాయించిన నిధులు సక్రమమైన మార్గంలో ఖర్చు అవుతున్నయా లేదా అన్న విషయాలు చూసుకో వలసిన బాధ్యత ఉంది. ఈ రెండు బాధ్యతలూ వారు నిర్వహించడంలో సరిగా నిర్వహించలేదని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఈ సారి ఆర్థిక మంత్రి గారు ఒక విషయం చెప్పారు. " నాకు అమర్త సేన్ ఆదర్శం " అన్నారు. ఆయన చెప్పిన మాటలను నేను ఆదర్శంగా తీసుకుని బడ్జెటును ప్రవేశపెడుతున్నానని చెప్పారు. నాకు చాలా సంతోషం వేసింది. ఎందుకంటే he is a Nobel Prize Awardee. చాలా బ్రహ్మాండమైన ఎకానమిస్ట్, ఆయన వ్రాసిన పుస్తకాలు 2-3 నేను చదివాను. అవి చాలా ఎక్స్‌లెంట్ బుక్స్. ఈ మధ్య కాలంలో, భారత దేశ ఆర్థిక పరిస్థితులను , ఈ ప్రపంచీకరణ జరుగుతున్న పరిస్థితులలో మన ఆర్థిక వ్యవస్థలో స్పష్టంగా ఆర్థిక వ్యవస్థలో ఉన్న లోటుపాట్లను, సమాజంలోని లోటుపాట్లను స్పష్టంగా అవగాహన చేసుకుని వాటికి పరిష్కార మార్గాలు ఏ విధంగా ఉండాలో కూడా సూచించిన అటువంటి ఆర్థిక శాస్త్ర వేత్త అమృత సేన్ గారు. అయితే, వారిని కోట్ చేస్తూ వీరు ఇక్కడ మన బడ్జెటు ప్రసంగంలో బడ్జెటును ప్రవేశపెట్టారు. కానీ బడ్జెటు ప్రిపేర్ చేసిన వ్యక్తి బడ్జెట్ స్పీచ్ తయారు చేసిన వ్యక్తి ఇద్దరూ డిఫెరెంట్ పర్సనాలటీస్ అన్నది స్పష్టంగా అర్థం అవుతున్నది. దీనిని ఇక్కడ కోట్ చేసింది, బడ్జెట్ స్పీచ్ కోసం కోట్ చేశారు తప్ప మరొకటి కాదు. అందుకోసం అక్కడ అమృత్ సేన్ వచ్చారు గాని బడ్జెట్ స్పీచ్ ప్రిపరేషన్‌లో పూర్తిగా కాంగ్రెసు పార్టీ రాజశేఖర రెడ్డి గారి యొక్క విధానంగా కనపడుతున్నది తప్ప నాకు అమృత్ సేన్ చేసిన, చెప్పిన విధానం గురించి ఒక్క కాగితం కూడా ఇందులో కనిపించడం లేదు. వారు బడ్జెట్ స్పీచ్‌లో అమృత్ సేన్ గారి పేరు ఊరికే కోట్ చేయడానికి మాత్రమే ఉపయోగించుకుంటున్నారు తప్ప , ఎక్కడా కూడా ఆయన చెప్పిన విషయాలను ఎక్కడా అమలు చేయలేదు అని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. ఆర్థిక మంత్రి గారు సేన్ గారు రాసిన బుక్స్‌ను అసలు చదివారో లేదో, బడ్జెటు లో ఎవరో ఇచ్చిన కొటేషనును వారు చెప్పి ఉండవచ్చు పూర్తిగా చదివారో లేదో కూడా తెలియదు. You may please go through the Sen's Book. ఇప్పుడైనా మీరు చదవండి. ఉన్న వాస్తవ పరిస్థితులను వారు ఎంత చక్కగా వివరించారో తెలుస్తుంది.

నేను ఈ మధ్య కాలంలో చదివినటువంటి విషయాలను వారి దృష్టికి తెస్తున్నాను. On Economic Ethics ఆయన చెప్పిన మాటలు, అదే విధంగా మనకు ఉన్నటువంటి poverty and famine ఆయన చెప్పిన అభిప్రాయాలు మీరు ఒకసారి చూడండి. Even his latest book "Argumentative Indian" one of the best Books - అందులో ఆయన స్పష్టంగా ఇచెప్పారు. ఆ విషయాలలో పేదరిక నిర్మూలన ఎలా

జరగాలి? ఈ దేశంలో అభివృద్ధి ఏ వైపు పోతున్నది? ఏ విధంగా పేదవాడికి, ధనవంతుడికి మధ్య అంతరాలు పెరుగుతున్నాయి? ఈ విధమైన ఆర్థిక వ్యవస్థను ఈ రోజు ప్రభుత్వాలు ఎలా నడిపిస్తున్నాయి? అల్టిమేట్‌గా సమాజాన్ని ఏ వైపు తీసుకుపోతున్నారు అనే విషయాలు ఈ పుస్తకంలో ఉన్నాయి. 100 పేజీల పుస్తకం ఇది. దీనిని ఒకసారి చదవండి. చదివితే బాగుంటుంది. ఏదైనా ఒక కొటేషన్ ఇచ్చినప్పుడు సందర్భోచితంగా, కాలానుగుణంగా అది ఉండాలి. ఇక్కడ ఇది ఏ మాత్రం సందర్భోచితంగానూ, కాలానుగుణంగానూ లేవు. మీరు సమయాన్ని బట్టి ఏదోరకమైన బడ్జెటు ప్రవేశపెట్టారు. సేన్ గారి పేరును కోట్ చేసారు. గొప్ప బడ్జెటుగా చూపుకోవడానికి అతని పేరును కోట్ చేసుకున్నారు, వాడుకున్నారు తప్ప ఆయన యొక్క స్ఫూర్తి, ఆలోచనా విధానం మీ బడ్జెటులో ఎక్కడా కనిపించడం లేదన్న వాస్తవాన్ని మీరు గ్రహించాలని నేను తెలియజేస్తున్నాను.

అదే విధంగా రంగ రాజన్ ఒక విషయం చెప్పారు. గ్రోత్ గురించి చాలా విషయాలు మాట్లాడుతున్నారు. ఎందుకంటే growth by itself would not be an answer to the eradication of poverty. You have to remember this for sustainable growth. A sustainable development is required. మీకు అసలు ఎంత గ్రోత్ రేట్ ఉంది? మనకు 8 శాతం, 9 శాతం గ్రోట్ రేట్ ఉందని, పేదరికాన్ని ఈ దేశంలో లేకుండా తొలగించామని చెప్పుకోవడం కాదు . వచ్చినటువంటి ఆదాయం ఏ విధంగా ఉపయోగిస్తున్నారు? అది అసలు పేద ప్రజలకు పోతున్నదా లేదా అన్న మౌలిక విషయాలలోకి మీరు లోతుగా వెళ్లకుండా, వస్తున్న డబ్బు ఎలా వస్తున్నది? ఏ విధంగా వస్తున్నది? వాటిని మీరు ఒకసారి చూస్తే , you have just an idea. మీరు ఒకసారి గత 5 సంవత్సరాలలో బడ్జెటు చూస్తే అది 4 రెట్లు పెరిగి పోయింది within a short span. 1990 , 1995 సంవత్సరాల ముందరి బడ్జెటును చూసినట్లైతే ఈ విధమైన గ్రోత్ లేదు. ఈ రోజు ఈ విధంగా పెట్టుబడులు, రెవిన్యూలు చాలా పెరిగాయి. ఇది ఏదో ఒక మన రాష్ట్రం లోనే పెరిగింది, మన రాష్ట్రంలో ఘనంగా మనం సాధించుకున్నది కాదు. మా రోశయ్య గారు రాత్రీ పగలూ చాలా కష్టపడి తెచ్చినటువంటి బడ్జెట్ యొక్క రెవిన్యూలు కావు. ఇది కంటిన్యూస్ గా జరిగిన ఎఫర్ట్స్ మూలంగా రిఫార్మ్స్ అనేక రకాలుగా తీసుకోవడం మూలంగా వచ్చిన ఫలితాలు.

ఈ రోజు దేశమంతా చాలా రాష్ట్రాలలో బ్రహ్మాండంగా వనరులు పెరిగాయి. కేంద్ర ప్రభుత్వంలో వనరులు పెరిగాయి. ఆ విధంగా వనరులు పెరిగిన తర్వాత వస్తున్నటువంటి వనరులను ఏ విధంగా ఉపయోగించుకోవాలన్న దాని గురించి మీరు వివరించాలి. మీరు ఆ విధంగా చేయలేదని ఈ సందర్భంలో నేను తెలియజేస్తున్నాను. ఈ రోజు ప్రణాళికలు ఏ విధంగా తయారయ్యాయంటే ప్రభుత్వం వద్ద పెట్టుబడులు , అదే విధంగా పెత్తందారీ వ్యవహారంలో డబ్బు ఉన్న వాడికి ఏ విధంగా అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి మీరు పని చేస్తున్నారు తప్ప, ప్రజల అవసరాలకు తగ్గట్లు మీ బడ్జెటు ప్రపోజల్స్ లేవు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మీ బడ్జెటు కేటాయింపులు జరుగలేదు. ప్రజల అవసరాలు ఏమిటి? అసలు ఎవరికోసం పని చేస్తున్నారు? ఈ ప్రభుత్వం యొక్క బాధ్యత ఏమిటి? రాష్ట్ర ప్రభుత్వం తమ బాధ్యత ఏ విధంగా నిర్వహించాలి? అసలు ఆ బాధ్యత మీకు ఉందా? నిర్వహణ ఉందా? అవన్నీ యాక్షన్‌లో ఉన్నాయా లేవా అన్న ఒక ఆలోచన మీరు చేయాలని నేను తెలియ జేస్తున్నాను.

నా వద్ద ఈ బుక్స్ చాలా ఉన్నాయి. ఆ విధంగా బుక్స్ కలెక్టుచేయడం నాకు ఉన్న అలవాటు. అందుచేత నేను చాలా చదివాను. నా గుడ్ ఫ్రెండ్ బాలయోగి గారు ఒక సారి భారత రాజ్యాంగాన్ని

కాన్స్టిట్యూషన్ ప్రతిని నాకు బహుమతిగా ఇచ్చారు. ఆయన లోక్‌సభ స్పీకరుగా ఉన్నప్పుడు నాకు ప్రెజెంట్ చేశారు. బ్యూటిఫుల్ దానిని నేను ఒకసారి తిరగేస్తూ ఉంటే, ఫస్ట్ పేజ్ లో స్పష్టమైనటువంటి రాజ్యాంగంలో స్పష్టమైన పదాలు మన ప్రియాంబుల్‌లో "We, the People of India" అని చెప్పి మనకు స్వార్వభౌమాధికారమైన భారతీయులం ఈ రాజ్యాంగాన్ని మనకు మనమే రాసుకున్నాము. అందులో స్పష్టంగా ఆ విషయం మెన్షన్ చేయడం జరిగింది. Justice - social, economic and political justice పరంగా ప్రభుత్వాలు ఉండాలనే దానిపై, ఎకనమిక్, సోషియల్, పొలిటికల్‌గా అందరికీ న్యాయం అయ్యే విధంగా ఎప్పుడూ కూడా ఈ వనరులను కేంద్రీకృతం కాకుండా చూసుకోవాలి. పెట్టుబడిదారీ విధానాన్ని పెంచి పోషించే విధంగా అది ఉండ కూడదు.

CHAIRMAN: It is a great privilege for me to inform the House that Mrs. Sumitra Singh, the Hon'ble Speaker of Rajasthan Legislative Assembly is witnessing our proceedings.

ఉ.11.10

SRI T. DEVENDER GOUD: We all welcome you. It is really a privilege for all of us to be here. ఒకసారి డైరక్టివ్ ప్రిన్సిపల్ ఆఫ్ స్టేట్ పాలసీ ఒకసారి చూడండి చాలా స్పష్టంగా రాజ్యాంగంలోపల క్లియర్‌కట్‌గా చెప్పింది. "The citizen, man and woman equally have the right to eke out livelihood that the ownership and control of material resources of the community are so distributed as based to observe the common good that the pattern of the economic system does not result in the concentration of wealth and means of production to the common detriment." ఈ విధంగా మనయొక్క డైరక్టివ్ ప్రిన్సిపలలో రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ఇక్కడకు వచ్చినటువంటి వ్యక్తిలము. నిజంగా ఆ యొక్క స్ఫూర్తి ప్రకారంగా మనం ఇక్కడ పనిచేస్తున్నామా. ఆర్టికల్ 202 ప్రకారంగా ప్రతియొక్క ఫైనాన్సు మినిష్టర్‌గారు ఈ హౌస్‌కి ఫైనాన్షియర్ స్టేట్‌మెంటు ఒకటి ఇవ్వాలి. వారు ఆ విధంగా మన ముందు పెట్టినారు ఆమోదం తెల్పుమని చెబుతున్నారు. 81 వేల కోట్ల రూపాయలు బడ్జెటు మీ ముందు పెట్టినాను రాష్ట్ర ఆదాయ వనరులు ఈ విధంగా ఉన్నాయి. ఆ యొక్క వనరులను ఖర్చు పెట్టడానికి అనుమతి ఇవ్వమని వారు బడ్జెటు ప్రవేశ పెట్టినారు. ఈ యొక్క శాసనసభలో ఉన్న మనం ఆమోదం తెల్పకుండా ఒక్క రూపాయి కూడా వారు ఖర్చు పెట్టడానికి వీలువుండదు. ఆ విధంగా మనం ఆమోదించాల్సిన అవసరం వున్నది. అయితే ఆమోదం తెలిపేముందు నేను ఇంతకుముందు చదివినట్లుగా మొత్తం సోషల్, ఎనమిక్ జస్టీస్ పెరిగే విధంగా ఎక్కడ కూడా పూర్తిగా సంపాదన అంతా ఏ కొద్దిమంది చేతుల్లో కాకుండా సంపద అందరికి చెందే విధంగా మీరు ఉండాలని చెప్పి ప్రొడక్టివ్ ప్రిన్సిపుల్సులో రాజ్యాంగం చెప్పిన తరువాత ఆ విధమైన పద్ధతులల్లో మీయొక్క బడ్జెట్ ప్రపోజల్సు కానియండీ, వనరులు కానియండి, వనరులు చాలా కీలకమైనవి ఈ వనరులను ఏ పద్ధతులలో వాడాలి రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా వాడాల్సింది కాని ఏ విధంగా వాడుతున్నారని అనేది నిజంగా మీరు, ఉన్న సంపదను అందరికి చెందే విధంగా మీరు తీసుకొని వెళతారు మనం ఒకసారి ఆలోచన చేయాలి. ఈ మధ్యకాలంలో నేను ఒకసారి ఆర్టికల్ చూశాను నేషనల్ శాంపుల్ సర్వే ప్రకారం దేశంలో , 5 శాతం ప్రజల ఆదాయం యావరేజి 10 రూపాయల కంటే తక్కువగా వున్నది. అంటే మన రాష్ట్రంలో మొన్న సెన్‌సెస్ ప్రకారంగా దేశ జనాభా పెరిగింది. ప్రొపోర్షనేట్ దానికి చూసుకుంటే 8 కోట్ల 20 లక్షల వరకు జనాభా ఉన్నట్టు ఒక అంచనా. ఆల్‌మోస్టు 85 నుంచి 90 లక్షల ప్రజలకు 10 రూపాయలు కూడా ఆదాయంలేని ప్రజానీకం, వాళ్ల కుంటుంబాలు ఏవిధంగా ఉన్నాయి. వాళ్లని ఏవిధంగా ఆదులోవాలి, వాళ్లకి కావలసినటువంటి ఆదాయ వన

రులను పెంచే మార్గాలు ఏమిటి, వీటిపైన మీరు ఏమన్నా దృష్టి పెట్టినారా? ఈ యొక్క బడ్జెటులో అవి ఏమన్నా ప్రతిబింబిస్తున్నాయా అంటే  నాకు అవి మాత్రం ఎక్కడ కనిపించలేదు. మీరు పెట్టిన పద్దులే ఒకసారి చూసినట్లయితే స్పష్టంగా అందులోఅర్థం అవుతుంది.

బడ్జెటు స్వరూపం అంత ఒకసారి చూసినట్లైతే 81,21,61 లక్షల రూపాయలు మొత్తం బడ్జెట్ కావాలని పెట్టినారు. సైజ్ చూస్తే చాలా ఆశ్చర్యం వేస్తుంది. బ్రహ్మాండమైనటువంటి సైజ్ పెంచారు రమారమీ 20 వేల కోట్లరూపాయలు పెంచారు. ఈ సంవత్సరం అదనంగా మాకు resources వస్తున్నాయి ఆ విధంగా మేము బడ్జెటులో కేటాయింపులు పెంచుతున్నామని  చెప్పారు. వార్షిక ప్రణాళిక 30 వేల కోట్ల రూపాయలకు తీసుకొని వెళ్లారు.  గతంలో కంటే రమారమీ 52 నుంచి 55శాతం  వరకు ఎక్స్ట్రా ఈ సంవత్సరం వార్షిక ప్రణాళిక కూడా పొందుపర్చడం చూడడానికి ఇవి అన్ని కూడా బ్రహ్మాండంగా కనపడుతున్నాయి. ఈ రోజు రాష్ట్రం ప్రగతిపదంలో నడుస్తుందా? నిజంగా ఇన్ని వనరులను ఏ విధంగా సమీకరించుకున్నారు అనేటటువంటిది ఒకసారి పోయినట్లయితే లోతుగా చూస్తే దాంట్లో స్పష్టంగా అర్థం అవుతుంది.  ఇందులో ఎక్కడ నుంచి వచ్చినాయి ఈ వనరుల సమీకరణ ఏమి చేస్తున్నారు. ఒకసారి మనం ఆలోచన చేస్తే,  మేము ఉన్న ఆస్థులను అమ్మి వనరులను సమీకరిస్తామని అంటున్నారు. విపరీతమైన అప్పులు తీసుకొచ్చి వనరుల సమీకరణలో చూపెట్టారు.  ఇవి అన్ని కూడా  బడ్జెట్ సైజ్ పెంచడానికి తప్ప వాస్తవికంగా ఇవి ఏదో వస్తాయని చెప్పి వారికి తెలుసు విషయం . నిన్న ఇచ్చిన ఇంటర్వ్యూలో ఫైనాన్సు సెక్రటరీ చెప్పారు. మాకు బడ్జెట్ సైజ్ పెంచాలంటే ల్యాండ్ సేల్సు పెట్టాలి అది మేము చూపించినాము ఆ పద్ధతిలో ఆయన చెప్పారు.   ఆ విషయం నేను ఈ రోజు ఉదయం పత్రికల్లో చూశాను.  ఆ విధంగా ఉన్న అవాస్తవాలు అన్ని ఇందులో పొందుపర్చి బడ్జెట్ సైజ్ పెంచడానికి మీరు ప్రయత్నం చేశారు తప్ప వాస్తవంగా ఇందులో మాత్రం ఏమి లేదు.  మీ ప్రభుత్వం వచ్చిన తరువాత మీరు చెప్పిన దానికి ఖర్చు పెట్టే దానికి 15 శాతం డిఫరెన్సు వుంటుంది.  ప్రతిసారి 15 శాతం యావరేజిగా ఎక్సిపెండిచర్ మీరు చెప్పిన దానికి డిఫరెన్షియేషన్ ఉంటున్నది చెప్పి ఈసారి మాత్రం ఇంకా ఎక్కువ ఉంటుందని చెప్పి మీకు తెలియచేస్తున్నాను. మనం ఒకసారి చూస్తే ఆదాయ వనరులను  మనకు చాలా పెరుగుతూ వచ్చాయి. వ్యాట్ ఇంటరడక్షన్ తరువాత 16,839 కోట్ల రూపాయలు వచ్చింది.  ఈ సంవత్సరం మీరు 20 వేల కోట్ల రూపాయలుపైన ప్రొజక్షన్సు పెడుతున్నారు.  అంబార్కీ ఆదాయం వచ్చేసి 4,125 కోట్ల రూపాయలు ఈ సంవత్సరం 700 కోట్ల రూపాయల ఆదాయం అంబార్కీ పైన  ఈ సారి రోశయ్యగారు ఎక్సెపెక్టు చేస్తున్నారు.ఎన్నికల ముందు లోకసత్తా వాళ్లు ఒకసారి డిబేట్ పెట్టారు. కాంగ్రేస్ పార్టీ తరుపున రోశయ్యగారు  వచ్చారు, టిడిపి తరుపున  నేను వెళ్లాను. లోక్సత్తా డిబేట్ లోపల మీరు ఏమి చేస్తున్నారు అంటే, వారు ప్రభుత్వంపైన విమర్శ చేస్తూ ఆ రోజు మమ్ములను అన్నారు. పుట్టగానే మీరు అసలు మీరు తల్లిపాలుకంటే ముందు  మీరు ఉగ్గుపాలతోబాటు  బ్రాందీ త్రాగిస్తున్నారు. అప్పటికి మా ఆదాయం 1800 కోట్ల రూపాయలు, ఆ విధంగా రెండువేల కోట్ల రూపాయలు  ఆదాయం  తెచ్చుకోడానికి ఊరుఊరికి మీరు షాపులు పెట్టినారు మనిషిమనిషికి మీరు త్రాగిస్తున్నారు. నాకు మాత్రం మా తల్లి  మొత్తం ఆముదం మాత్రము  త్రాగించింది మీరు అందరికి సారాయి తాగిస్తున్నారని చెప్పారు.  నేను అదే రోజున చెప్పాను, రోశయ్యగారు  చిన్ననాటి నుంచి మీరు ఎవరికి చిక్కడంలేదనే విషయం నాకు ఇప్పుడు తెలుసు.  ఆముదం త్రాగడం  మీకు అలవాటు అయిపోయి  వంటికి ఆముదం పట్టుకున్నట్లు ఉన్నారు,  ఎక్కడ చిక్కడు వారు,  ఇట్లా పట్టుకుంటే జారిపోతారు.  వీరు  మసిపూసి మారేడికాయ చేసి మనకు ఒక విచిత్ర ప్రపంచాన్ని  చూపించడంలో దిట్ట తప్ప వాస్తవాలు మాత్రం, వారికి అనుకూలమైన పరిస్థితులలో వారు మాట్లాడుతారు తప్ప వాస్తవాలు  ఎన్నడూ కూడా

చెప్పలేదు. ఆయన ఎదో తాపించి 4200 కోట్ల రూపాయాలు ఆదాయన్ని సంపాదించాలని ఆలోచన చేస్తున్నారో సభకు చెప్పాలి, మీకు తెలియచేస్తున్నాను.

రోశయ్యగారు ఓన్లీ ఆన్ ఎక్స్‌సైజ్ 4125 కోట్ల రూపాయలు ఎక్స్‌పెక్టు చేస్తున్నారు. ఒక సంవత్సరం 700 కోట్ల రూపాయలు ఆదాయం ఎక్స్‌సైజ్ మీద సంపాదిస్తామని చెప్పి బడ్జెట్‌లో వాళ్లు సెలవు ఇచ్చినారు. అంటే ఎన్ని షాపులు పెట్టదల్చుకున్నారు, ఎన్ని బెల్టు షాపులు ఇస్తున్నారు? మీ ప్రభుత్వం వచ్చిన తరువాత పౌరసరఫరాల విభాగం పూర్తిగా కుప్పకూలిపోయింది. సారాయి మాత్రం బ్రహ్మాండంగా సరఫరాచేసి 4100 కోట్ల రూపాయల ఆదాయాన్ని పెంచుకోడానికి బ్రహ్మాండమైన ప్రపోజల్సు పెట్టినారు. రిజిస్ట్రేషన్ ఫీజుల మీద 3750 కోట్ల రూపాయలు ఈ నాడు ఎక్స్‌పెక్టు చేస్తున్నారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ వ్యాల్సు అన్నీ పెరిగిపోయాయి. సామాన్య ప్రజలకు కనీసం ఉండడానికి ఇల్లు లేని పరిస్థితులలో ఈ నాడు వస్తుంది. ఇందులో రిజిస్ట్రేషన్ వాల్యుస్ అన్ని కూడా పెంచడానికి ఇందులో ప్రపోజల్సు పెట్టినారు. 1987-88లో ఒకసారి రెవెన్యూ మినిస్టర్‌గా రెవ్యూ చేస్తాపుంటే ఆ రోజు 300 కోట్ల రూపాయల నుంచి 400 కోట్ల రూపాయలకు పెంచమంటే డిపార్టుమెంటు గొడవపెట్టారు. ఒకేసారి 25 శాతం పెంపుదల ఎక్కడ నుంచి పెంచమంటారు ఇది సాధ్యం కాకపోవచ్చు అని వాదిస్తూ వచ్చారు. స్లోగా దానిని 1999 నాటికి 300 కోట్ల రూపాయల నుంచి 600 కోట్ల రూపాయలు తెచ్చేసరికి తలప్రాణం తోకకు వచ్చింది. ఎంతో పగడ్బందీగా కంప్యూటరైజ్ చేసి సిస్టమేటిక్‌గా అన్ని చేసిన తరువాత కూడా ఆ రోజు పెరగలేకపోయింది.

ఉ.11.20

అధ్యక్షా, రిజిస్ట్రేషన్ వేల్యూస్ పెంచటంద్వారా ఈ సంవత్సరం రూ.3,750 కోట్లు ఆదాయం పెంచుకోవటానికి బడ్జెట్‌లో ప్రపోజల్స్ పెట్టారు. వారికి పూర్తి కాన్ఫిడెన్స్ ఉన్నది. ప్రభుత్వం ఈనాడు సంక్షేమాన్ని పది లిపెట్టి వ్యాపార ప్రభుత్వంగా తయారైనది. It has total become a business oriented real estate company. ఆవిధంగా ఈనాడు ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రభుత్వమే ఆక్షన్స్‌పెట్టి ధరలను పెద్దయెత్తున పెంచటం, పెరిగిన ధరల మూలంగా రిజిస్ట్రేషన్స్ రూపంలో ఎక్కువగా వసూలుచేయటానికి ప్రయత్నం చేస్తున్నారంటే ప్రభుత్వమే వ్యాపారసంస్థగా మారింది. ప్రజలకు ఎక్కడకు వెళ్లాలి, ఎవరికి చెప్పుకోవాలి? ఆవిధంగా ప్రభుత్వాన్ని వ్యాపారసంస్థగా మీరు మార్చారు. హైదరాబాద్ సరౌండింగ్స్ మాత్రమే కాదు. వైజాగ్, కాకినాడ, తిరుపతి ఎటు చూసిన ఎక్కడో ఒకచోట ప్రాజెక్ట్ వస్తుందని ప్రకటన చేయటం, వెంటనే ప్రజలంతా పరిగెత్తుకు వెళ్లటం, అక్కడ రేట్లు పెంచటం జరుగుతోంది. రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ కనిపెట్టిన క్రొత్త టెక్నిక్ ఏమంటే లక్ష రూపాయలది పది లక్షలకు పెరిగిందని వేల్యూస్ పెంచుతున్నారు. ల్యాండ్ వేల్యూస్ పెంచటంతో ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్ డ్యూటీస్ అన్నీ పెంచుకోవటానికి ప్రయత్నాలు ఏవైతే చేస్తున్నారో ఆ ప్రయత్నాలద్వారా రూ.3,750 కోట్లు కేవలం రిజిస్ట్రేషన్స్‌ద్వారా సంపాదించుకోవటానికి ఈనాడు ఇందులో పెట్టటం జరిగింది. వాహనాలమీద కూడా ఈసారి రూ.1893 కోట్లు ఆదాయం వస్తుందని చెబుతున్నారు. బడ్జెట్‌లో మీరు హైసైడెడ్‌గా చూపిస్తున్న ఫిగర్స్‌కాక వాస్తవాలు చూడాలి. మీరు ఎంతవరకు సమీకరించగలుగుతారు, నిధుల సమీకరణ జరుగుతుందా, సాధ్యమౌతుందా అనే విషయాలు మంత్రిగారు చెప్పాలి.

ఫైనాన్స్ మినిస్టర్‌గారు ఒక గొప్ప విషయం చెబుతారు. వారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వేస్ అండ్ మీన్స్ కోసం ఒక్కసారి కూడా ఆర్.బి.ఐ. వద్దకు పోలేదని, గత ప్రభుత్వం తీసుకునేదని చెబుతూ ఉంటారు. ఆర్.బి.ఐ.యొక్క స్టేట్ ఫైనాన్సెస్ స్టడీ ఆన్ బడ్జెట్, 2006-07 అనే పుస్తకం నేను నిన్న చూశాను. ఇంత

గొప్ప విషయం మన రాష్ట్రం ఒక్కటే చేస్తోంది మిగతా వారు నార్మల్‌గా చేస్తున్నారంటున్నారు. ఇళ్ల నడపటంలో కూడా మన ఇంట్లో ఉండేవారు బ్రహ్మాండంగా ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ చేస్తారు. ఒక రాష్ట్రాన్నిగాని, ఒక కుటుంబంగాని నడిపేప్పుడు సాధారణంగా చేతి బదుళ్లు తెచ్చుకుంటారు. కొన్ని కుటుంబాలలో పిల్లలను చదివించుకోవటానికో, వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకోవటానికి కొన్ని ఖర్చుల నిమిత్తం చేతిబదుళ్లు తెచ్చుకుంటారు. ఇంకొక కుటుంబం ఉంటుంది, ఉన్న డబ్బులను దాచిపెట్టుకుని, ఏమాత్రం ఖర్చుపెట్టకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి సాధించాలనుకుంటారు. అటువంటివారు కోరికలు, ఆశలు, కలలు కనటమే ఉంటుంది తప్ప ఖర్చు పెట్టటం ఉండదు కాబట్టి సహజంగానే అక్కడ ఖర్చు ఉండదు. దేశం మొత్తంలో చూస్తే వేస్ అండ్ మీన్స్ క్రింద కేవలం రెండు రాష్ట్రాలు, నాగాలాండ్, కేరళ తప్ప మరే రాష్ట్రాలు వేస్ అండ్ మీన్స్ క్రింద తెచ్చుకోవటంలేదు. అంతోఇంతో వనరులు కొంతవరకు ఇంప్రూవ్ అయ్యాయి. అన్ని రాష్ట్రాలలో అయ్యాయి, ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇంప్రూవ్ అయ్యాయి. దాంట్లో మీ చాకచక్యం, గొప్పతనం ఏదో ఉందని మీరు చెప్పుకోవటానికి పనికివస్తుందేమోగాని వాస్తవానికి, ఆర్.బి.ఐ. రిపోర్ట్ ప్రకారంగా రెండు రాష్ట్రాల మినహా వేరెవ్వరూ ఈ వేస్ అండ్ మీన్స్‌కు పోలేదనే వాస్తవం మీరు తెలుసుకోవాలని మనవిచేస్తున్నాను.

2005లో ఎఫ్.ఆర్.బి.ఎమ్. పెట్టారు. ద్రవ్య బడ్జెట్ బాధ్యతాయుత నిర్వహణను మీరు ఏదైతే పెట్టారో దాని ప్రకారం మూడు నెలలకు ఒకసారి కంపల్సరీగా కలిసి ఆర్థిక పరిస్థితి ఏవిధంగా ఉన్నదో రెవ్యూ చేసుకోవాలని పెట్టారు. నాకైతే అది ఎక్కడా కన్పించటంలేదు. వారు ఎక్కడైనా పెట్టారేమో నాకు చూపిస్తే, చెబితే బాగుంటుంది. ఇంటర్నెట్‌ద్వారా వెబ్‌సైట్‌లో వెతికితే నిన్న ఒక కాగితం దొరికింది. నాకు అర్థంకాలేదు, మీకు పంపిస్తాను, మీకేమైనా అర్థమైతే చెప్పాలి. అది తప్ప నాకేమి దొరకలేదు. మీరు ఓపెన్‌గా పెట్టవలసినప్పటికీ ఓపెన్‌గా పెట్టినట్లు నాకు కన్పించటంలేదు. యూనియన్ గవర్నమెంట్ అయితే అన్‌ఆడిటెడ్ ఫిగర్స్ మిడ్‌ఇయర్ రెవ్యూక్రింద సుమారు 70 పేజీలు పెట్టారు. ట్రెండ్స్ ఎట్లా ఉన్నాయి, ఆర్థిక పరిస్థితి ఏవిధంగా ఉన్నది, హెచ్చుతగ్గులు ఎట్లా ఉన్నాయి, అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పోతున్నారా, లేదా అనే వివరాలను టోటల్‌గా పెట్టారు. మీవారు ఆవిధంగా పెట్టటంలేదు. మీరేదో సంవత్సరానికి ఒకసారి రావటం, మేమేదో చెప్పటం, మీరు పాస్ చేసుకుని వెళ్లిపోవటంవంటివి మొక్కుబడిగా చేస్తున్న కార్యక్రమాలే తప్ప బడ్జెట్ మేనేజ్‌మెంట్‌లో సీరియస్‌నెస్ కన్పించటంలేదు.

అభివృద్ధిగురించి చెబుతున్నారు. ముఖ్యమంత్రిగారు కూడా ఈమధ్య కాలంలో మాట్లాడుతూ చెప్పారు. తాము వచ్చిన మూడు సంవత్సరాలలో సంక్షేమ రంగానికి సరైన కేటాయింపులు చేయలేదని, ఈసారి సంక్షేమ రంగానికి కేటాయింపులు పెంచుతామని పదేపదే చెప్పారు. మేము కూడా ఆశించాము. ప్రజలు, మరియు అపోజిషన్ పార్టీలవారు చాలా ఇబ్బందులు పెడుతున్నారు కాబట్టి ఈసారి తప్పనిసరిగా ఈ రంగానికి కేటాయింపులు పెంచుతారని ఆశించాము. ఆవిధమైన పెరుగుదల కన్పించకపోగా దానిని 26.6% నుండి 24.2%కు తగ్గించారు. రాష్ట్రాభివృద్ధి 8.2 % నుండి 7.2% తగ్గింది. ఇది ఏవిధంగా బ్రహ్మాండమైన ఆర్థిక అభివృద్ధో నాకు అర్థంకావటంలేదు. ఉరకలేస్తుందని ఆర్థికమంత్రిగారు చెబుతున్నారు. ఉరకలేయటం లేదండీ, గురకలేస్తుందని నేను అంటున్నాను. దానిని లేపండి, లేపి సరైన మార్గంలో నడిపించమని ఆర్థికమంత్రిగారికి తెలియచేస్తున్నాను. మీరు అనుకున్నవిధంగా పరుగెత్తటంలేదు. అది పరుగుకాదు, చాలా లోపాలు ఉన్నాయి. కనుక లోతుగా అధ్యయనం చేయండని విజ్ఞప్తిచేస్తున్నాను.

అధ్యక్షా, మెయిన్ సెక్టార్స్‌కు వచ్చినట్లయితే important sector is agriculture. అగ్రికల్చర్‌లో బ్రహ్మాండంగా ముందుకువెళుతున్నాము, మాది రైతురాజ్యం, సంక్షేమ రాజ్యం అని చెబుతున్నారు. దానికి తగ్గట్లుగా ప్రభుత్వ కేటాయింపులు ఉండటంలేదు. ఏ కేటాయింపులేకుండా, తిండి పెట్టకుండా పిల్లవాడు బ్రహ్మాండంగా ఉండాలంటే ఎట్లా అవుతుంది? మాటలు చెప్పి పంపిస్తుంటే ఎట్లా? అగ్రికల్చర్ సెక్టార్‌కు మీరు కేటాయింపులు ఎన్ని చేశారు. గ్రామాలలో ఉన్న 70% ప్రజలు ఈనాటికి కూడా అగ్రికల్చర్‌పైననే ఆధారపడి ఉన్నారు. అది అదృష్టమో, దురదృష్టమో, నన్ను అడిగితే అది దురదృష్టమే. 70% ప్రజలు అగ్రికల్చర్‌పైననే ఆధారపడుతున్నారంటే వారికి వేరే యాక్టివిటీ లేదు. ఈనాటికి కూడా గ్రామీణ వ్యవస్థ, ఆర్థికవ్యవస్థ వ్యవసాయంపైననే ఆధారపడి ఉన్నది. అదే వారి జీవనాధారం. అంతటి కీలకపాత్ర వహిస్తున్న వ్యవసాయానికి రూ.1116.40 కోట్లు కేటాయించారు. మీరు ఇచ్చిన రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో 2.89% ఉంటే ఈసారి 2.64%కు అంటే 0.24% తగ్గించారు తప్ప పెంచిన పాపాన పోలేదు. గతంలో మీకు అదే బేస్. ఆ బేస్‌నుండే మీరు తగ్గుతూ వస్తున్నారు. బేస్‌కు పెంచుకోవాలి తప్ప తగ్గించుకోకూడదు. ఈవిధంగా చేస్తూ మేమేదో అగ్రికల్చర్‌లో బ్రహ్మాండంగా చేస్తున్నామంటే అదెట్లా అవుతుందో మీరొక్కసారి ఆలోచన చేయాలి.

6% గ్రోత్ రేట్ తెస్తామని మీరు మేనిఫెస్టోలో చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం రైతులను విస్మరించింది, రైతులగురించి పట్టించుకోవటంలేదని, సంక్షేమంగురించి పట్టించుకోవటం లేదని చాలా మాట్లాడారు. నేను అది చూసిన తరువాత ఆశ్చర్యపోయాను. 11వ ప్రణాళిక సంఘమే 4% గ్రోత్ రేటుకంటే ఎక్కువ తీసుకురావటం అసాధ్యమని వారే చెబుతున్నారు, అటువంటి ది మీరు 6% తెస్తామని చెబుతున్నారని నేను అశ్చర్యపోయాను. అదేమైనా కానీయండి, మనకు ఓట్లు కావాలన్నట్లు 6% గ్రోత్ రేటు తెస్తామని చాలా గొప్పలు చెప్పారు. రైతు రాజ్యం, రైతులగురించి బ్రహ్మాండంగా చేస్తామన్న మహానుభావులు వచ్చిన తరువాత ఆర్థిక పరిస్థితి ఏవిధంగా ఉన్నది, వ్యవసాయరంగం ఏవిధంగా ఉన్నదనే విషయాలు ఒక్కసారి విశ్లేషణ చేసుకుంటే వ్యవసాయం, అనుబంధ రంగాలలో 2% ఉన్న గ్రోత్ రేటు తగ్గింది. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత మీరి నిర్వాకం మూలంగా ఇది తగ్గింది. పంటలు ఏవిధంగా ఉన్నాయో ఒక్కసారి చూడండి. ఈమధ్య కాలంలో వర్షాలు బ్రహ్మాండంగా పడ్డాయి. దేశంలోనేకాదు ప్రపంచవ్యాప్తంగా మెరుగైన వాతావరణ పరిస్థితుల మూలంగా చాలా మంచి వర్షాలు పడ్డాయి. వర్షాలు పడినప్పటికీ విత్తిన పొలాల విస్తీర్ణం చూస్తే, నేను చెప్పేది పూర్తిగా ఎకనమిక్ సర్వేనుండి క్వోట్ చేస్తున్నాను, నా సొంతది కాదు. 71.68 లక్షల హెక్టార్లు2005-06లో చేస్తే 2006-07లో 67.43కు అది తగ్గింది. రమారమి 4.25 లక్షల హెక్టార్లు తగ్గింది. 10 లక్షల హెక్టార్లలో అసలు విత్తనాలే వేయలేదు. ఈ రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల్లో అసలు విత్తనాలే వేయలేదు. టోటల్‌గా 12 లక్షల ఎకరాలకు అదనంగా నీరు ఇచ్చామని, ఎటుచూసినా జలయజ్ఞం చేస్తున్నామని మీరు గొప్పగా చెప్పుకుంటున్నారు. ఇంత మంచి వర్షాలుపడిన తరువాత కూడా 10 లక్షల హెక్టార్లలో విత్తనాలు వేయని పరిస్థితి రాష్ట్రంలో ఉందంటే అర్థంచేసుకోవచ్చు. ఎక్కడ నీరు ఇస్తున్నారు? రైతాంగానికి 7 గంటల కరెంట్ ఇస్తే వారెక్కడ వ్యవసాయం చేస్తారు? వ్యవసాయాన్ని ముందుకుతీసుకెళ్లాలనే ఆలోచన చేయాలి తప్ప వేరే రకంగా చేయకూడదు. ప్రభుత్వ ఆలోచన ఏవిధంగా ఉందంటే, మొన్నటిదాకా ప్రతి జిల్లాలో మీరు కూడా చూశారు. రైతులు నాట్లు వేసుకున్నారు. మార్చ్, ఏప్రెల్‌లో నీరు ఇవ్వలేని పరిస్థితి ఉంది కాబట్టి నాట్లు వేయవద్దని వారి ఆఫీసర్స్ చెప్పారు. మేము మాట్లాడితే, లోకల్ ఆఫీసర్‌మీద ప్రెజర్‌పెడితే ఏమి చేయమంటారండీ, ప్రభుత్వం వేయవద్దని చెప్పమన్నారన్నారు. నాట్లు కూడా వేయవద్దని చెప్పే మా గొప్ప రైతు రాజ్యం ఇది.

ఉ.11.30

ఈ రైతు రాజ్యంలో పది లక్షల ఎకరాల్లో అసలు నాట్లే వేయవద్దన్నారంటే.... ఇంతకంటే సిగ్గుచేటు ఈ ప్రభుత్వానికి ఏమున్నదో ఒకసారి ఆలోచన చేసుకోవాలని మీకు తెలియజేయదలచుకున్నాను. ఇక ఫుడ్ ప్రొడక్షన్ విషయానికి వస్తే 2005-06లో 169.50 లక్షల టన్నులుంటే 2006-07 కు వచ్చేసరికి 147.82 లక్షల టన్నులు. అంటే 22 లక్షల టన్నుల మేరకు ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గిపోయింది రోశయ్య గారూ..... మా ప్రభుత్వంలో వ్యవసాయ రంగం ఉరకలేస్తోంది ఉరకలేస్తోంది అంటున్నారు. ఎక్కడ ఉరకలేస్తోంది? గురకలేస్తోంది కాని..... 22 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి ఈ సారి తగ్గిపోయింది. ముఖ్యమంత్రి గారు కూడా నిన్న అంగీకరించారు. సంతోషం ..... ఏదో పరిశ్రమలలో ముందుకుపోయాము కాని వ్యవసాయ రంగంలో అంత ముందుకుపోలేకపోతున్నామని మూడు సంవత్సరాల రైతు రాజ్యంలో చేతులెత్తేశారు వీళ్లు..... మాతో ఏమీ అయ్యేటట్లు లేదని, మాతో ఇక అయ్యే పరిస్థితి లేదని చెప్పి..... 22 లక్షల టన్నుల ఆహారోత్పత్తులు తగ్గిపోయాయి. కాని మా హయాములో బెస్ట్ ఇయర్ 2001ను కూడా మీరు రీచ్ కాలేకపోయారని ఈ సందర్భంగా నేను తెలియజేయదలచుకున్నాను. ఒక్క బియ్యమే గత సంవత్సరంలో 117.40 లక్షలుంది. 2006-07కి వచ్చేసరికి 11 లక్షల టన్నులు తగ్గిపోయింది. ఒక్క బియ్యమే ఈ విధంగా మళ్లీ ఈ సంవత్సరానికి 5.28 లక్షల టన్నులకు ఓన్లీ రైస్ తగిపోయిందండీ...... అందుకే ఈ రోజు మీరు చూసే లెవీ అసలు పట్టించుకోవడం లేదు. ఎక్కడ పోయారండీ మీ వ్యవసాయ మంత్రి...... కనీసం డిబేట్ జరిగేటప్పుడైనా లేరు..... హిందూపురం వెళ్లారేమో కాని ఈ డిబేట్‌లో లేరు. Let him first attend. సివిల్ సప్లైస్, అగ్రికల్చర్ అన్నీ ఆయనకే అప్పజెప్పారు. అసలు ప్రొక్యూర్‌మెంటే జరగడం లేదు. ప్రొక్యూర్‌మెంట్ కాకపోవడం వల్ల పంజాబ్ బియ్యం తినలేక చస్తున్నారు జనాలు..... అసలు ప్రొక్యూర్‌మెంట్‌కు ఎక్కడ అవకాశమున్నది? ప్రొడక్షనే తగ్గిపోయింది. 5.2 లక్షల టన్నుల ప్రొడక్షన్ తగ్గిపోయింది. ఆయన ఎక్కడికి పోయారో, ఏమి చెబుతారో? ఆయన ఎక్కడికి పోయినా బ్రహ్మాండంగాచేశామని మాత్రం చెబుతుంటారు. రైస్ ప్రొడక్షన్ తగ్గిపోయిందని మీకు తెలియజేస్తున్నాను. ఒకసారి రైస్ ప్రొడక్టివిటీ కూడా చూసినట్లయితే....... ప్రొడక్టివిటీ గురించి మీరు ఏదైతే ఎక్స్‌టెన్షన్ వర్క్ చేస్తున్నాం, మా రైతాంగానికి బ్రహ్మాండమైన విత్తనాలిస్తున్నాం, బ్రహ్మాండంగా అన్ని సదుపాయాలూ కలుగచేస్తున్నాం, పరపతిని పెంచామంటున్నారు....... అవన్నీ తరువాత నేను మాట్లాడ తాను. వాటబౌట్ ప్రొడక్టివిటి? మీరిచ్చిన ఫిగర్స్‌లోనే..... ఫైనాన్స్ మినిస్టర్ గారిచ్చిన ఫిగర్స్‌లోనే 2003 - 04లో 3011 కేజీలుంటే2004 - 05లో 3111 కేజీలుంది. 2005 - 06 కి వచ్చేసరికి 2939 కేజీలుంది. దటీజ్‌ది ప్రొడక్టివిటీ ..... అంటే మీరేమి ఎక్స్‌టెన్షన్ వర్క్ చేస్తున్నారు? మీరు రైతులను ఎంకరేజ్‌చేసే కార్యక్రమాలు ఏ విధంగా చేస్తున్నారు? It is going on the reverse side. టోటల్‌గా లాస్ట్ త్రీ ఇయర్స్‌లో అగ్రికల్చర్ సెక్టార్ అంతా రివర్స్ సైడ్‌లో వెళ్తోంది. అది మన జీడిపి పైన స్పష్టంగా కనుపడుతోంది. ఫైనాన్స్ మినిస్టర్ గారు కూడా దానిని ఒప్పుకున్నారు. రెండు శాతం పూర్తిగా వ్యవసాయరంగంలో తగ్గిపోయిన తరువాత గ్రామీణ వ్యవస్థ ఎట్లా బాగుపడుతుందండీ? ఈ నాటికి కూడా మనం రైతాంగానికి అవసరమైన పరపతిని ఇప్పించలేకపోతున్నాము. ఇప్పటికీ ఆత్మహత్యలు పెరిగిపోతూనే ఉన్నాయి. గతంలో ఏదో కొంత మంది ఆ రోజులలో పూర్తిగా వర్షాలు పడక నానా ఇబ్బందులు పడి రైతాంగం ఇబ్బందుల్లో వున్న పరిస్థితుల్లో కొంత అగ్రికల్చర్ సెక్టార్‌లో కొన్ని ప్రాబ్లమ్స్ వచ్చాయి. మేము కూడా అంగీకరించాము. దానిని సరిచేసుకోవాలనే ఆలోచన కూడా చేయాలని అనుకుంటున్నాము. కాని మీరు వచ్చిన తరువాత గత మూడు సంవత్సరాలుగా బ్రహ్మాండంగా వర్షాలు పడుతున్నాయి. ఎక్కడ చూసినా రిజర్వాయర్లలో పుష్కలంగా నీళ్లున్నాయి. అదేవిధంగా భూగర్భ జలాలు కూడా బ్రహ్మాండంగా పెరిగిపోయాయి.

కాని ఈనాడు రైతు ప్రొడక్షన్ పెరుగుతోందా? ఫుడ్ గ్రెయిన్స్ ప్రొడక్షన్‌పెరుగుతోందా? కాని తగ్గిపోయాయి. ప్రొడక్టివిటీ తగ్గుతూ ఉన్నది. మరి ఎందుకు ఈ విధంగా తగ్గుతూ ఉన్నది? మీరేమైనా ఆలోచన చేస్తున్నారా? పూర్తిగా గాలికి వదిలేసి మీ ఖర్మ మాకైతే ఓట్లేశారు మేం మాత్రం బ్రహ్మాండం గా ఉన్నామని చెప్పి అక్కడక్కడా ఎలక్షన్స్ వచ్చినప్పుడు మాత్రం మాది రైతు ప్రభుత్వం ..... మాది రైతు ప్రభుత్వం .... అని చెప్పి ఏదో పంచె వేసుకుంటూ తిరిగితే ఎలా రోశయ్య గారూ ..... ? ఇప్పటికైనా సరే ప్రభుత్వం, మీ అగ్రికల్చర్ మినిస్టర్ గారికి, మీ ముఖ్యమంత్రి గారికి రైతులు పడుతున్న బాధలను, రోజురోజుకూతగ్గిపోతున్న వాళ్ల యాక్టివిటీలను మీరు ఒకసారి వారికి చెప్పి కళ్లు తెరిపించండి. ఈశాఖను ఇంప్రూవ్ చేయాలని మీకు తెలియజేస్తున్నాను. ఎప్పుడైనా సరే ఏదైనా ఒక క్రైసిస్ రాగానే ఇమ్మీడియట్‌గా ఒక కమీషన్ వేస్తాము. ఏదో రకంగా అబ్బో .... ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉంది ఈ ఇస్యూపైన ...... ప్రభుత్వం వల్ల ఏమైనా మార్పు వస్తుందని భావించి వారిలో ఏవో భ్రమలు కలుగచేయడానికి ఒక కమీషన్ వేస్తుంటాము. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా హడావిడిగా జయతీ ఘోష్ కమీషన్‌ను వేశారు. ఆ కమీషన్ రిపోర్టు ఇవ్వగానే అవసరమైన మార్పులు తీసుకొస్తామని చెప్పారు. ఆ కమీషన్ రిపోర్టు ఇచ్చింది. మరి ఎక్కడ పోయింది ఆ కమీషన్ రిపోర్ట్? ఆ కమీషన్ రిపోర్టు అంశాలు ఏమైనా అమలు చేస్తున్నారా? కనీసం మీరు అమలు చేసే ప్రయత్నమైనా చేశారా? ఎవాల్వ్ చేశారా? అదేవిధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వేసిన స్వామినాథన్ కమీషన్ రిపోర్టు అందరికీ పంపించాము. ఆ రిపోర్టే కాదు. గతంలో ఎన్నోకమీషన్ల రిపోర్టుల్లోనూ వారు చెప్పింది అగ్రికల్చర్ సెక్టార్ గురించి చాలా రిపోర్టులు ఇచ్చారు. ఏ కమీషన్ రిపోర్టులు ఇచ్చినా, వాటిని చూసినట్లయితే అమలు చేసే సిన్సియారిటీ మాత్రం ప్రభుత్వం దగ్గర కనపడడం లేదు. ఎక్కడ చూసినా ఓన్లీ నాలుగైదు పాయింట్లు మాత్రమే బేస్ అయివుంటాయి. Any Report, you can go through it. ఈ రిపోర్టుల గురించి మా అనుభవంలో కూడా చూసినట్లయితే రైతులకున్న పరపతిని పెంచాలని చెబుతున్నారు. క్రెడిట్ అనేది ఎప్పుడైతే పెరగదో రైతుల పరిస్థితి కూడా మారదు ఎందుకంటే..... ఎప్పుడైతే వ్యవసాయానికి పెట్టుబడులు పెరిగిపోయాయో వారి పరపతులు కూడా పెంచాల్సిన అవసరమున్నది. వెనకటికి మీరు కూడా చూశారు అధ్యక్షా ...... గతంలో పశువుల కొట్టంలో పేడ వేసుకొని వచ్చినకాడికి అంతో ఇంతో వేసుకొని పంట తీసుకునేవారు. పెట్టుబడి కూడా పెద్దగా ఉండేది కాదు. కాని ఈ రోజుల్లో పెట్టుబడులు చాలా పెరిగిపోయాయి. విపరీతమైన పెట్టుబడులయ్యాయి. పెట్టుబడులకు తగినట్లుగా టైమ్‌లీ క్రెడిట్ అందుబాటులోనికి రానట్లయితే ఎన్ని ఇబ్బందులుంటాయో ఒకసారి ఆలోచన చేయాలని తెలియజేస్తున్నాను. ఆ విధంగా రైతులకు పెట్టుబడులు అందుబాటులోకి రావడానికి మీరు చేసిన ప్రయత్నాలు ఏమిటి? క్రెడిట్ ఫెసిలిటీస్ కొరకు మీరు ఏమైనా చొరవ తీసుకున్నారా? అదేవిధంగా ఎక్స్‌టెన్షన్స్ పూర్తిగా పోయాయి. అందరం బాధ్యులమే. మేమేదో గొప్పగా చెప్పుకోబోవడం లేదు. మా పీరియడ్‌లో కూడా ఎక్స్‌టెన్షన్స్ ప్రోగ్రామ్స్ ఎంతో జరగవలసి వుండేదే. ఆ పీరియడ్‌లోనూ, అంతకుముందు నుంచి కూడా మెల్లమెల్లగా స్లో అయింది. గ్రీన్ రివల్యూషన్ తరువాత సెల్ఫ్‌సఫిసియన్సీ వచ్చింది కాబట్టి ఇక సరిపోతుందనే భావనతో పూర్తిగా లెథర్జీ వచ్చి వ్యవసాయ రంగాన్నిపూర్తిగా రైతాంగానికే వదిలిపెట్టారు. ఆ రైతాంగం ఏదో రకంగా తంటాలు పడి, వారికున్న అనుభవంతోనో, స్వతహాగా వచ్చిన పరిజ్ఞానంతోనో ఏదోవిధంగా పంటలు పండించుకోవడం చేస్తున్నారు తప్ప ఎక్స్‌టెన్షన్ ప్రోగ్రామ్ అనేది పూర్తిగా నిర్వీర్యమైపోయింది. ఆ కమీషన్స్ రిపోర్ట్స్ కూడా ఎక్స్‌టెన్షన్ ప్రోగ్రామ్స్ ఇంప్రూవ్ చేయండని అంటే చేశామన్నారు కాని ఇంతవరకు నాకు మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. ఫీల్డ్ లెవెల్లో పదివేల మంది ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌ను వేయమని జయతీ ఘోష్ కమీషన్ రిపోర్టులో స్పష్టంగా చెప్పడం జరిగింది. కాని ఎంతమందిని నియమించారో మంత్రి గారు చెప్పాలి. నాకు తెలిసినంతవరకు ఎక్కడా ఎక్స్‌టెన్షన్ వర్క్ సరిగా జరగడం లేదని మీకు తెలియజేయదలచుకున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: రైతులకే శిక్షణ ఇచ్చి ఆ రైతులు మిగతా రైతులకు శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకుంటారట !

శ్రీ టి.దేవేందర్ గౌడ్: రైతులకు శిక్షణ ఇచ్చేంతవరకు రైతులు ఆగుతారా? ఏదో మా ఖర్మ ఇంతే అనుకొని వాళ్లకుతెలిసిన పద్ధతుల్లో వాళ్ల పనులు వాళ్లు చేసుకుంటున్నారు.
ఉ.11.40

పూర్తిగా ఒకసారి ఆలోచన చేస్తే, అగ్రికల్చర్ సెక్టారులో అనేక విధాలైన మార్పులు వస్తున్నాయి. గతంలో మనం గ్రామానికో, రాష్ట్రానికో పరిమితమైన వ్యక్తులం . కాని ఈనాడు ప్రపంచీకరణ జరుగుతోంది. అక్కడ ఎక్కడో కాటన్ పండితే ఇక్కడ మన కాటన్‌కు ధర ఉండదు. బయటి రాష్ట్రంలో ఎక్కడో మిర్చీకి డిమాండు తగ్గితే మన మిర్చీకి ఇక్కడ రేటు ఉండదు. మీకు ఇష్టం ఉన్నా లేకపోయినా, మీ నిర్వాహకాల వల్ల, కేంద్రంలో ఎవరున్నా కూడా ఆ రకంగా ఇదంతా అనుసంధానం అయిపోయింది. ప్రపంచ పరిణామాలకు మీరు అతీతంగా ఉంటారని అనుకుంటే అది పొరపాటు . పోటీ ప్రపంచంలో ఫ్లడ్ గేట్స్ ఓపెన్ చేసి, బక్కచిక్కిన రైతును తీసుకొచ్చి ఆ పోటీ ప్రపంచంలో పడేశాం . ఆవిధంగా పోటీ ప్రపంచంలో అతన్ని పడేసినపుడు, తగిన విధంగా మీరు పౌష్టికాహారం ఇవ్వాలి కదా ! ఎక్కడ నిలబడతాడు సార్, కనీసం తన కాళ్ల మీద తాను నిలబడ లేని పరిస్థితుల్లో వున్న వ్యక్తి, బాగా గుండులా ఉన్న వ్యక్తితో ఎక్కడ పోటీ పడతాడు సార్? ఈనాడు ప్రపంచంలోని సరుకుల మూవ్‌మెంటుపై రీస్ట్రిక్షన్స్ లేని పరిస్థితుల్లో మీరు సపోర్టింగ్ సిస్టం ఎవాల్వ్ చేస్తే తప్ప ఈ రంగం ముందుకు రాదు. మీరు మోడ్రనైజేషన్ వైపు దృష్టిని కేంద్రీకరించాలి. ఏవిధంగా మీరు మోడ్రనైజేషన్ ప్రోగ్రాములు తీసుకున్నారో ఒకసారి ఆలోచన చేయండి.

ప్రభుత్వం నుంచి మార్కెట్ ఇంటర్‌వెన్షన్ చాలా అవసరం . పసుపు ధర గురించి ఈనాడు నిజామా బాదు నుంచి వచ్చిన రైతులు అయ్యా, ఈనాడు పసుపుకు రూ. 1600 లు రేటుంది, రూ. 4000 లు వస్తే తప్ప మాకు గిట్టుబాటు కాదు, లేకపోతే ఎకరానికి రూ. 20 వేలు నష్టం వస్తుందని ఆ రైతులు బయట ఆందోళన చేస్తున్నారు. అధ్యక్షా, నవంబర్ కాగనే పవర్ డిపార్టుమెంటు ఒక ప్రకటన చేస్తుంది, మీరు ఎవ్వరూ కూడా వరి పెట్టొద్దు, పెడితే కరెంటు కట్ చేస్తామని చెబుతున్నారు. ఈనాడు వరి పెట్టకుండా కమర్షియల్ క్రాప్స్ వేస్తే పరి స్థితి ఏమిటో ఒకసారి ఆలోచన చేయమని కోరుతున్నాను. కమర్షియల్ క్రాప్స్ వేసుకుంటే అది ఒక ఏరియాకో, ఒక జిల్లాకో పరిమితమవుతుందా? మొత్తం ప్రపంచీకరణ జరిగిన ఈ పరిస్థితుల్లో , ఆ సరుకులతో ఈ సరుకు ఎక్కడ పోటీ పడుతుందండీ? అలాంటపుడు మీరు తప్పకుండా మార్కెట్ ఇంటర్‌వెన్షన్ పెట్టాలి . ధరల స్థిరీ కరణకు నిధి పెడతామని మీ మేనిఫెస్టోలోనే చెప్పారు . ధరల స్థిరీకరణకు వెయ్యి కోట్లు పెట్టకపోతే ఇబ్బందులు వస్తాయని జయతీఘోష్ తన రిపోర్టులో స్పష్టంగా మెన్షన్ చేశారు. పెడతామని మీరు కూడా చెప్పారు. ఏమి పెట్టారు? రోశయ్యగారు స్థిరంగా కనబడుతున్నారు గాని బడ్జెటులో ధరల స్థిరీకరణకు సంబంధించిన అంశం కనబడడం లేదని తెలియజేస్తున్నాను. మార్కెట్ ఒడిదుడుకుల మూలంగా రైతు తాను పండించిన పత్తిని తీరా మార్కెటుకు తీసుకొచ్చేసరికి ధర ఉండదు. రెండు, మూడు మాసాల్లోనే విపరీతమైన మార్కెటు ఒడిదుడుకులు చోటు చేసుకుంటున్నాయి, ఒకటి రెండు సంవత్సరాలలో కాదు, రెండు మూడు మాసాల్లోనే ఈవిధంగా ఉంటే ఇక రైతు ఎలా బాగుపడతాడు? కనుక ధరల స్థిరీకరణకు మీరు కేటాయిస్తామన్న నిధులు కేటాయించకుండా మాది రైతు రాజ్యం, మా రాజ్యంలో వ్యవసాయ రంగాన్ని బ్రహ్మాండంగా ముందుకు తీసుకె ళుతున్నామంటే ఎవరు నమ్ముతారో ఒకసారి ఆలోచన చేయమని కోరుతున్నాను.

ఇకపోతే అధ్యక్షా, రైతులకు కూడా పావలా వడ్డీకి రుణాలు ఇవ్వాలన్నారు. ఈ క్రెడిట్ కోసం మీరేదైనా ప్రయత్నం చేశారా? ఎన్ని రైతు మిత్ర సంఘాలున్నాయి? మా ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన రైతు మిత్ర సంఘాలు కూడా పోతున్నాయి . రైతులకు క్రెడిట్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకరావడానికి మీరు ఏమి ప్రయత్నం చేశారో వివరించాలని కోరుతున్నాను. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిన ప్రభుత్వంగా మీరు చరిత్రలో మిగిలిపోతారని ఈ సందర్భంగా చెప్పదలుచుకున్నాను. ఈ సెక్టారును మీరు పూర్తిగా వదలేశారు, గ్రామీణ వ్యవస్థను వదలేశారు . గ్రామీణ వ్యవస్థ వృద్ధి రేటు ఒకసారి చూస్తే, గత సంవత్సరం 11 శాతం వుంటే, ఈ ప్రజెంటు ఇయర్‌లో దాన్ని 10 శాతానికి తగ్గించారు. ఈవెన్ రూరల్ డెవలప్ మెంటు నిధులు కూడా మీరు తగ్గించారు. ఆర్‌డబ్ల్యుఎస్‌కు తగ్గించారు. ఎంత దుర్మార్గమండీ? తాగునీరు లేక కొన్ని ప్రాంతాలు ఇబ్బంది పడుతున్నాయి, కొన్ని ప్రాంతాలు ఫ్లోరోసిస్‌తో బాధ పడుతున్నాయి . దీనికి సరైన నిధుల కేటాయింపులు చేయాలి. ఈరోజు నీళ్లు తాగుదామంటే రోశయ్యగారు ట్యాక్స్ వేస్తామంటున్నారు, మీటర్లు పెడతామంటునానరు. ఆర్‌డబ్ల్యుఎస్‌కు మీరు కేటాయింపులు తగ్గించి సంక్షేమ రాజ్యం, సంక్షేమ రాజ్యమంటే ఎవరు నమ్ముతారో ఒకసారి ఆలోచన చేయండి. ఎంతోమంది ఆధారపడి బతుకుతున్న, అతి కీలకమైన వ్యవసాయ రంగాన్ని మీరు మోసం చేసి పట్టించుకోకుండా గాలికి వదలేశారు. ఆ రంగాన్ని 2శాతం గ్రోత్ రేటుకు తగ్గించడం జరిగింది. ఒకవైపు ప్లానింగ్ కమిషన్ వాళ్లు 4 శాతానికి పెంచడానికి కావలసిన సహాయం అందిస్తామని చెప్పినా, ఆ సహాయాన్ని తీసుకునే అవకాశం ఈ ప్రభుత్వానికి లేదు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు, మాటలు మాట్లాడడం, కోతలు కోయడం తప్ప, మాది రైతు రాజ్యమని చెప్పి ఓట్లు వేయించుకోవడం తప్ప రైతుల పట్ల కనీస చిత్తశుద్ధి లేని ప్రభుత్వంగా మీరు చరిత్రలో మిగిలిపోతారు. మీరు పూర్తిగా రైతును సర్వనాశనం చేసిన వాళ్లుగా చరిత్రలో ఎక్కుతారు, దాంట్లో బ్రహ్మాండమైన రికార్డును సృష్టిస్తారని చెప్పదలుచుకున్నాను.

(ఈదశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్రభుత్వాన్ని ఉద్దేశించి – షేమ్, షేమ్ అని నినాదాలు చేశారు. )

రాజమండ్రి, విశాపట్నం కార్పోరేషన్ల ఎన్నికల ఫలితాలను చూసి వాళ్లు కోలుకోలేకపోతున్నారు. ఇది బడ్జెటండీ, ముఖ్యమంత్రిగారు సభలో ఉంటే బాగుండేది, వారు ఖచ్చితంగా ఉండాలి, లేకంటే ఎలా? ఎందుకంటే ఇది రోశయ్యగారి బడ్జెటు కానేకాదు. రోశయ్యగారు పన్నెండు సార్లు ఈ సభలో బడ్జెటును ప్రవేశపెట్టారు. ఎవరు ముఖ్యమంత్రిగా ఉన్నా వారితో రోశయ్యగారు మంచిగా ఉంటారు. ముఖ్యమంత్రిగారిని మెప్పించి ఏది చెబితే అది చేసే పని ఆయనది. **He is a very good big clerk.** రాష్ట్రానికి అతి పెద్ద గుమాస్తా ఆయన . ఆ గుమాస్తా పని మాత్రమే చేస్తున్నారే తప్ప ఆయన ఎక్కడా కూడా ఆర్థిక మంత్రిగా వ్యవహరించడం లేదు. అందుకే అసలు యజమానిని రమ్మని చెప్పండి. ముఖ్యమంత్రిగారు రావాలి, వినాలి, చూడాలి. పాపం, రోశయ్యగారు ఏమి చేస్తారు సార్? ముఖ్యమంత్రిగారు ఏది చెబితే అది చేస్తారు, అంతకంటె ఎక్కువ ఆయన ఏమి చేస్తారు?

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

ఛైర్మన్ : **Uncharitable remarks** చేయడం మంచిది కాదు, చేయకండి దయచేసి. గుమాస్తా అంటే ఎలా?

శ్రీ టి. దేవేందర్ గౌడు : **Uncharitable remarks** నేను ఏమి చేశాను సార్? ఆయన పెద్ద మనిషి, ఈ రాష్ట్రానికి అనుభవం ఉన్న ఫైనాన్స్ మినిష్టర్ . ఫైనాన్స్ మినిష్టర్‌గా యాక్ట్ చేయమని చెబుతున్నాను. **I am**

just reminding him that he is not a big clerk. Treasury లో పనిచేసే గుమాస్తాలా ఉండకూడదని వారికి చెబుతున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుంచి మళ్లీ అంతరాయం . )

ఛైర్మన్ ః ( అధికార పార్టీ సభ్యులనుద్దేశించి) నేనే చెబుతున్నాను కదా uncharitable అని, మీరుచెప్పేది కూడా అదే కదా. దానిమీద అనవసరమైన రాద్ధాంతం దేనికి? ఆయన ఎంతో హుందాగా కూర్చున్నాడు, పెద్ద మనిషి ఆయన .

శ్రీమతి ఎస్. స్వర్ణా సుధాకర్ ః అధ్యక్షా, ఇక్కడ రాజకీయ విభేదాలు లేకుండా వ్యవహరించాలి. ఒక పెద్ద వ్యక్తి గురించి ఆవిధంగా వారు మాట్లాడడాన్ని మేమందరమూ ఖండిస్తున్నాం . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరి చేత గౌరవింపబడిన వ్యక్తిని ఉద్దేశించి అథంగా మాట్లాడడం భావ్యం కాదు. వారు(రోశయ్య) ముఖ్యమంత్రిగారికి పెద్ద గుమాస్తా – అని అనడం ఎంతవరకు సమంజసం? దాన్ని వారి విజ్ఞతకే వదలేస్తున్నాను. దయచేసి ఆ మాటను వారు విరమించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడు ః అమ్మా, నేను ఆయనను ఏమీ అనడం లేదు. ఆయన బాధ్యతను గుర్తుచేస్తున్నాను. లెక్కలు రాయడం ఆయన పని . ఇక్కడికి అక్కడికి, అక్కడివి ఇక్కడికి పద్దులు రాయడం తప్ప ఇందులో ఏమీ లేదు, అవి ఏమి పద్దులో తెలుసుకోవడానికి ఆయన కనీస ప్రయత్నం చేయడం లేదు. అదే నాబాధ . కనుక పద్దులు రాయించుకునే వ్యక్తిని రమ్మంటున్నాం . ముఖ్యమంత్రిగారు వస్తే తెలుస్తుంది, ఏ పద్దులు రాయించారో . 10 + 10 = 20 అని వ్రాస్తారు ఆయన, 10+10 =18 అని వ్రాస్తే ఎక్కడ తప్పు రాశారు, ఎక్కడ ఒప్పు చేశారన్నది తెలుస్తుంది. 10+10=20 అనేఅంటారు ఆయన . కనుక ముఖ్యమంత్రిగారు వస్తే ఏమేమి చేస్తున్నారు, ఏమి రాయిస్తున్నారు, ఏవిధంగా ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తే ఈయన రాస్తున్నారో తెలుస్తుంది. పాపం, రోశయ్యగారేమి చేస్తారు సార్? వాళ్లు చేసిన తప్పొప్పులను తన తల మీద వేసుకుని, ఏదో రకంగా తనకున్నటువంటి వాక్చాతుర్యంతో, అనుభవంతో వెనకేసుకరావడం తప్ప అంతకంటె గొప్పగా ఏమీ చేయడం లేదు.

ఛైర్మన్ ః మీరెంత ప్రవోక్ చేసినా ఆయన ప్రవోక్ కాదలుచుకోలేదు, ఎందుకు మీరలా మాట్లాడుతారు?
ఉ.11.50

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః వారు రాజమండ్రి, విశాఖపట్నం దెబ్బకు దిమ్మతిరిగిపోయి అక్కడ కూర్చున్నారు. నాలుగు బడ్జెట్లు అయిపోతున్నాయి. వచ్చే బడ్జెట్ ఎన్నికల బడ్జెట్. అప్పుడు ఎవరో ఒకరు చెబుతారు సభలో పెడతారు. అంతకంటే ఏమి ఉంటుంది? వారి కథ ఒడిసిపోయింది. అందుకని అక్కడ కూర్చున్నారు. అంతకంటే ఇంకొకటి లేదు. నేను ప్రవోక్ చేసే అవసరం లేదు. ఉన్న వాస్తవాలు చెబుతున్నాను. But, I am really provoking the Finance Minister. I am just reminding his responsibility. ఎందుకంటే అనుభవం ఉన్న అన్నీ తెలిసిన వ్యక్తి. కనుక వారి బాధ్యతను గుర్తు చేస్తున్నాను. ఆయనను పెద్ద గుమస్తా కింద తయారు కావద్దని రెక్వెస్ట్ చేస్తున్నాను. ఇప్పటికైనా పద్దులను చూడమని గుర్తు చేయదలచుకున్నాను.

అగ్రికల్చర్ తరువాత ఇరిగేషన్ రంగం ఒక పెద్ద మాయారంగం . ఆ మంత్రి లేడు. ఆయన ఎక్కడ కాలువలు త్రవ్వుతున్నాడో, ఏ కాంట్రాక్టరు దగ్గర కూర్చున్నాడో తెలియదు. కాని ఆయన లేడు I am taking serious objection. మెయిన్‌గా ఇది అర్థ ప్రభుత్వం . ఇది హాఫ్ గవర్నమెంట్. ఇప్పటికి మూడు సంవత్సరాలైనా మంత్రి వర్గ విస్తరణ కూడా చేయలేదు. సగం మంది మంత్రులే ఉన్నారు. సగం మంది హౌస్‌కు రారు. ఈ రోజు మొత్తానికి లేరు. ఫైనాన్సు మినిస్టరుగారు ఇంకా ఇద్దరు, ముగ్గురు తప్ప ఇంకెవరూ లేరు. నాకు ఫ్రంట్ బెంచెస్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. మీరంతా బ్యాక్ బెంచెస్ చప్పట్లు కొట్టడానికే.

ఛైర్మన్ః మీ సబ్జెక్ట్ అయిపోయిందా? అది వదిలి ఇంకొకటి మాట్లాడితే ఎలా?

శ్రీ డి. శ్రీధర్‌బాబుః వారు సీనియర్ శాసనసభ్యులు . మంత్రులు లేరని అన్నారు. వారు అంత పెద్ద సీనియర్ శాసనసభ్యులు మాట్లాడుతుంటే వారి పార్టీ సభ్యులు లేరు. వారి సభ్యులు వింటే స్పిరిట్ ఉంటుంది. మాగురించి మాట్లాడుతున్నారు. మా దగ్గర అందరు మంత్రివర్యులున్నారు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ః ఇరిగేషన్ చాలా ఇంపార్టెంట్. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పెద్ద పీట వేశారు. భారతదేశంలో ఒకే ఒక సెక్టారుకు యాభై శాతం కేటాయింపులు చేయడం జరిగింది. దీనిని సమతుల్యత అంటున్నారు. సమతుల్యత అంటే ఏమిటి? ఎలా ఉంటుంది? ఒక మనిషికి తల లావుగా ఉండి కాళ్లు , చేతులు లేకుండా ఉంటే ఎలా ఉంటాడు? ఆ విధమైన సమతుల్యత ఉంటుంది. ఓవరాల్ ఎకానమీ మొత్తం మీద అన్ని సెక్టార్సులో కేటాయింపులు చేసి ఓవరాల్‌గా ముందుకు తీసుకువెళ్లడానికి కేటాయింపులు చేయాలి తప్ప ఒక సెక్టారుకే 50 శాతం కేటాయింపులు చేశారు. అవసరం ఉంది లేదని చెప్పను. ఒక సెక్టారుకు దాని రిసోర్సెస్ తెచ్చుకోవడానికి అవకాశం ఉంది. సెక్టారులో బెనిఫిట్ అయిన వ్యక్తుల ద్వారా వచ్చే పన్నులను , అప్పులను చేయాలని ఆలోచన చేయాలి. కాని సంక్షేమానికి ఉపయోగించే వాటి ని మళ్లిస్తే బాగుండదు. మీకున్న పారిటీస్‌లో ఇది బ్రహ్మాండంగా ఉంటుందని అనుకుంటున్నారు. మాకు అభ్యంతరం లేదు. ఇదే హస్‌లో గతంలో రెండు సంవత్సరాల క్రితం చెప్పడం జరిగింది. ఇరిగేషన్ గురించి నేను మినిస్టరుగారికి, ముఖ్యమంత్రిగారికి రిమైండ్ చేస్తున్నాను. ఇరిగేషన్ క్రింద దేశంలో ఎక్కడా లేని విధానాలను నవగ్రహాలను ప్రవేశపెడుతున్నారు. ఇపిసి సిస్టమ్ చాలా మోసపూరితమైన సిస్టమ్ తప్ప ఇంకొకటి కాదు. అందువల్ల విపరీతమైన డబ్బు ఖర్చు అవుతుంది, అవినీతి జరుగుతుంది. యాక్చువల్ వర్క్ జరగడం లేదని అంటే వారు దబాయించారు, మీరు అభివృద్ధి వ్యతిరేకులని అన్నారు. మూడు సంవత్సరాల కాలంలో యాభై శాతం నిధులను సంక్షేమానికి పెట్టవలసిన నిధులను కాలువలలో పోశారు. ఏమి అయింది? మూడు ఏళ్ల కాలంలో ఏమి చేశారు? లక్ష్మయ్యగారు రెండు సంవత్సరాలలో 8 ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు . ఎన్ని పూర్తి చేశారు? ఎన్ని వేల లక్షల ఎకరాలకు నీరు అందించారు? 18 ప్రాజెక్టులను 5 సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నారు. అల్లా ఉద్దీన్ అద్భుత దీపం లాగా చేశారు. ఎక్కడ చూసినా నీళ్లు వస్తాయని ఆ విధంగా కేటాయింపులు చేస్తున్నామని పెద్ద పెద్ద వాగ్దానాలు చేశారు. ఏమైంది? అవినీతితో, అక్రమాలతో మీ డబ్బులు పెంచుకోవడానికి తప్ప నీళ్లు ఎక్కడా రాలేదు కాని ప్రజల అవసరాలు తీరలేదు. మీరు కట్టిన ప్రాజెక్టులు కొన్ని కూలి పోయాయి. కాల్వలు పోతున్నాయి. తోటపల్లి సంగతి చూశాము. ఈ విధమైన అవినీతి అక్రమాలకు నిలయంగా మీ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ మారింది. రోశయ్యగారు అంతా రెవ్యూ చేయాలని కోరుతున్నాను. కేటాయింపులు చేసి చేతులు దులుపుకోవడం కాదు. ఎక్కడ ఏమి జరుగుతుందో ఆలోచన చేయండి. గతం సంవత్సరంలో రు.10 వేల కోట్లు అన్నారు. జనవరి వరకు వారు ఇచ్చిన రిపోర్టులో రు.6120 కోట్లు ఖర్చు

పెట్టామని అన్నారు. ఈ నెల ఊరికే ఇస్తున్నారని తెలిసినది. ఏమి ఇస్తారో? మార్చి వచ్చింది కదా ఇరిగేషన్ మినిస్టరుగారు బిజీగా ఉన్నారు. ఇష్టం వచ్చిన బిల్లులు డబ్బులు కేటాయించి ఏదో రకంగా పని అయిపోయిందని అనిపించుకుంటున్నారు. ఈ ప్రభుత్వానికి డబ్బులు ఖర్చు పెట్టిందని అనిపించుకోవాలని తప్ప ఇంకొకటి కాదు. దాని మీద ఉన్న శ్రద్ధ ప్రభుత్వానికి ఫలితాలు ఎలా వచ్చాయన్నదాని మీద శ్రద్ధ లేదు. ఇరిగేషన్‌కు రు.10వేల కోట్లు ఖర్చు పెడతామని అన్నారు. ఒక స్టేట్‌మెంట్ కూడా చేసింది. మార్చి లోపల రు.6400 కోట్లు ఈ నెల రోజులలో ఎక్కడ పడితే అక్కడ రిలీజ్ చేస్తారు. రిలీజ్ చేసి అయిపోయాయని అంటారు. ముందు వేల కోట్ల రూపాయలు అడ్వాన్సులు ఇచ్చారు. మేము అబ్జక్షన్ చేస్తే మమ్ములను అనేక విధాలుగా మాట్లాడారు. తరువాత రికవరీ కోసం తీసుకున్న వాడు ఎక్కడికి వెళ్లాడో తెలియదు. వాడు బొంబాయిలో, ఢిల్లీలో, హైదరాబాదులో, వైజాక్‌లో భూములు అగ్గువ ఉంటే కొనడానికి వెళ్లాడు. వీరు అతనెక్కడుంటాడని వెతుకుతున్నారు. రికవరీ కోసం విజిలెన్సు వారిని పంపించడం జరిగింది. వెతికినా దొరకలేదు. అదే పద్ధతిలో ఖర్చు అవ్వాలని భూసేకరణకు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలకు కొంత రిలీజ్ చేస్తున్నారు తప్ప సిన్సియర్‌గా పనులు జరగడం లేదు. మొత్తం మీద నీళ్లు తెచ్చే కార్యక్రమం చేయడం లేదు. దీని మీద ప్రభుత్వానికి సిన్సియారిటీ లేదు. అది ఒక సోర్సుగా అవినీతి అక్రమాలకు ఇరిగేషన్ ప్రాజెక్ట్సు పేరు చెప్పి ఘన కార్యం చేస్తున్నామని చెబుతున్నారు. ఇరిగేషన్ శాఖ మొత్తాన్ని గందరగోళంలో పడవేసి మనం ఇచ్చిన కేటాయింపులన్నీ తినివేయడానికి కేటాయించారు తప్ప పనులు చేయడానికి కాదు.

మ . 1200

ఒకసారి ఆలోచన చేయండి. మేజర్ కాంట్రాక్టర్ అవినీతి భాగవతం నిన్న ఒక మిత్రుడు నాకు చెప్పాడు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి డ్యాం రాకముందే కాల్వలు తవ్విన ఘనచరిత్ర మీది. ప్రపంచ వింతలు ఏడుగా యిప్పటివరకు డిసైడ్ చేశారు. ఎనిమిదవ వింత ఆంధ్రప్రదేశ్‌లో వుందని ప్రపంచానికి చెప్పవచ్చు. డ్యాం రాకుండా కాల్వలుతవ్విన ఘన చరిత్ర వున్న ప్రభుత్వం యిది. దీనికి కారణం డబ్బు, కమిషన్ వస్తుందని చేశారు. రు. 126 క్యూబిక్ మీటర్‌కు యిస్తున్నారు. సబ్ కాంట్రాక్టర్ దగ్గరకు వచ్చేవరకు రు. 50లో పనులు చేయిస్తున్నారు . ఫీల్డ్‌కు పొమ్మనండి. కావాలంటే ఈరోజు పోదాము. ఆల్ పార్టీ కమిటీ వేయండి. ఎవరికి కాంట్రాక్ట్ యిచ్చారు? ఒక కాంట్రాక్టర్ మరొక సబ్ కాంట్రాక్టర్‌కు, అతను మరొకరికి ఈ విధంగా అంచెలంచెలుగా యిచ్చారు. ఈ విధంగా 60 శాతం వరకు ఫండ్స్ మిస్‌యూజ్ అవుతున్నాయి. నేను ఈ విషయం నిరూపిస్తానని ఛాలెంజ్ చేస్తున్నాను.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి హర్షధ్వానాలు )

రు. 13,000 కోట్లు కావాలని రోశయ్యగారు అడుగుతున్నారు. కానీ వారు ఖర్చుచేయబోయేది రు. 6000 కోట్ల కంటే ఎక్కువ వుండదు. రు. 7000 కోట్లు భోంచేయబోతున్నారు. మీరు మీ పెద్దలు భోంచేయడానికి మమ్ములను ఆమోదించవలసిందిగా కోరుతూ మా ముందుకు రావడ.ం ఎంతవరకు సమంజసమో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. ఈ విధంగా అవినీతి, అక్రమాలతో నిండిపోయింది. మొన్న కల్వకుర్తి గురించి జనార్దనరెడ్డి ప్రశ్న వేశారు. మంత్రిగారు అంటారు ' ఎక్కడి నుండి తెచ్చావో కాగితం, ఆ కాగితం పంపిస్తే చెబుతాను' అని. ఇపిసిలో ఒకేసారి కాంట్రాక్టర్‌కు రేట్స్ డిసైడ్ చేస్తారు, మరొకసారి రేట్స్ డిసైడ్ చేయడం వుండదు. కాంట్రాక్ట్‌లోట ఒక క్లాజ్ పెట్టారు. ఇపిసి గురించి అనుభవం వున్న వారిని అడగండి. ఫైనల్‌గా ఆడిట్ ఆబ్జెక్షన్‌లో యిదంతా రెయిజ్ చేసినా వీరు పట్టించుకోవడం లేదు. 'స్టీల్ ధరలు, సిమెంట్ ధరలు, ఫ్యూయల్ ఛార్జెస్ అన్నీ పెంచుకుంటూ పోతున్నారు. రు. 50 వేల కోట్లు కాదు, లక్షల కోట్లు

దాటిపోతోంది. స్టార్ట్ చేసిన వాటికే, మహానుభావులు వున్న డబ్బు రెండేళ్లలో తినివేశారు. కల్వకుర్తిలో సర్జ్‌పూల్ కోసం రెండు వేల క్యూబిక్ మీటర్స్ సైజ్ తక్కువ చేసి డబ్బు వాపస్‌చేయడం యిష్టం లేక డబ్బు ఎడ్జస్ట్ చేస్తామని అన్నారు. ఒక్క క్యూబిక్ మీటర్‌కు ఆవిధంగా డబ్బు కొట్టేస్తూ వుంటే ప్రభుత్వం ఏమి చేస్తోంది? అసలు ప్రభుత్వం వుందా? రోశయ్యగారు రు. 13 వేల కోట్లకు చెక్ వ్రాసి శాసనసభ ఆమోదం చేస్తే , మీరు ఆ చెక్ కాంట్రాక్టర్స్‌కు యిస్తే, వారు అది పంచుకుంటారు. దమ్మున్నవారు ఎక్కువ తింటారు. వారే బిల్ చేసుకుంటారు. శక్తి, అధికారం వున్న వారు వారే చెక్స్ వ్రాసుకొని తినాలి. మంత్రిగారు వున్నారా? ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం వుందా? ప్రభుత్వంలో చెక్ చేసే వారు, చూసే వారు వున్నారా? నిలువు దోపిడీ చేసుకుంటూ, ఆ దోపిడీకి మమ్ములను సహకరించండి అని, యింకా రు. 13 వేల కోట్లకు ఆమోదం యివ్వండి అని మాట్లాడుతూ వుంటే, మేము ఏవిధంగా అంగీకరించాలో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

.కల్వకుర్తి లిఫ్ట్ –2 లో ఇ అండ్ యం .యం ఎక్విప్‌మెంట్ కొరకు రు. 164 కోట్లకు అగ్రిమెంట్ అయినారు. టెండర్ టైమ్‌లో ఎగ్రిమెంట్ చేసుకున్నారు. ఇప్పుడు రివిజన్ అని చెప్పి ఇ అండ్ యంయం ఎక్విప్‌మెంట్ రు. 231 కోట్లు చేసుకున్నారు. మేము అడిగితే మీకు ఎక్కడి నుండి వచ్చిందని అన్నారు. రైట్ టు యిన్‌ఫర్‌మేషన్ క్రింద మీ డిపార్ట్‌మెంట్ యిచ్చిన సమాచారం తీసుకొని శాసనసభలో ప్రశ్నిస్తే ' ఎప్పుడూ యిటువంటి మాటల్ మాట్లాడతారు' అంటూ దబాయిస్తారు. మీరు యిచ్చిన యిన్‌ఫర్మేషన్ ప్రకారమే పెంచారండీ అంటే ఏవిధంగా జరిగిందనేది వివరణ యివ్వవలసిన ప్రభుత్వం ఆ విధంగా చేయకపోగా ఎదురుదాడికి దిగుతున్నారు. దబాయించి మా నోళ్లు మూయించి, ఈసభలో సంఖ్యాబలం వుంది కాబట్టి, చప్పట్లు కొట్టే వారిని జమ చేసుకొని , వారు చప్పట్లు కొడుతూ వుంటే ఈవిధంగా రాష్ట్రంలో మీరు, మీ శాసనసభ్యులు దోపిడీ చేస్తున్నారు. ఈనాడు ఈ శాసనసభ పాస్ చేయకపోతే ఈ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. రు. 81 వేల కోట్లు ఈ బడ్జెట్ సమావేశాల్లో పాస్ చేస్తే తప్ప పాస్ కాదు. అందువల్ల బడ్జెట్ గురించి చదవండి, తెలుసుకోండి. పద్దులకు ఎలా కేటాయిస్తున్నారో, ఎలా ఖర్చు చేస్తున్నారో గమనించండి. ఒకటా , రెండా, వేల కోట్ల రూపాయలు లూటీ అవుతున్నాయి. దాన్ని కాపాడుకోవడానికి మీ పార్టీలో మీలోమీరైనా మాట్లాడుకోవాలని గౌరవసభ్యులకు తెలియజేశాను. ఇది ఓపెన్ లూటీ.

( బెల్ )

ప్రభుత్వం చేస్తున్న దోపిడీ. రు. 5, రు. 10 దొంగతనం చేస్తే జైల్లో పెడతారు. ప్రభుత్వం చేసే వేల, కోట్ల రూపాయల దోపిడీకి ఏమి శిక్ష వేయాలో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

కేటాయింపులు ఒక భాగం కాగా , యిరిగేషన్ సెక్టార్ మరొక భాగం . ఇరిగేషన్ సెక్టార్ అంతా టోటల్‌గా ముఖ్యమంత్రిగారి అనుసంధానంలో వుంటుంది. ఆయనే ఆర్కిటెక్ట్. ఆయనే ప్లానర్, ఆయనే కన్‌స్ట్రక్టర్, ప్రతిదీ ఆయనే రాష్ట్రంలో. ఇపిసి అంటే టోటల్‌గా రాజశేఖర రెడ్డి ఆలోచనా విధానం, ఆయన ఏదంటే అదే యిరిగేషన్ పాలసీ. ఈ రాష్ట్రంలో ఏ ఇంజనీర్ లేడు. డిజైన్ యిచ్చేవారు, ఎగ్జిక్యూట్ చేసే వారు లేరు. కాంట్రాక్టర్స్ ముఖ్యమంత్రి ఏది చెబితే అది చేయడం , ముఖ్యమంత్రి చెప్పిన రేటుకు తీసుకోవడం , ఏ పని చెబితే ఆ పని చేయడం తప్ప ఈ రాష్ట్రంలో ఏ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ లేదని తెలియజేస్తున్నాను.

మన రాష్ట్రంలో 2764 టియంసిల నీరు అందుబాటులో వుంది. మొత్తం భారత దేశంలో ఈవిధంగా 2764 టియంసి నీరు లభ్యంగా వున్న పెద్ద రాష్ట్రాలలో మనది ముఖ్య రాష్ట్రం . భగవంతుని దయవల్ల,

గోదావరి, కృష్ణ, పెన్నా జీవనదులు మనకు వున్నాయి. దాని ఫలితంగా 2764 టియంసి నీరు మనకు అందుబాటులో వుంది. ఇందులో 1480 టియంసి నీటి లభ్యత , ఎలకేషన్ గోదావరిలో మనకు వుంది. 811 టియంసి నీటి ఎలకేషన్ కృష్ణలో వుంది. కృష్ణా నదిపై యించుమించు చాలావరకు మనం ప్రాజెక్టులు చేపట్టాము. అక్కడ నీటి లభ్యత లేదు. సర్‌ప్లస్ వాటర్‌పై కూడా ప్రాజెక్టులు కట్టుకుంటున్నాము. మేము కొన్ని మొదలుపెట్టాము, మీరు కొన్ని మొదలుపెట్టారు. ఆ విధంగా ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. వీటిగురించి ఆలోచన చేయాలి. గోదావరి ద్వారా వున్న 1480 టియంసి నీటి లభ్యతలో యింతవరకు మనం వాడుకున్నది సగం నీరు మాత్రమే. మిగతా సగం గోదావరి నీరు సముద్రం పాలవుతోంది. గోదావరి ప్రవాహం బ్రహ్మాండంగా నిజామాబాద్ నుండి మొదలై తూర్పు గోదావరి వరకు పారుతూ, పుష్కలంగా నీటిని కలిగి వుంది. ప్రతిసారి గోదావరికి వరదలు వస్తూ వుంటాయి. గోదావరి నీటిని సద్వినియోగం చేయడం కోసం గోదావరి వాటర్ అథారిటీ ఒకదానిని ఏర్పాటుచేశాము. సర్వే జరిగింది. మిత్రులు షబ్బీర్ సభలో లేరు. ఆయన నిన్న ఒక స్టేట్‌మెంట్ యిచ్చారు. దేవేందర్ గౌడ్‌కి ఏమి తెలుసు? నీటి గురించి ఏమీ తెలియదు. ప్రాణహిత పేరు, అడ్రెస్ చెప్పమనండి అని అన్నారు. వారు సభలో వుంటే అడ్రెస్ గురించి అడుగుతాను. గోదావరి వాటర్ అథారిటీలో నేను కూడా సభ్యుడిని. గౌరవ ముఖ్యమంత్రిగారు ఛైర్మన్‌గా మేమంతా సభ్యులుగా వున్నాము. టోటల్ ఎవైలబిలిటీ ఆఫ్ వాటర్ , దాన్ని ఎలా యియర్‌మార్క్ చేయాలి, ఎట్లా ప్రాజెక్ట్‌లు చేపట్టాలనే అంశంపై ఆనాడు ఐడెంటిఫై కూడా చేశాము. దానిలో అంతర్భాగంగా చాలా ప్రాజెక్టులు, గుత్పా, అలీసాగర్ మొదలైనవి చేపట్టడం కూడా జరిగింది. నిజాంసాగర్ నిజమాబాదులో ఎండిపోయింది. నిజాంసాగర్ ఆయకట్టుకు నీరు యివ్వాలని గుత్పా, అలీసాగర్‌లను, శ్రీరాంసాగర్ నుండి ఎత్తిపోతల ద్వారా యిచ్చేవిధంగా చేపట్టడం జరిగింది. తరువాత ఫ్లడ్ ఫ్లో కెనాల్ తీసుకున్నాము.

మ. 12.10

ఆ తరువాత క్రిందకు వస్తే ఎల్లంపల్లి, దీనికి సంబంధించి డిటెయిల్డ్ యిన్వెస్టిగేషన్ జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత టెండర్స్‌ను కాల్‌ఫర్ చేయడం జరిగింది. వర్క్ మొదలయిందని చెబుతున్నారు. ఇచ్చంపల్లికి సంబంధించి యింటర్ స్టేట్ డిస్‌ప్యూట్స్ వున్నందున, వెయిట్ చేయడం కంటే ఎత్తిపోతల ద్వారా చేసుకోవడం మంచిదని ఎత్తిపోతల పథకాలు మొదలుపెట్టాము. అది సక్సెస్ అయినాక కాన్ఫిడెన్స్ వచ్చి దేవాదుల మొదలుపెట్టాము. గోదావరి పైన కొన్ని ప్రాజెక్టులు మొదలుపెట్టాము. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వున్న పనులు స్పీడప్ చేస్తుందని భావించాము. ఉన్న నిధులలో నూటికి 50 శాతం యిరిగేషన్ సెక్టార్‌కు మలుపుతున్నారు. మేజర్ షేర్ యిరిగేషన్ సెక్టార్‌కు పోతున్నందున మేము కొన్ని ఎక్స్‌పెక్ట్ చేశాము. కానీ ఏమి చేస్తున్నారు వీరు? ఈనాడు గోదావరి బెల్ట్‌లో వున్న వెనుకబడిన తెలంగాణా జిల్లాల పరిస్థితి ఏమిటి? గోదావరి నీరు తీసుకురావడానికి వారు చేస్తున్న కార్యక్రమం ఏమిటో మంత్రిగారు చెప్పి వుంటే సంతోషించే వారము. ఈనాడు జరుగుతున్న పనులను రెవ్యూ చేస్తే ఒక విషయం బోధ పడుతుంది. గుత్పా, అలీసాగర్ మేము మొదలు పెడితే యింతవరకు అతీ లేదు, గతీ లేదు. అప్పటికే చాలా పనులు అయినాయి, ఎప్పుడో పూర్తి కావలసిన పని. ఇప్పటికీ ఈ ప్రభుత్వం గుత్పా, అలీసాగర్‌లను కంప్లీట్ చేయలేదు. పైన మహారాష్ట్రలో బాబ్లీ బ్రహ్మాండంగా పని చేస్తోంది. బాబ్లీ ప్రాజెక్టును కడుతున్నారని మేమంటే, యిదే యిరిగేషన్ శాఖ మంత్రిగారు, కాంగ్రెస్ పార్టీ వారు ' తెలుగుదేశం వారికి పనీ, పాట లేదు. వారు చెక్ డ్యామ్ కడుతూ వుంటే , బాబ్లీ వల్ల ఏదో పుట్టి మునుగుతుందని చెబుతున్నారు' అని అన్నారు. ఇది గుడ్డి ప్రభుత్వం, బాధ్యత లేని ప్రభుత్వం అని మా ఎంఎల్‌ఏలం అందరం బస్ వేసుకొని బాబ్లీ దగ్గరకు పోయినాము. అక్కడ గొడవ కూడా జరిగింది. అయినా భయపడకుండా బాబ్లీకి పోయి ఫోటోస్ తీసి, వీడియో కాపీస్ చేసి

ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్లాము. పర్సనల్‌గా ముఖ్యమంత్రిని కలిశాము. ముఖ్యమంత్రిగారూ, మేము రాజకీయం చేయవలసిన అవసరం లేదు. ఇది తెలంగాణాకు కొంతమేరకైనా నీరు అందిస్తున్న శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ సమస్య. వారు బ్రహ్మాండంగా కడుతున్నారు. బాబ్లీకి సంబంధించి శ్రద్ధ తీసుకోండి, ఆ ప్రభుత్వాన్ని అడగండి అని వారికి ఫోటోస్ కూడా యిచ్చాము. వారు నిలుపుదల చేయిస్తాము అంటే మేము నమ్మాము. మన రాష్ట్రంలో, కేంద్రంలో, మహారాష్ట్రలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలే వున్నాయి. కాబట్టి నిలుపుదల చేయిస్తారేమో అనుకున్నాము. ఎంత దుర్మార్గం అంటే , శ్రీరాంసాగర్ క్రింద కాంపెన్‌జేషన్ యిచ్చిన ఏరియాలో వారు ప్రాజెక్టు కడుతూ వుంటే ఈ ప్రభుత్వం కళ్లు మూసుకొని వుంది. ఈనాడు ఆ ప్రాజెక్టు పూర్తి అయింది. నిన్న సుప్రీంకోర్టు జడ్జిమెంట్ సందర్భంగా, స్టే కావాలని అడగడానికి భయపడుతూ నిలబడ్డారు. వారు స్టే యివ్వము అని చెప్పారు. బాబ్లీ కంప్లీట్ అయింది. ఏ కొద్దిగా మిగిలి వున్నా కంప్లీట్ చేస్తున్నారు. బాబ్లీ తరువాత శ్రీరాంసాగర్ పరిస్థితి ఏమిటి? మహారాష్ట్ర లోని బాబ్లీ 60 టియంసి నీటి కోసం కడుతున్నారు. శ్రీరాంసాగర్ 90 టియంసి , అందులో 60 టి యంసి పోతే శ్రీరాంసాగర్ పరిస్థితి ఏమిటి? శ్రీరాంసాగర్ ఎండిపోయిన తరువాత తెలంగాణా పరిస్థితి ఎలా వుంటుందో ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను.

( బెల్ )

బాబ్లీ పైన ప్రాజెక్ట్ కట్టిన తరువాత ఫ్లడ్ ఫ్లో కెనాల్ పరిస్థితి ఏమిటి? దానికి నీరు ఎక్కడిది? శ్రీరాంసాగర్‌కే నీరు లేనప్పుడు ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు ఎక్కడి నుండి వస్తుంది? క్రిందికి వస్తే ఫేజ్ – 2, యస్‌ఆర్‌యస్‌పి కాల్వల తవ్వకాలు నడుస్తున్నాయి. ఫేజ్ – 2 కి నీరు ఎక్కడిది? ఫేజ్–2 కి నీరు ఎక్కడిదో చెబితే నేను నా ఉపన్యాసం బంద్ చేస్తాను. యస్‌ఆర్‌యస్‌పి ఫేజ్– 2 కి ఫలానా చోటి నుండి నీరు యిస్తామని చెప్పమనండి. అక్కడక్కడ కూడా నీరు లేదు. ఆనాడు ఎల్లంపల్లి మొదలుపెట్టవలసిందిగా మేము చెప్పాము. 63 టియంసి నీరు ఎలకేషన్ వుంది కనుక యిబ్బంది లేదు. సర్‌ప్లస్ కాదు , ఎస్యూర్డ్ వాటర్ వున్నందున చేపట్టాలని మేము అడుగుతే 12 టియంసి కొరకు వర్క్ మొదలుపెట్టారు. కాల్వలు లేవు, కాల్వలు లేని ఎల్లంపల్లి . మేము శాసనసభలో మాట్లాడినప్పుడు వెళ్లి చూసిరండని చెబితే, వెళ్లి చూస్తే ' ఎక్కడ వేసిన గొంగడి అక్కడే' అన్న చందంగా వుంది ఎల్లంపల్లి. ఎల్లంపల్లికి సంబంధించి 63 టియంసి నుండి 120 టియంసి చేసి కట్టాలని అడుగుతే, వారు యన్‌టిపిసికి నీరు యివ్వడం కోసం చేస్తున్న ప్రయత్నంతప్ప మరొకటి కనిపించడం లేదు. ఈ ప్రాంతానికి నీరు యిచ్చే చిత్తశుద్ధి వారికి లేదు. రు. 100 కోట్లు కొట్టేశారు. ఎల్లంపల్లి మీద డిబేట్ చేసి మేము గట్టిగా వేధిస్తే , వారు రకరకాలుగా మాట్లాడారు. లోకాయుక్త మీ వారికి నోటీసులు యిచ్చింది. మీరు చేతులు కట్టుకొని వారి ముందు నిలబడ్డారు. లోకాయుక్త ఏమి చెప్పింది?

శ్రీ యన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు): అధ్యక్షా, వన్ మినిట్. ఆయన ఏమి మాట్లాడుతున్నారు సర్? 17 రోజులు చర్చ జరిగిన తరువాత ఫ్యాబ్రికేటెడ్ డాక్యుమెంట్స్ ఆయన పెట్టారని ఋజువైన తరువాత ఆ విధంగా మాట్లాడడం శోచనీయం . నోటీస్ యిస్తే ప్రభుత్వం అవసరమైన వాటికి సమాధానం యిస్తుంది. 17 రోజులు చర్చ జరిగింది. మీరు ఫ్యాబ్రికేటెడ్ డాక్యుమెంట్స్ యిక్కడ పెట్టి , యింకా మాట్లాడుతే ఎలా? ఆనాడు డాక్యుమెంట్స్ చూడకుండా పారిపోయి యిప్పుడు ఈ విధంగా మాట్లాడుతే ఎలా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్: కిరణ్‌కుమార్ గారు, యిక ఈ ఆర్గ్యుమెంట్‌లో పస లేదు. చాలా ఆర్గ్యుమెంట్స్ చేశారు. అందులో దమ్ము, పస లేదమ్మా. దాని గురించి ఎక్కువ అనవద్దు. మీరు మసిపూసి,

మారేడు కాయ చేసే పద్ధతిని అవలంబించినా లోకాయుక్త ఖచ్చితంగా తప్పు చేశారని ప్రిలిమినరీగా రుజువు చేసింది. రు. 400 కోట్లు తిన్నారు అని చెప్పి నోటీసులు యిచ్చి ఎక్స్‌ప్లనేషన్ అడగడం జరిగింది.

( ' షేమ్, షేమ్' అంటూ తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి నినాదాలు )

అందులో ప్రైమా ఫసీ వున్నట్లుగా వారు నిర్ధారణకు రాకపోతే మీ ఆఫీసు వారికి నోటీసు ఎందుకు యిస్తారు? You must know Law. మీకు తెలిసే వుంటుంది. వారు నిర్ధారణకు వచ్చారు. మీరు లోకాయుక్తలో తప్పించుకున్నా, హైకోర్ట్, సుప్రీం కోర్టు వున్నాయి. న్యాయస్థానాల్లో యిదే ఎల్లంపల్లి వల్ల రెండు సంవత్సరాల్లో మీకు ఉరి పడకపోదు, నేను చూస్తాను. ఎల్లంపల్లిలో రు.400 కోట్లు తిన్నారు, తిన్నారు, తిన్నారు, ఈమాట వందసార్లు అంటాను. ఖచ్చితంగా నిరూపించి తీరతాను ఎక్కడైనా సరే. మీరు తప్పించుకోలేరు. మీకు భజనపరులు వున్నందున మా నోళ్లు మూయించగలరేమో గాని అల్టిమేట్‌గా తప్పకుండా మీరు దానికి మూల్యం చెల్లించక తప్పదు. దేవాదులకు 12.5 టియంసి నీరు కేటాయించారు. 50 టియంసి నుండి 12.5 టియంసికి నీరు తగ్గించారు. ఈ విధంగా చేస్తే గోదావరిలో 1480 టియంసి నీరు ఎలకేషన్ వున్నా ఈ ప్రాంతానికి నీరు రాదు. ప్రతి ఒక్క ఎకరా భూమికి నీరు యిస్తామని ముఖ్యమంత్రి చెబుతున్నారు.

మ.12-20

తెలంగాణాలోని ప్రతి ఎకరాకు నీరు ఇస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. గొప్పలు మాత్రమే చెప్పుకుంటున్నారు. ఇప్పుడు ఇరిగేషన్ శాఖామంత్రిగారు సభలోకి వచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా మినహా మిగతా తెలంగాణా ప్రాంతానికి గోదావరి నీరు ఇవ్వడానికి అవకాశముంది. నీరు పుష్కలంగా ఉన్న నది గోదావరి. ఇప్పటికీ కేటాయింపులకు పోను మిగులు జలాలున్న నది. 12 టీఎంసీలతో మీరు చేపట్టిన ఎల్లంపల్లి గానీ, 12.5 టీఎంసీలతో చేపట్టిన దేవాదుల గానీ మొత్తం 24 టీఎంసీలతో తెలంగాణాలోని ప్రతి ఎకరాలకు ఎలా నీరిస్తారో దయచేసి వివరిస్తే మేం నిజంగా చెవుల్లో పూలు పెట్టుకొని వింటాం . (బెల్) స్పీకర్ సార్, అసలు విషయం ఇంకా ఉంది. ఇంకొక గంట సమయమివ్వండి. కాబట్టి మీరు నీరు ఏవిధంగా ఇస్తారో చెప్పాల్సిందిగా కోరుతున్నాను. ఈనాడు నీరు చేపడుతున్న కార్యక్రమాలను చూస్తే గుత్ప – ఆలీ సాగర్ గురించి కొత్తగా నీటి వనరులు ఏమైనా క్రియేట్ చేస్తున్నామా? మనకున్న వనరుల నుంచే నిజామాబాదు జిల్లాకు ఇస్తున్నాం . నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా ఫ్లడ్ ఫ్లో కెనాల్ పరిస్థితి అందరికీ తెలుసు. శ్రీరాంసాగర్‌ను ఎండ పెడుతున్నారు. అటువంటి కార్యక్రమాలు మీరు చేస్తున్నారు. మీకు ఇంక ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు నీరెలా వస్తుంది? దిగువ ప్రాంతంలో ఏ ప్రాజెక్టు నిర్మించి నీరు ఇస్తారో? మేం ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టాలని కోరాం . అప్పుడు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ వారు ఇచ్చిన రిపోర్టును స్పీకర్‌గారికి అందజేశాం . వారు తీసుకొని చూసి బ్రహ్మాండంగా ఉందని చెప్పి, ఇది మా ఆలోచనా విధానంలో పుట్టిందని చెప్పారు. మీ ఆలోచనలైనా, మా ఆలోచనలైనా మాకు అభ్యంతరం లేదు. ప్రాణహిత నీరు వస్తే ఫ్లడ్ ఫ్లో కెనాల్ రాదు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: మీరెంత మాట్లాడినా అన్నింటికి సమాధానాలు చెప్పగలిగే అవకాశం ఉంది. చాలా సందర్భాలలో సమాధానం చెప్పాం . మీరు చెప్పిందే చెబుతున్నారు. అధ్యక్షా, పదేళ్లలో 1700 కోట్ల రూపాయలు కూడా నీటిపారుదల శాఖకు ఖర్చు పెట్టలేనివారు 5 టీఎంసీల కొరకు 900 కోట్ల రూపాయలతోటి పునాదిరాయి వేసినవారు 12 టీఎంసీలు, అన్ని టీఎంసీలు, ఇన్ని టీఎంసీలు అంటున్నారు. రెండున్నర సంవత్సరాలలో ఇరవై కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు తయారుచేసి పనులు జరుగుతుంటే వారు మాట్లాడుతున్న తెలంగాణా ప్రాజక్టుల మీద 58 శాతం డబ్బు ఖర్చు పెడుతుంటే ప్రతిపక్షాలవారు మేమేమీ

చేయనట్లు మాట్లాడుతున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు గురించి ఇంకా ఎన్ని రోజులు మాట్లాడుతారు? ఈ సభలోనే 18 రోజులు వారు ఏమి మాట్లాడారో ప్రజలు చూశారు, వారి నాయకులు మాట్లాడినది కూడా ప్రజలకు తెలుసు. intentional, deliberated and strategic . ఇది కూడా intentional, deliberated and strategicగా మాట్లాడుతున్నారు. అంతే తప్ప ఇందులో ఏమీ లేదు. వారేదో అన్నారని, వివరణ కోరినంత మాత్రాన నేరం మోపినట్లుగా ప్రచారం చేయడం ఏమిటి? వారికి అవకాశం ఉన్నప్పుడు ఏనాడూ ప్రాజెక్టుల గురించి మాట్లాడలేదు, ఏనాడూ కార్యక్రమాలు చేపట్టలేదు. 5 టీఎంసీల నీరు ఇచ్చే గతి కూడా లేదు. వారిప్పుడు మాట్లాడుతున్నారు. ఇది గనుక నిజమే అయితే నేను ఒకటే మాట మాట్లాడతాను. బీఏసీలో మీరు ఇరిగేషన్ శాఖను మొదటి పద్దుగా చర్చించే అవకాశాన్ని ప్రక్కకుపెట్టి నాల్గవ అంశంగా ఎందుకు తీసుకపోయారు. ఆ విషయంలో మేం పోలేదు. మీ కోరికను మేం మన్నించాం . నిన్న గాక మొన్న మన గౌరవ మిత్రులు, శాసనసభ్యులు ఆరోపణలుచేసి కాగితాలు స్పీకర్‌గారికి ఇవ్వకుండా బయటికి వెళ్లిపోయారు.

డా. ఎన్. జనార్ధనరెడ్డిః స్పీకర్ సర్, నాకు ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి. మంత్రిగారు నా మీద అభియోగం మోపారు. నాకు అవకాశమివ్వండి.

ఛైర్మన్ః నా దగ్గర ఇవన్నీ కుదరవు. సభలో మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడానికి. దేవేందర్‌గౌడ్‌గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, ఇంత కంటె అన్యాయం ఇంకేమీ లేదు. ఆ రోజు ప్రశ్నోత్తరాలు జరుగుతున్నప్పుడు నేను కూడా ఉన్నాను. నేను ఇంతకు ముందే చెప్పాను. ఆ సమయంలో మంత్రిగారు సభలో లేరు. మా పార్టీ శాసనసభ్యులు రేట్ల పెంపుపై అడిగారు. ఒకేసారి 164 కోట్ల రూపాయల నుంచి 231 కోట్ల రూపాయలకు పెంచి ఒకే రాత్రి తినేశారు. ఇప్పుడు కాగితం గురించి చెబుతున్నారు. మేం ఆ కాగితాన్ని రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ కింద తీసుకొచ్చినదే. ఆ కాగితం ఎవరో ఇవ్వలేదు, ప్రభుత్వం వారిచ్చిన కాగితమే. వారికి స్పీకర్‌గారి ద్వారా పంపించాం . వారికి చూసే, వినే, చదివే ఓపికలేదు. కాంట్రాక్టులు, బిల్లులు వీటితోనే బిజీగా ఉన్నారు. అడ్వాన్సులు, బిల్లులు ఎందకంటే మార్చి వస్తోంది కదా.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, ప్రశ్నోత్తరాల సమయంలో ఆరోపణలు చేసినప్పుడు ఆ రోజు నుంచి ఈరోజు వరకు ఇవ్వలేదు. మేం ఏదో బిజీగా ఉన్నామని ఇప్పుడు అంటున్నారు. వారు ఇస్తే ఇవ్వడానికి మేం సిద్ధంగా ఉన్నాం . ఇటువంటి ఆరోపణలు మానుకోమని కోరుతున్నాను. కాకమ్మ కథలు చెప్పకండి. మేం సమాధానాలు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం . 165 కోట్ల నుంచి 231 కోట్ల రూపాయలకు పెంచామని ఆరోపిస్తున్నాను. నామినేషన్ మీద మీ హయాంలో ఇచ్చారేమో నాకు తెలియదు కానీ ఇప్పుడు మాత్రం ఈపీసీ కాంట్రాక్టులో ఒప్పందాలకు విరుద్ధంగా ఏ ఒక్క ప్యాకేజీలో, ఎక్కడా కూడా ఒప్పందాలకు అతీతంగా ఇవ్వలేదనే సంగతి చాలా స్పష్టంగా చెబుతున్నాను.

డా. ఎన్. జనార్ధనరెడ్డిః అధ్యక్షా, గౌరవ మంత్రిగారికి స్పీకర్‌గారి ద్వారా Right to Information Act కింద తీసుకొన్న పేపర్లు E&M Equipment Lift Irrigation II కల్వకుర్తిలో 164 కోట్ల రూపాయలకు అగ్రిమెంట్ చేసుకొని రేట్ కోట్ చేసుకొని రివైజ్డ్ పేమెంట్ షెడ్యూలులో 231 కోట్ల రూపాయలకు పెంచి 67 కోట్ల రూపాయలు దోచుకున్న విషయాన్ని నేను మొత్తం పేపర్లు స్పీకర్ ద్వారా మంత్రిగారికి ఇచ్చాను. 231 కోట్ల

రూపాయలకు అంచనాలు పెంచినట్లుగా నిరూపితమైతే మంత్రిగారు రాజీనామా చేస్తారా? లేకపోతే నిరూపించలేకపోతే నేను రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నాను. మరి వారు కూడా రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

ఛైర్మన్: దేవేందర్‌గౌడ్‌గారూ, మీకు కేటాయించిన సమయం అయిపోయింది. ఇంతకు ముందు ఆయన మాట్లాడారు.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, అయిపోయింది నా టైం కాదు అధ్యక్షా. మంత్రిగారిది, మంత్రివర్గానిది, ప్రభుత్వానిది టైం అయిపోయింది. ఆల్ రెడీ వారికి డేంజర్ బెల్స్ కొడుతున్నాయి. వారేమి చెబుతారో నేను ఎక్స్‌పెక్ట్ చేయను. మంత్రిగారు చాలా మాట్లాడారు. స్లడ్జ్ పూల్ తవ్వడానికి కల్వకుర్తి లిఫ్ట్ పథకం – 3 లో మొదట అనుకొన్న ప్రకారం రెండు వందల ఎనభై రూపాయలనుంచి హార్డ్ రాక్‌వలన హెవీ వర్క్ ఉన్నదని ఇప్పుడు రెండు వేల రూపాయలు ఇస్తున్నారు. (బెల్) సార్, అసలు విషయం ఇంకా స్టార్ట్ కాలేదు. ఈ ప్రాంతానికి నీరు రావాలంటే ప్రాణహితకంటే వేరే గత్యంతరం లేదు. దానికొరకు మేం పాదయాత్ర చేస్తూ బయలుదేరాం . ఆ విషయమై మేం ఇక్కడ సభలో కూడా చెప్పాం . ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ నుంచి ఇంజనీర్లు కూడా వచ్చారు. మేం అనేక విధాలుగా మాకున్నటువంటి ప్రజాస్వామ్య పద్ధతల ద్వారా ఉద్యమాలు చేపట్టి ముందుకు పోతూ ప్రభుత్వ మొండివైఖరికి నిరసనగా మేం పాదయాత్ర చేశాం . ఆ సందర్భంలో ఈ మంత్రిగారు మా వెనకాల శుద్ధి యాత్ర ప్రారంభించారు. ఆ విధంగా శుద్ధి కార్యక్రమాలు చేసే సమయంలో మేం ప్రాణహిత చేపడుతుంటే మీకెందు అభ్యంతరమని మమ్మల్ని ప్రశ్నించారు. ఆ ప్రాజెక్టు గురించి ఇంతవరకు కనీసం సర్వే కార్యక్రమం అయినా నిర్వహించారా? మీరు సర్వే కూడా నిర్వహించలేదు. ఇదెంత దుర్మార్గం . ఈ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో నీరురాని ప్రాజెక్టులు వెనుకబడిన తెలంగాణాలో చేపడతారా? ఈ ప్రాజెక్టులకు పర్మిషన్లు వచ్చి ఈ ప్రాంతానికి నీరు వస్తుందా?
మ 12.30

మీకు మొత్తం పూర్తిగా ఫైనాన్స్ వస్తుందా అక్కడ నుంచి? ఈ రోజు మనకు వచ్చే గోదావరి వాటర్ తీసుకురావడానికి అవకాశం ఉన్నా ఆ ప్రాజెక్టు చేపట్టమంటే మాత్రం చేపట్టకుండా కుంటిసాకులు చెప్పి పక్కన పెడుతున్నారు. ఏదో ఒక రకంగా ఈ ప్రాంతంలో ఖర్చు అయిపోతున్నది అన్నట్లు నేను ఇంతకు ముందు చెప్పి నట్లు ఈ ఎల్లంపల్లిలో తినేయడానికి లేదా మీకు ఉన్న ప్రాజెక్టులలో డబ్బు తినేయడానికి ఈ డబ్బు ఖర్చు పెడు తున్నారు తప్ప రెండవది లేదు. ఎంతో బాధాకరమైన విషయం. ఈ రోజు మొత్తం 7, 8 జిల్లాల్లో అక్కడ నీళ్లు లేని పరిస్థితి ఉంది. ఒక్కో ప్రాంతంలో ఒక్కో దగ్గర పోతుంటే మేము ఆ రోజు పాదయాత్ర చేసినప్పుడు చూశాము. బహుశా ముఖ్యమంత్రి గారు కూడా ఆరోజు అపోజిషన్ లీడర్‌గా వారూ పాదయాత్ర చేశారు. అప్పుడు వారు కూడా చాలా విషయాలు తెలుసుకున్నారు. తెలుసుకున్న తరువాత వారు ఎంతో మార్పులు తెస్తారని మేము అనుకున్నాము. ఒక విలేజ్‌లో ఒక ఇంటికి పోయాము. ఎంతో బాధాకరమైన విషయం వారు చెప్పారు. నేను అప్పర్ మానేరు ఏడాది లోపట నింపేస్తాను అని ఇదే రాజశేఖర రెడ్డి గారు ఆ రోజులలో చెప్పారని అక్కడ ప్రజలు చెప్పినారు. అయితే ఊర్లలోకి పోతే సగం ఊళ్లు లేవు. మీరు ఆ రోజు చేపట్ట లేకపోయిరి అని మమ్ములను కూడా సమన్ చేశారు. నేను ఒప్పుకున్నాను ఆ విషయం కూడా. ఈ ప్రభుత్వం వచ్చింది. వేల కోట్లు మాట్లాడుతున్నది. మాకు గ్రామాలలో ఇప్పటికీ నీళ్లు లేవు. ఒక ఇంటి దగ్గరకు పోతే తాళం ఉంది. ఎక్కడకు పోయారు అంటే ఆ తల్లి చెబుతోంది. కొడుకు బొగ్గు బావి దగ్గరకు పోయాడంట.

ఇంకో ఇంటికి పోతే ముంబయ్ పోయే. ఇంకో ఇంటికి పోతే దుబాయ్ పోయే. ఈ బావుల చుట్టూ తిరుగు కుంటూ బావులలో పడుకుంటూ ఉన్నటువంటి ఈ పరిస్థితి ఉన్న ప్రాంతాలలో నీళ్లేమో గోదావరి పక్కకు పోతోంది. ఆ గోదావరి వాటర్ తీసుకు రావడానికి ఈ బడ్జెట్‌లో సగం బడ్జెట్ కేటాయింపులు చేసుకున్నటు వంటి మీ ప్రభుత్వం మీరు గోదావరి పైన ప్రాజెక్టులు చేపట్టకుండా ఏ విధంగా మీరు నిర్లక్ష్యం చేస్తున్నారో ఇప్ప టికీ మీరు ఇంకా ఏ విధంగా మోసం చేయాలని చూస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారు. తప్పనిసరిగా తగిన విధంగా మీకు బుద్ధి చెబుతారని చెప్పి మీకు తెలియజేస్తున్నాను. మనకు గోదావరి పరిస్థితి ఆ విధంగా ఉంది.

ఇప్పటికి కూడా ఇంకో బాధాకరమైన విషయం ఏమంటే – ఒకవైపు ఉన్నటువంటి ప్రాణహితకు సర్వే జరగడం లేదు. రెండవ వైపు మాత్రం దుమ్ముగూడెం ద్వారా మొత్తం టైల్ పాయింట్ వరకు నీళ్లు తీసుకుపోవా లని చెప్పి ఈ గోదావరి నీళ్లు మలపడానికి మాత్రం సర్వే బ్రహ్మాండంగా చేయిస్తున్నారు. ఇది ఎంత దుర్మార్గం అధ్యక్షా? ఈ పరీవాహక ప్రాంతంలో నీళ్లు ఇవ్వకుండా, మీరు వెనుకబడ్డ ప్రాంతంలో నీళ్లు ఇవ్వకుండా మీరు ఏదో విధంగా మసిపూసి మారేడు కాయ చేసి 24 టిఎమ్‌సిలతో ప్రతి ఎకరానికి నీరు ఇస్తామని చెప్పుకుంటూ మోసం చేసుకుంటూ రెండవ వైపు గోదావరి నుంచి నీళ్లు మలుపుకుపోయే ప్రయత్నం ఏదైతే చేస్తున్నారో ఈ పరిస్థితి చాలా దుర్మార్గమైన పరిస్థితి. ఈ పరిస్థితి ఇప్పటికైనా ప్రభుత్వం మానుకోవాలి. ఉన్న దుమ్ముగూడెం స్టార్ట్ చేయండి. దానిని మీరు తెచ్చి ఖమ్మం జిల్లాకు నీళ్లు ఇవ్వాలి. గోదావరి వాటర్‌ను ముందు ఈ పరీవాహక ప్రాంతానికి ఇవ్వకుండా మలుపుకుపోయే ప్రయత్నం ఏది చేసినా మేము ఒప్పుకునే పరిస్థితి లేదు. ఇంకా ఉద్యమం ఉధృ తం అవుతుంది. మీరు ఏదో నవ్వులాటక్రింద అనుకుంటున్నారు. ఉద్యమం ఉధృతం చేసి ఈ ప్రభుత్వం పైన తప్పని సరిగా తగిన విధంగా చేస్తాము. ఎన్నికలు రాక తప్పదు.

*(శ్రీ నాదెండ్ల మనోహర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)*

ఆ టైము లోపల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఒక్కసారి విశ్లేషణ చేసుకోవాలని చెప్పి నేను చెప్పదలచుకు న్నాను.

కృష్ణా వాటర్‌కు వచ్చినట్లయితే కృష్ణ పైన మేము చెప్పినట్లు ఉన్న నీళ్లు అందరమూ వాడుకున్నాము. ప్రాజెక్టులు చేపట్టాము. ఏదైనా సర్‌ప్లస్ వాటర్ ఉన్న చోట ఈ ప్రాజెక్టులు చేపడుతున్నాము. అయితే పోతిరెడ్డిపాడు మొదటి నుంచి కాంట్రవర్సీ సబ్జెక్ట్. ఈ ప్రభుత్వం ఎంత తప్పుదారి పట్టిస్తున్నదంటే పోతిరెడ్డి పాడు ఆల్ పార్టీ మీటింగ్‌లో అందరూ ఒప్పుకున్నారు. అందరూ ఒప్పుకున్న దాని ప్రకారంగా మేము చేస్తు న్నాము అని తప్పుడు సమాచారం ఈ హౌకు ఇస్తున్నారు. నేనే అధ్యక్షా. నేనే లీడ్ చేశాను మా పార్టీ డెలిగేష న్‌కు. మేము వాకౌట్ చేసి వచ్చాము. మీకు ఒక జల విధానం లేదు. మీరు జిల్లాల మధ్య తగాదాలు పెడుతు న్నారు అని మేము వాకౌట్ చేసి వస్తే తరువాతనేమో అందరు ఆల్ పార్టీ మీటింగ్ అయిపోయింది కనుక 40 వేల నుంచి 44 వేలకు పెంచుతున్నాము అని చెప్పి ఆ విధంగా మొత్తం పోతిరెడ్డి పాడు నుంచి నీళ్లు తీసుకుపో తున్నారు. 841 లోనే మీరు ఏ విధంగా అక్కడ నుంచి నీళ్లు తీసుకుపోతారు? ఇక్కడ ముఖ్యమంత్రి గారు కూడా ఉన్నారు. మినిస్టర్ గారు చెప్పాలి . ఎక్కడైనా ఈ ప్రపంచంలో ఫ్లడ్ వాటర్, అస్యూర్డ్ వాటర్ రెండూ ఒకటే కాలువ నుంచి పోతే మీరు అస్యూర్డ్ వాటర్ రిలీజ్ చేసినప్పుడు ఫ్లడ్ వాటర్ ఎలా కంట్రోలు చేస్తారు? ఏ విధంగా కంట్రోలుచేస్తారు? కాస్త చెప్పండి. I am totally a layman. I am not an engineer. Let me know because you are an engineer. ఫ్లడ్ వాటర్‌ను, అదే విధంగా అస్యూర్డ్ వాటర్‌ను ఒకే కాలు వతో ఎలా తీసుకుపోతారు? ఏ టెక్నిక్ వాడతారు? ఒకసారి మీరు నాకు వివరణ ఇవ్వాలని చెప్పి తెలియజేసు

కుంటున్నాను. 841 లో మీరు మొత్తం మద్రాసుకు నీళ్లు కాని అదే విధంగా నీళ్లు అక్కడ నుంచి అస్యూర్డ్ వాటర్ తీసుకుపోతారు. అదే విధంగా మీకు కావలసిన ఫ్లడ్ వాటర్ కూడా పోతిరెడ్డి పాడు నుంచి తీసుకుపోతా రు. 841 లోపల మీరు ఏదైతే అస్యూర్డ్ వాటర్ పెడుతున్నారో ఫ్లడ్ వాటర్‌కు కావాలంటే 881 లో పెట్టండి. మీకు నాగార్జున సాగర్ నిండిన తరువాత ఆ తరువాత శ్రీశైలం నిండగా అప్పుడు కదండీ మీరు ఫ్లడ్ వాటర్ సంగతి మాట్లాడవలసింది. మీరు ఇది రాగానే 841 లోనే రిలీజ్ చేయడం మొదలు పెడితే క్రింది ఆయకట్ పరి స్థితి ఏమి కావాలి? క్రింది ఆయకట్ పరిస్థితి ఏమవుతుందో మీరు ఒకసారి ఆలోచన చేయమని చెప్పి కోరుతు న్నాను. నేను రెండు సంవత్సరాల క్రితమే చెప్పాను. మొత్తం నిజాంసాగర్‌కు పట్టిన గతే నాగార్జున సాగర్‌కు పట్టబోతున్నది. అక్కడ కూడా నిజాంసాగర్‌లాగా ఎండగట్టబోతున్నారు. ఆ విధమైన నదీ జలాలలో క్రింది వాళ్ల మధ్య తగాదాలకు అంకురార్పణ చేశారు. ~~ఈనాడు~~ పనులు ఎట్లా జరుగుతున్నాయి అధ్యక్షా? ఒక కిలో మీటరు వరకు ఇష్టానుసారంగా పనులు జరుగుతున్నాయి. రాత్రింబవళ్లు పనులు జరుగుతున్నాయి. ఒక డెలిగేషన్ వెళ్లి చూద్దాము. అసలు 481 లో పెడుతున్నారా? 430 లో పెడుతున్నారా? 440 లో పెడుతు న్నారా? ఎవరికీ తెలియదు. ఆ విధంగా మీరు ఉన్న నీళ్లను అంతా ఒక నది యొక్క పరీవాహక ప్రాంతం నుంచీ పెన్నా పరీవావాక ప్రాంతానికి ఇంత పెద్ద నదిని మీరు మలుపుకుపోయే ప్రయత్నం ఏదైతే చేస్తున్నారో ~~ఈ~~ పరిస్థితి ఇది ఎంతవరకు జస్టిఫైబులో మీరు ఒకసారి చెప్పాలని చెప్పి మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఇంత వరకు కనీసం జల విధానం లేదు. సమగ్రమైన జల విధానం లేదు. ట్రిబ్యునల్‌లో సరిగా ఆర్గ్యుమెంట్స్ లేవు. ఇప్పటికీ ట్రిబ్యునల్ కాన్‌స్టిట్యూట్ అయి ఉన్నది. ట్రిబ్యునల్‌లో రోజుకో విధంగా మాట్లాడుతున్నారు. మీకు ఏది అనుకూలంగా ఉంటే అది చెబుతున్నారు. రాష్ట్రానికి పర్మనెంట్‌గా అన్యాయం జరిగే పరిస్థితి ట్రిబ్యునల్‌లో రేపు తేబుతున్నాయి. అది ముందే నేను మీకు హెచ్చరిక చేయదలచుకున్నాను. మీరు ఖచ్చితంగా పర్మ నెంట్‌గా దోషులుగా నిలబడతారు ఇటువంటి పనులు చేసి అని చెప్పి మీకు తెలియజేయదలచుకున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:- మీరు ఇప్పటికే దోషులుగా నిలబడ్డారు.

SRI T.DEVENDER GOUD: O.K., Tell me. ఆయన ఎట్లా తీసుకుపోతాడు? నేను ఒక్కటే ప్రశ్న వేస్తున్నాను. నేను ఏ విషయం చెప్పదలచుకోలేదు. మీరు చాలా బాగా చేస్తున్నాము అంటున్నారు కదా? ఒకే కాలువతో ఫ్లడ్ వాటర్, అస్యూర్డ్ వాటర్ ఏ విధంగా తీసుకుపోతారో మంత్రి గారు చెబుతారంట. ఆయనను చెప్పమనండి సార్. మంత్రి గారిని చెప్పమనండి.

చైర్మన్:- దేవేందర్ గౌడ్ గారూ. Please continue.

(అంతరాయం)

Please conclude.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- దొరకడు సార్. ఆయన మళ్లీ దొరకడు. Let him clarify.

చైర్మన్:- మీరు కంప్లీట్ చేయండి. మీరు కంప్లీట్ చేసిన తరువాత వారు చెబుతారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- ఏమి లక్ష్మయ్య గారూ చెబుతారా? 841 లో అస్యూర్డ్ అండ్ ఫ్లడ్ వాటర్ గురించి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:- మీరు అవకాశం ఇస్తే నేను చెబుతాను సర్.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- ఫైనాన్స్ మినిస్టర్ గారికి నేను మళ్లీ ఒకసారి రిమైండ్ చేస్తున్నాను. మీరు సేన్ గారిని కోట్ చేశారు. అమర్త్యసేన్ గారిని కోట్ చేస్తూ పూర్తిగా పేదరికం ఏ విధంగా తొలగించబడాలి - టైమ్ తక్కువ ఉంది కనుక ఆ కొటేషన్స్‌లోకి నేను వెళ్లడం లేదు. ఏ విధంగా మీరు వనరులను సక్రమంగా వినియో గించుకుని పేదరిక నిర్మూలనకు పేదలను ఏ విధంగా భాగస్వాములను చేసి వారి సమస్యలను పరిష్కరించడంలో ఎట్లా ప్రభుత్వాలు దోహదపడాలో అతను పెద్ద ఎకనమిస్ట్ చాలా స్పష్టంగా చెప్పారు. World renowned economist చెప్పాడు.

మ.12.40

అధ్యక్షా, గ్రామాల పరిస్థితి గురించి నేను చెప్పదలచుకున్నాను. గ్రామాలలోని వారు దుర్భిక్ష పరిస్థితులలో ఉన్నారు. పేదరికం, దుర్భిక్షం గురించి చాలా విషయాలు చెప్పడం జరిగింది. కేటాయించిన కేటాయింపులు, ఆ పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు ఏ విధంగా చేపడుతున్నారో ఒకసారి గుండె మీద చెయ్యి వేసుకొని చెప్పమనండి. 80 వేల కోట్ల రూపాయలున్న బడ్జెట్‌లో పేదల సంక్షేమానికి, గ్రామీణ ఆర్థిక పరిస్థితి బాగు పడడానికి నిరుపేదలైన వారి జీవన విధానం ఏ విధంగా ఉందో ఎప్పుడైనా అంచనా వేశారా, లోతుగా వెళ్లారా అని అడుగుతున్నాను. ఏదో ఉన్న వనరులను బట్టి ఇటు నుండి అటు, అటు నుండి ఇటు బడ్జెట్‌లో చెయ్యడానికి ప్రయత్నం చేశారు కాని సమస్యను గుర్తించి లోతుగా వెళ్లి విశ్లేషణ చేశారా అని మరొక్కసారి రిమైండ్ చెయ్యాలనుకున్నాను. మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆ రోజు ఎన్నికలప్పుడు ఈ పాఠం విని, ఈవెన్ గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఆ పాట విని మెన్షన్ చేసి చెప్పారు. "పల్లె కన్నీరు పెడుతుంది కనిపించని కుట్రలతో "అని చెప్పి ఆ రోజులలో అన్నారు.

అధ్యక్షా, మీరు నవ్వుతున్నారు. మీరు కూడా క్యాసెట్ వేయించుకున్నట్టున్నారు. ఆ రోజులలో ఎటు చూసినా ఈ క్యాసెట్ వాయించారు. " కన్నీరు పెడుతుంది ప్రజలు, చేతి వృత్తుల్లో చేతులు విరిగిపాయె నా పల్లెల్లోన, అయ్యా గ్రామ స్వరాజ్యం గంగలోన పాయె ఈ దేశంలోన " అని వెంకన్న రాసిన పాటను ఊరూరు వేయించుకొని, ఊరూరు తిప్పి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చారు. ఆ కన్నీరు కనిపించడం లేదా ఇప్పుడు? ఆ కన్నీరు ఏమయ్యింది? కన్నీరు తుడవడానికి మీరు చేసిన ప్రయత్నాలేమిటి? మూడేళ్ల నుండి ఏ విధమైన ప్రయత్నాలు చేశారు? ఇప్పుడు నాల్గవ బడ్జెట్ ఇది. నాల్గవ బడ్జెట్‌లో కన్నీరు తుడవడానికి ప్రయత్నం ఏ మేరకు చేశారో ఒకసారి చూసుకోవాలి. ఇక ఇంకొక బడ్జెటే! నెక్స్ట్ ఇయర్ ఇంక ఎలక్షన్ బడ్జెట్. మీ పని ఇంక అయిపోయింది. మీరు ఆ డేంజర్ మార్క్ దాటి బయటకు వెళ్లారు. లాస్ట్ లో కూడా ఫుల్ బడ్జెట్ పెడతామంటే ఇంక మీ ధైర్యానికి మెచ్చుకోవచ్చు. ఏప్రిల్‌లో ఎలక్షన్‌కి వెళ్తూ బడ్జెట్ పెట్టినా పెట్టవచ్చు. అది నాకు తెలియదు. మీరు తక్కువ వాళ్లు కాదు. ఏదో రకంగా పెట్టినా పెట్టొచ్చు. ఒకటే బడ్జెట్ పెడతారని నేను అనుకుంటున్నాను. ఓటాన్ అకౌంట్‌లో ఏదో ఒకటి పెడతారని అనుకుంటున్నాను. You have every right. ఆ విధంగా రికార్డ్ సృ ష్టించాలని ఆర్థిక మంత్రి గారు చాలా ఉత్సాహంగా ఉన్నారు. ఒకే టర్మ్‌లో అయిదు బడ్జెట్‌లు పెట్టాలి. ఆరు బడ్జెట్‌లు పెట్టే పరిస్థితి .......

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నేను ప్రశాంతంగా వింటున్నాను. చిన్న సబ్మిషన్ ఏమిటంటే, 2004 ఎన్నికలకు చాలా కాలం ముందుగానే శాసనసభను రద్దు చేసుకున్నారు. 2004-05కు సంబంధించిన బడ్జెట్‌ను మార్చి లోపల ఓటాన్ అకౌంట్‌గా వారు పెట్టారా లేదా? పెట్టడం తప్పు అయి ఉంటే చెప్పమనండి, ఆ తప్పు నేను చెయ్యను. బడ్జెట్ ఆమోదం పొందితే తప్ప ఏప్రిల్ 1వ తేదీన రూపాయి కూడా డ్రా చెయ్యలేరని ఇందాక చెప్పారు. కనుక అది ఒక టెక్నికాలిటీ. వారు ఒకటి అని అంటే నేను లేచి చెప్పాను, ఒకటి కాదు ఇంకా రెండు ఉంటాయని. మాట్లాడడానికి కూడా మీకు అవకాశం ఉంటుంది అనే మాట చెప్పాను. వారు అప్పుడు వెళ్లి పోతున్నామని బహుశ: బయపడ్డారేమో నాకు తెలియదు. మాకు అటువంటి ఆలోచన లేదు. ప్రజల విశ్వాసంతో మళ్లీ మేము అధికారంలోకి వస్తాము. నెక్ట్స్ ఇయర్ బడ్జెట్ కూడా మేమే పెడతాము.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, నాకు మీ ప్రభుత్వంలో ఒక్క విషయంలో అనుమానం ఉంది. ఒక్క రోజు కూడా మీరు అధికారం వదిలి వెళ్తారని నేను అనుకోవడం లేదు. పూర్తి కాలం అధికారంలో ఉంటారు. అడ్వాన్స్‌గా ముందు వెళ్తారని నేను అనుకోను. మీరు అధికారంలోకి రావాలని అనుకున్నారు వచ్చారు. అయిదేళ్లకు అయిదు నిమిషాల ముందు కూడా మీరు వెళ్లారు. మీరు ఖచ్చితంగా ఉంటారు. లాస్ట్ వరకూ కూడా మీరు సంతకాలు పెడతారు, పెట్టుకోండి. But, I am reminding you. నాల్గవ బడ్జెట్ పెట్టారు, ఎక్కడా రిఫ్లెక్ట్ కావడం లేదు. ఇక వచ్చేది అంతా ఎలక్షన్ బడ్జెట్స్. అన్నీ కాకి లెక్కలే ఉంటాయి. ఇంతకు మించిన లెక్కలుంటాయి. బూస్టెడ్ బడ్జెట్స్ అవన్నీ. అవి బూస్టెడ్ బడ్జెట్స్ తప్ప ఇంకొకటి కాదని చెబుతున్నాను.

అధ్యక్షా, చేతి వృత్తుల వారి పరిస్థితి చూడండి. 94 కులాలు బి.సిలలో ఉన్నారు. 94 కులాలలో ఇరవై, ఇరవై అయిదు కులాల పరిస్థితి అధ్వానంగా ఉంది. వాళ్లు ఎక్కడున్నారో తెలియదు. వాళ్లు సంచార జాతుల్లాగా ఉన్నారు. వాళ్ల పరిస్థితి ఏమిటో ప్రభుత్వం తెలుసుకోవడం లేదు. పిచ్చకుంట్ల, బుడబుక్కల, మొండి, దొమ్మర, గంగిరెద్దుల, పాముల, వీరముష్టి, కూనపులి, దూదేకుల అని ఇలా మన సమాజంలో పిలవబడుతున్నవారు. కొంత మందికి వినడానికి ఇలా ఉన్నాయేమిటి అని అనిపించవచ్చు. వారు పడుతున్న బాధలు, వాళ్ల జీవనపరిస్థితి మెరుగుపరచడానికి మనం చేస్తున్న ప్రయత్నాలు ఏమిటి? వాళ్ల తరపున గట్టిగా ఎవరైనా మాట్లాడితే కులతత్వం అని అంటారు. 94 కులాలలో 70 కులాల వారు, ఈ స్వాతంత్ర్య భారత దేశంలో ఈ శాసనసభలో కాలుకూడ పెట్టలేదు. కాలుపెట్టే అదృష్టం వారికి లేదు. వాళ్ల జీవనపరిస్థితిలో మార్పు వచ్చే అవకాశం లేకపోయింది. అరవై సంవత్సరాలలో వాళ్ల తరపున మాట్లాడే నాథుడు లేడు. ఇలాంటి కులాలలో, వాళ్ల తరపున ప్రాతినిధ్యం వహించే నాథుడు లేడు. ఈనాడు గ్రామీణ ప్రాంతాలలో చేతి వృత్తుల పరిస్థితి ఏ విధంగా ఉన్నాయి? 80 వేల కోట్ల రూపాయలు బడ్జెట్‌లో పెట్టారు. సమాజంలో యాభై శాతం ఉన్న బి.సిల పరిస్థితి ఇంప్రూవ్‌మెంట్‌కి మీరు ఏమి చేశారు? మీ కేటాయింపులు ఏ విధంగా ఉన్నాయో ఒకసారి ఆలోచించండి. నిజంగా వారి అవసరాలకు అనుగుణంగా ఉన్నాయా అనేది ఆలోచించండి.

అధ్యక్షా, బి.సి కార్పొరేషన్‌కి బడ్జెట్‌లో మూడు కోట్ల నలభై లక్షలు పెట్టారు. జనాభా ప్రాతిపదికన చూసుకున్నా మనిషికొక రూపాయి వస్తుంది. ఆ విధంగా ఉంది బడ్జెట్ పరిస్థితి. ఎకనామిక్ డెవలప్‌మెంట్ జరుగుతుంది. ఈనాడున్నటువంటి పరిస్థితులలో చాలా మార్పులు వచ్చాయి. పెట్టుబడికి అవసరం ఏర్పడుతుంది. బి.సిలందరూ చేతి వృత్తులు చేసుకునే ప్రజలు. తరతరాలుగా చేతి వృత్తులు చేసుకుంటున్నారు. వారు సగం ఆకలితో ఉంటున్నారు. ఈనాడు చేతివృత్తులు ఆధునీకరించబడ్డాయి.

నాయీ బ్రాహ్మణులున్నారు. అది మాడ్రనైజ్ అయ్యింది. బ్యూటీపార్లర్స్ పెట్టాలంటే పెట్టుబడి కావాలి. కనీసం పది, ఇరవై లక్షల రూపాయలు కావాలి. వాళ్ల దగ్గరేమో కనీసం తిండికి కూడా ఉండదు. బ్యూటీపార్లర్స్ పెట్టాలంటే డబ్బు ఉండడం లేదు. వాళ్లు చేతులను నమ్ముకున్న వ్యక్తులు. అలాగే, మత్స్యకారులున్నారు. వాళ్ల ప్రొఫెషన్ మాడ్రనైజ్ అయ్యింది. కావలసిన ట్రాలీస్ వచ్చాయి. ఆక్వాకల్చర్, చేపల చెరువులు, రొయ్యల చెరువులు అన్నీ వచ్చాయి. ఎంత మంది మత్స్యకారుల చేతుల్లో ఈనాడు రొయ్యల చెరువులున్నాయి ? పెట్టుబడి వర్గాలు వాళ్ల వృత్తిని తీసేసుకుంటున్నారు. చేపలు పట్టడానికి మాత్రమే వాళ్లు ఉన్నారు. యాజమాన్యం మాత్రం వాళ్లకు రాలేదు. ఎక్కడ చూసినా వడ్డెర్లు రాళ్లు పట్టుకొని కనబడుతున్నారు. క్రషర్స్ మాత్రం ఏ వడ్డెర చేతుల్లో లేదు. ఎందుకంటే పెట్టుబడి లేదు. ఎక్కడ నుండి తీసుకొస్తారు వాళ్లు? వృత్తి మాడ్రనైజ్ కాగానే ఇంకొకరు తీసుకొని వెళ్తున్నారు. ఈవిధంగా ప్రతి వృత్తిలో పెట్టుబడి లేక, చేతి వృత్తుల వాళ్లందరూ కూడా అన్నమో రామచంద్ర అని గ్రామాలలో వలస కూలీలుగా మారిపోయి ఎటు పోతున్నారో తెలియని పరిస్థితి ఉంటుంది.

మ.12.50

కనుక వాళ్లకు మీరు బడ్జెట్ సపోర్టు ఇవ్వాలి. మేము కొంత ప్రయత్నం చేశాము. అయితే అది సరిపోతుందని, లేదూ మేము బ్రహ్మాండంగా చేశామని చెప్పడం లేదు. ఆ రోజున మేము ఆదరణ ప్రోగ్రామ్ తీసుకుని వడ్డెరలకు, ఇతర చేతి వృత్తుల వారికి చిన్న చిన్న పరికరాలు ఇవ్వడం వంటి ప్రయత్నం చేశాము. కాని మహానుభావులు మీరు -- ఒకవైపు బ్రహ్మాండంగా ఆర్థికాభివృద్ధి చేశామని మాట్లాడుతున్నారే. కాని మీ యొక్క కేటాయింపులు ఏ విధంగా ఉన్నాయి? చేతివృత్తుల వారికి ఈనాడు పరపతి ఎవరు ఇవ్వాలి? కనీసం తిండికి గతి లేని వ్యక్తులు వాళ్లు. కాబట్టి బి.సి. ఫైనాన్స్ కార్పొరేషన్‌కు ఒక వేయి కోట్ల రూ.లు ఇవ్వమని మేము గతం నుండి కొట్లాడుతున్నాము. మీ దగ్గర డబ్బులు లేకపోతే మేము అడిగే వాళ్లం కాదు. కాని ఈనాడు మీరు 80 వేల కోట్ల రూ.ల బడ్జెట్ పెట్టిన తరువాత కూడా మీరు బి.సి. ఫైనాన్స్ కార్పొరేషన్‌కు ఎక్కిరించినట్లుగా, నీ దిక్కు ఉన్న దగ్గర చెప్పుకో అన్న పద్ధతిలో కేవలం మూడు కోట్ల రూ.లు కేటాయించారు. దిక్కు ఉన్న చోట చెప్పుకో అన్న పద్ధతిలో వ్యవహరిస్తున్న మీ ప్రవర్తనకు మేము అభ్యంతరం చెపుతున్నాము. ఏనాడైతే ఈ శాసనసభలో 150 మంది బి.సి. శాసనసభ్యులు అడుగుపెడతారో అప్పటి వరకు ఈ పరిస్థితి మారేటట్లుగా కనపడటం లేదు. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత చేనేత కార్మికుల పరిస్థితిని మెరుగుపరుస్తామని చెప్పారు......

ఛైర్మన్ : దేవేందర్ గౌడ్‌గారు మీరు కన్‌క్లూడ్ చేయాలి. మీరు ఒకసారి టైమ్ చూసుకోండి. ప్లీజ్ కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, ఈనాడు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత 93 మంది చేనేత కార్మికులు చనిపోయారు. ఇదేమిటి? అఫీషియల్‌గా. ఇంకా చాలా మందే చనిపోయారు. పోస్టు మార్టమ్ రిపోర్టు లేదనో, ఏదో లేదనో చెప్పి ఆ ఫిగర్స్ కూడా సరిగా ఇవ్వడం లేదు. కనీసం ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికి కూడా ఏదో రకంగా తిప్పుకుంటున్నారు. ఏడు రోజుల నుండి నేను ప్రయత్నిస్తున్నాను. వారు ఏదో వ్రాసి పంపించారు.

ఇక గీత కార్మికుల విషయానికి వస్తే అధ్యక్షా, అది గతి లేని ప్రొఫెషన్. ఉదయం మూడు గంటలకు లేచి, చెట్లు ఎక్కి కల్లు గీస్తారు. ఒక్కొక్కసారి చెట్ల మీద నుండి పడిపోయి వికలాంగులుగా కూడా

మారుతున్నారు. ప్రతి సంవత్సరం 650 నుండి 700 మంది దాకా కల్లు గీత కార్మికులు చనిపోతున్నారు. అటువంటి వారి డేటా కూడా మన దగ్గర లేదు. గతంలో గీత కార్మికుల సంక్షేమం కోసం మేము కొంత చేశాము. మేము ఉన్నప్పుడు కొంత కార్యక్రమం మొదలుపెట్టాం అధ్యక్షా. అయితే ఈ ప్రొఫెషన్ మూసివేసి, ఐఎమ్ఎఫ్ఎల్ తీసుకుని వచ్చి ఆదాయం ఎట్లా పెంచుకోవాలా అని ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. కనీసం ఆ వృత్తిని ఏ విధంగా మోడ్రనైజ్ చేద్దామా అనే ప్రయత్నం కూడా ఈ ప్రభుత్వం చేయడం లేదని మీకు తెలియచేస్తున్నాను. ఆ విధంగా మత్స్యకారుల్ని, వడ్డెరల్ని, రజకుల్ని, నాయి బ్రాహ్మణుల్ని, స్వర్ణకారుల్ని, ముతరాజ్‌లు కానివ్వండి, ఈ వర్గాలు మోడ్రనైజ్ చేయదగ్గ వర్గాలు. ఈనాడు మనకు అంతో ఇంతో పెట్టుబడులు వస్తున్నాయి, వనరులు వస్తున్నాయి. ఈ వనరుల్లో బి.సి.లకు షేర్ ఉండాలి. 50 శాతం ఉన్న బి.సి. ప్రజలకు వీటిలో షేర్ ఇవ్వకూడదా మనం? కనీసం వారి పిల్లలు చదువుకుంటామంటే, వారికి స్కాలర్‌షిప్పులు కూడా ఇవ్వడం లేదు. వారికి కనీస అవసరాలు కల్పించలేమా? ఈనాటి ప్రపంచీకరణలో వారికి భాగస్వామ్యం అక్కర్లేదా? ఈనాడు మారుతున్న సమాజంలో కనీసం రెండు పూటలా తిండి తినడానికి వారికి అర్హత లేదా అని అడుగుతున్నాను. వారికి పెట్టవలసిన పెట్టుబడులు పెంచే బాధ్యత మన మీద లేదా? దానికి కావలసిన ఏర్పాట్లు మీరు ఏమి చేశారు? బి.సి. ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కనీసం వేయి, పదిహేను వందల కోట్ల రూ.లు అయినా బడ్జెట్ కేటాయింపులు చేయకుండా, ఏ విధంగా బి.సి.లకు పరపతి సౌకర్యం తీసుకుని వస్తారో వివరించవలసిందిగా కోరుతున్నాను. లేదూ, బి.సి.లు మాకు ఓటు వేయరు, వీరు మా ఓటు బ్యాంకు కాదు అనుకుంటున్నారా? దౌర్భాగ్యం ఏమిటంటే, ఈ దేశంలో ఓటు బ్యాంకు రాజకీయం నడుస్తోంది. ఓటు వేయని వారికి మేము పని చేయమనే ధోరణి ఈ ప్రభుత్వంలో చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ఇది పెత్తందారీ ధోరణి తప్ప, ఇంకొకటి కాదు. Sir, it is Feudalistic Government. ఈ విధంగా పెత్తందారీ ధోరణి మనస్తత్త్వం ఉన్న మీరు, బి.సి.లకు చేస్తున్న అన్యాయ్యాన్ని ఖచ్చితంగా ప్రజలు గ్రహిస్తారు, మీకు తగిన విధంగా బుద్ధి చెపుతారని మీకు నేను తెలియచేయదలచుకున్నాను. ఈనాడు వారి తరపున మాట్లాడేవారు 40, 49 మంది ఉన్నారు. అయినా కూడా కనీసం వారు నోరే విప్పని పరిస్థితుల్లో ఉన్నారు. బడ్జెట్‌లో కేటాయింపులు రోజు రోజుకు తగ్గిస్తున్నారు, కక్షగట్టి ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోందని అంటే, నోరు విప్పి మాట్లాడే దిక్కే లేదు ఈనాడు ఈ సభలో. అయితే, బలహీన, బడుగు వర్గాల వారు ఈ శాసనసభలో ఆధిపత్యం చెలాయించే రోజు ఎంతో దూరం లేదని నేను ఈరోజు హెచ్చరిక చేయదలచుకున్నాను. మీరు అనుకోవచ్చు. అధ్యక్షా, ఒక ఉదాహరణ చెపుతాను. తుఫాను వచ్చినపుడు ఒక కాగితం గాలిలో పైకి ఎగురుతుంటుంది. అది అనుకుంటుంది అయ్యో నేను ఎంత ఎత్తుకు ఎదిగిపోయాను అని. తుఫాను పోయాక, ఆ కాగితం భూమి మీద పడిన తరువాత గాని ఆ కాగితానికి అర్థం కాదు తన యొక్క పరిస్థితి ఏమిటి, తన స్థానం ఏమిటని.......

ఛైర్మన్ : దేవేందర్‌గౌడ్‌గారూ, మీరు కన్‌క్లూడ్ చేయాలి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఈనాడు మీకు ఆ పరిస్థితి రాబోతున్నది. అనవసరంగా మీరు మేము ఏదో ప్రజా నాయకులం, ప్రజలకు అనుగుణంగా ఏదో చేస్తున్నామని భ్రమలు కల్పిస్తూ మాట్లాడుతున్నారు. కాని చేష్టల్లో మాత్రం పూర్తిగా తద్విరుద్ధంగా పనిచేస్తున్నది ఈ ప్రభుత్వం, దానికి తగిన మూల్యం కూడా ఈ ప్రభుత్వం చెల్లిస్తుందని అని చెప్పి ఈ సందర్భంగా నేను తెలియచేస్తున్నాను. మొన్న మీరు ఏదో గెలిచి ఉండొచ్చు. కాని వచ్చే ఎన్నికల్లో మాత్రం మీరు ఖచ్చితంగా దానికి తగిన పరిహారం చెల్లించుకోకతప్పదు. వందల కళేబరాలు తిన్న రాబందు అయినా తుఫాను వచ్చినప్పుడు అడ్రస్ లేకుండా కొట్టుకొనిపోయినట్లుగా మీరు

కూడా రేపు కొట్టుకొనిపోబోతున్నారు. పెత్తందారీ మనస్తత్త్వం ఉన్న మీరు గాలిలో కొట్టుకొనిపోక తప్పదు. పేద వర్గాలకు, బలహీన వర్గాలకు, చేతివృత్తుల వర్గాలకు మీరు చేస్తున్న అన్యాయానికి మీరు తగిన మూల్యం చెల్లించకతప్పదని ఈ సందర్భంగా మీకు హెచ్చరిక చేయదలచుకున్నాను....

ఛైర్మన్ : దేవేందర్‌గౌడ్‌గారూ, చాలా సమయం తీసుకున్నారు. రెండు, మూడు నిమిషాల్లో కన్‌క్లూడ్ చేయాలి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ : సార్, ఇంకా చాలా ఉన్నాయి చెప్పవలసింది. మీరూ ప్రశాంతంగా ఉన్నారు, సభ కూడా ప్రశాంతంగా ఉంది. చెప్పనీయండి.

CHAIRMAN : Devender Goud Garu, kindly conclude within 2 minutes. You are exceeding the time given to you.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : సార్, ఎస్సీల విషయానికి వస్తే, వారు ఈ రాష్ట్రంలో 1 కోటి 23 లక్షల మంది ఉన్నారు. గ్రామాల్లో 82. శాతం ఎస్సీలు ఉన్నారు. వారి జీవితాలు బాగుపడకుండా గ్రామీణాభివృద్ధి ఏ విధంగా జరుగుతుంది? ఎక్కడ పడితే అక్కడ కూలీ చేసుకుని జీవనం గడిపే వారు. భూమిపైన ఎటువంటి హక్కులు లేకుండా బతుకుతున్న నిరుపేదలు. అటువంటి నిరుపేదల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఒకసారి మీరు ఆలోచన చేయండి అధ్యక్షా.

2005-06 సంవత్సరంలో ప్లాన్ బడ్జెట్ కింద మీరు రూ. 1020 కోట్లు కేటాయింపులు చేసి ఖర్చు పెట్టింది మాత్రం కేవలం రూ.669 కోట్లు. అదే విధంగా స్కాలర్‌షిప్పుల కోసమని చెప్పి రూ. 327 కోట్లు కేటాయించి విడుదల చేసింది మాత్రం రూ. 187 కోట్లు. కాని ఖర్చు పెట్టింది మాత్రం రూ. 176 కోట్లు ఎస్సీల కోసమని. 2006-07 సంవత్సరం వచ్చేసరికి, స్కాలర్‌షిప్పుల కోసమని రూ. 176 కోట్లు ప్రతిపాదించి ఖర్చు పెట్టింది రూ. 63 కోట్లు. ప్లానింగ్‌కమీషన్ క్లియర్ కట్‌గా చెప్పింది. There should be an effective monitoring system. .. అని చెప్పి. ఆ యొక్క మానిటరింగ్ ఏ విధంగా చేస్తున్నారు? రాజ్యాంగపరంగా ఈ ప్రజానీకానికి హక్కులు ఉన్నాయి. జనాభా ప్రాతిపదిక మీద వనరులు కేటాయించాలని చెప్పి. మీ మీద ఆ విధమైన బాధ్యత ఉంది. కాని ఆ విధంగా కేటాయింపులు చేయడం లేదు. చేసిన కేటాయింపులు ఏ విధంగా ఖర్చు అవుతున్నాయో తెలుసుకోవడానికి కనీస పర్యవేక్షణ లేకుండా పోతున్నదని మీకు ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

రెడ్యానాయక్‌గారు అప్పుడప్పుడు సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ పనితీరు గురించి బాధపడుతున్నట్లుగా పేపర్లో చూస్తున్నాము. ఆయన మాట ఎవరూ వినడం లేదని, కేటాయింపులు సరిగా చేయడం లేదని బాధపడుతున్నట్లుగా , ఇబ్బంది పడుతున్నట్లుగా చూస్తున్నాము. కాని ఆ బాధ అసలు ముఖ్యమంత్రికి ఉండాలి, ఫైనాన్స్ మినిస్టర్‌కు ఉండాలి. ఆ విధంగా human touch ఉండాలి. మానవీయ కోణంతో ఆలోచించాలి. అటువంటి మానవీయ కోణం లేకపోతే, మీకు వీరి పరిస్థితి అర్థం కాదు. Sir, it is not just a number game. It is a human problem. ఇది మానవీయ సమస్య. ఆ సమస్య గురించి మీరు లోతుగా ఆలోచన చేయడం లేదు. దానికి తగ్గట్లుగా మీరు పరిష్కార మార్గం చేయడం లేదు. ఈనాడు ఆ పిల్లలు చదువుకుంటామంటే, చదవనీయకుండా చేస్తే ఎట్లా?

CHAIRMAN : Devender Goud Garu, you have to co-operate with the Chair. Kindly conclude.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : నేను పది, పదిహేను నిమిషాల్లో ముగిస్తాను. ఇంకా విద్యా రంగం గురించి కూడా మాట్లాడాలి.

మ.1.00

1 నుంచి 5వ తరగతి వరకూ చదివే ఎస్.సి. పిల్లలు 25 శాతం మంది డ్రాపవుట్ అవుతున్నారు. 10వ తరగతికి వచ్చే సరికి 70 శాతం డ్రాపవుట్ అవుతున్నారు. ఎస్.టి.లైతే భయంకరంగా 81.76 శాతం డ్రాప్ అవుతున్నారు. వారు కనీస విద్యకు కూడా నోచుకోవడం లేదు.

ఎడ్యుకేషన్‌లో మనం 28వ స్థానంలో ఉన్నాం దేశంలో. సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్న ఈ దేశంలో మనం 28వ స్థానంలో ఉన్నాం విద్య విషయంలో. కేటాయింపులు చూస్తే, స్కాలర్‌షిప్పులు ఇవ్వకుండా పిల్లల్ని ఈ పోటీ ప్రపంచంలో పోటీ పడమంటే ఎట్లా? బయటి పిల్లలు ఉరుకుతారు. మీరు హైటెక్ సిటీలో ఉద్యోగాలు అంటారు. అక్కడ ఎంతమంది ఎస్సి, ఎస్టి, బిసిలు ఉన్నారు? ఎంత మందికి ఉద్యోగాలిచ్చారు? వారిలో నైపుణ్యం పెంచాల్సిన అవసరం ఉంటుంది. వాళ్ల గురించి సరైన శ్రద్ధ తీసుకోకపోతే, వాళ్లు ఏ విధంగా ఈ పోటీ ప్రపంచంలో బ్రతకగలరో ఆలోచించండి. నోడల్ ఏజెన్సీలను ఏర్పాటు చేయండి. జిల్లాలలో, మండలాల్లో పర్యవేక్షణకి సీనియర్ ఆఫీసర్లను వేసి ఏ విధంగా అమలు జరుగుతున్నదో పరిశీలించండి.

ఇక ఎస్‌టి వెల్ఫేర్. ఐ.టి.డి.ఎ.ల పరిస్థితి ఏమిటి? ఎంత భయంకరంగా ఉన్నాయవి? ఐ.టి.డి.ఎ.లలో నిధులు వస్తున్నాయా? ఆఫీసర్సును వాటిల్లో వేస్తున్నారా? నేను జడ్‌పి ఛైర్మన్‌గా ఉన్నపుడు అన్ని జడ్‌పిలనూ రెవ్యూ చేస్తున్నపుడు విశాఖ ఏరియాలో చూసినపుడు ఐ.టి.డి.ఎ.లు ఎంతో బాగుండేవి. స్పెషలాఫీసర్లను వేసే వారు. ఐ.ఎ.ఎస్. ఆఫీసర్సు ప్రొబేషన్ కాగానే వాళ్లను కంపల్సరీగా అక్కడకు పంపించేవారు. ఈనాడు ఐ.టి.డి.ఎ.లలో ఎవరున్నారు? ఎక్కడా పనికి రాని వాళ్లను, పనిష్మెంటుగా వేసి పొమ్మంటున్నారు. నిరుపేదలున్న ప్రాంతాలవి. అటువంటి ప్రాంతాల గురించి అడ్మినిస్ట్రేషన్‌కు ఎఫిషియెంట్ ఆఫీసర్సును వేయాలి. నిధులు ఎక్కువ కేటాయించి, వాటిని ముందుకు తీసుకుపోయే ప్రయత్నం చేయాలి. ఆ ప్రయత్నం మీరు చేయడం లేదు.

మిడ్ డే మీల్స్ గురించి, నేను ఒక సర్వే రిపోర్టు చదివేను. దేశంలో మిడ్ డే మీల్ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టిన తర్వాత, ముఖ్యంగా మన రాష్ట్రంలో 16 శాతం పిల్లల హాజరీ పెరిగిందని వచ్చింది. 6 నుంచి 7వ తరగతి వరకూ వస్తుంది. 1 నుంచి 5వ తరగతి వరకూ జనరల్ పిల్లలు 24 శాతం మంది డ్రాపవుట్స్ అయితే;

ఎస్‌సి, ఎస్‌టిలు 49 శాతం డ్రాపవుట్ అవుతున్నారు. 10వ తరగతికి వచ్చేసరికి 81 శాతం ఎస్‌టిలు, 70 శాతం ఎస్‌సిలు, 63 శాతం బిసిలు ఇతర పేద పిల్లలు డ్రాపవుతున్నారు. డ్రాపవుట్స్ సంఖ్య మిడ్‌డే మీల్ ప్రవేశపెట్టాక తగ్గింది. అయితే దీనికి ఎంత ఖర్చు చేస్తున్నాము? ఒక్క పూట భోజనం కోసం రూ.250 కోట్లు సబ్సిడీ ఇస్తున్నాము. రూ.250 కోట్లకి అదనంగా మరో రూ.200 కోట్లు ఇస్తే, ఒకరు కాదు, ఇద్దరు కాదు, ఏకంగా మరో కోటి మంది పిల్లలు ప్రతి రోజూ అన్నం తింటారు. తిండి కోసం విద్యాలయాలకు వచ్చే పరిస్థితి అంటే ఎంత పేదరికంలో వాళ్లున్నారో చూడండి. నేనింతకు ముందు చెప్పినట్లు, నేషనల్ శాంపిల్ సర్వేలో చెప్పినట్లు, 10 శాతం మంది ప్రజలు రోజుకి రూ.10 కంటే తక్కువ సంపాదిస్తున్నారు. కోటి మంది కనీసం ఒక పూట భోజనం చేస్తే, వాళ్లు మన దేశ సంపదను పెంచుతారు. కనుక ఆ కార్యక్రమం చేపట్టాలి.

మిడ్ డే మీల్ ప్రోగ్రాంలో బడ్జెటును కొద్దిగా పెంచితే బాగుంటుంది. జూనియర్ కాలేజీల గురించి న్యూస్ పేపర్సులో వచ్చింది. మా జిల్లాలో ఒక ఎగ్జాంపుల్ చెబుతాను.

CHAIRMAN : Devender Goud Garu, kindly conclude within two minutes. You have already exceeded the time given to you.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అదే విధంగా ఎడ్యుకేషన్‌లో మీ కేటాయింపులు చూడండి. అమర్త్యసేన్ గారి గురించి చెప్పి, బ్రహ్మాండంగా వారి కొటేషన్‌ను ఇచ్చారు. It is the most neglected sector.... అని, ప్రభుత్వాలు అతి దారుణంగా నెగ్లెక్టు చేస్తున్నది ఎడ్యుకేషన్ సెక్టార్ అని చెప్పేడు. ఎడ్యుకేషనులో మీ కేటాయింపులు చూడండి. ఈ విధంగా చేస్తే ప్రజలను ఏ విధంగా ఎడ్యుకేట్ చేయగలుగుతారు? జి.ఎస్.డి.పి. లో 2.6 శాతం ఎడ్యుకేషన్‌కి ఈ సారి మీరు చేశారు. అది కనీసం 3.6 ఉండాలని అందరు ఎకానమిస్టులు చెబుతున్నారు. మనకి హ్యూమన్ రిసోర్సెస్ ప్రధానమైనది. మానవ సం పదను ఎడ్యుకేట్ చేయకుండా, వాళ్ల నైపుణ్యం పెంచకుండా ఈ పోటీ ప్రపంచంలో వాళ్లు ఎలా బ్రతుకుతారు?

మనం ఆల్‌రెడీ నాలెడ్జి బేస్డ్ సొసైటీలో ప్రవేశించాము. ఈ పోటీ ప్రపంచంలో ఈ నాడు బ్రతకాలంటే నూటికి 80 మంది ప్రజలలో కనీస అవసరాలు లేవు. ఏ స్కూలుకు వెళ్లినా టీచర్సు సరిగ్గా ఉండటం లేదు. విద్యాలయాలు ఉండవు. మీరు బడ్జెటులో రూ.10 కోట్లు పెట్టారు. ఎంత దారుణం? ఈ రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం కాకపోతే, రిపేర్సు చేయవలసిన బిల్డింగ్సు రాష్ట్రంలో వేలాదిగా ఉంటే, రూ.10 కోట్లు కేటాయింపులు చేశారు మీరు. స్కూలు బిల్డింగ్సుకు, ఫర్నిచర్‌కు అంతా కలిపి, రూ.20 నుంచి 25 కోట్లు కేటాయించకుంటే ఏ విధంగా ఎడ్యుకేషన్ సెక్టారును ముందుకు తీసుకుపోగలుగుతారు? నాలెడ్జి బేస్డ్ సొసైటీ అని గొప్పగా చెబుతారు. How is it possible? 60% of the SCs are not even coming to the 10th Class. 80 శాతం ట్రైబల్స్ 10వ తరగతికి కూడా రావడం లేదు. ఆ పిల్లల్ని ఏ విధంగా చదివిస్తామనేది కనీసం ఆలోచించాలి.

ఒక ప్రశ్నకు జవాబు చెప్పడానికి హెల్త్ మినిస్టర్ గారు నానా అవస్థా పడుతున్నారు. ఒక చిన్న ప్రశ్న, బ్యాక్‌లాగ్ గురించి అడిగితే, మొత్తం హెల్త్ సెక్టార్ గురించి చెబుతున్నాడు. ఆయన హెల్త్ పాడైపోతోంది తప్ప హెల్త్ సెక్టారు మాత్రం ఇంప్రూవ్ కావడం లేదు. చెప్పడానికి నానా తంటాలు పడుతున్నాడు. కాని ఆయన స్వయంగా ఫైనాన్స్ మినిస్టర్ అయి వుండి కూడా హెల్త్ సెక్టార్‌లో ఆరోగ్యానికి కేటాయింపులు తగ్గిపోవడం చాలా

విచారకరం. మీరు ఫిగర్సు చూపిస్తున్నారు. But I am talking about proportionate percentage. ప్రపోర్షనేట్‌గా బడ్జెట్‌లో ఏమిచ్చారు? రూ.50 కోట్లు అని, మీకంటే ఎక్కువ అని అంటున్నారు. 50 కోట్లు 100 కోట్లు అంటే సరిపోదు.

ఇక, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం గురించి దేవుడికే ఎరుక. అది ఎక్కడకు పోయింది? గ్యాస్ దొరకడం లేదు. కిరోసిన్ రావడం లేదు. చక్కెర ఇవ్వడం లేదు. గ్యాస్ నూనె బయట ఎక్కడ అమ్ముకుంటున్నారో ఏమో. తగ్గించారు. మినిస్టరు గారు చెబుతున్నారు కోటా తగ్గిపోయిందని. అయ్యా, పక్కనున్న తమిళనాడు వాళ్లు కోటా తెచ్చుకున్నారు. 30 మంది ఉన్నారు కేంద్రంలో. కేంద్రంలో మీ ప్రభుత్వం వచ్చిందంటున్నారు. కనీసం కిరోసిన్ కూడా తెప్పించుకోలేని దౌర్భాగ్య స్థితి వచ్చింది. పక్క నున్న తమిళనాడు వాళ్లు తెప్పిం చుకున్నారు. మీరెందుకు తెప్పించుకోలేకపోతున్నారు?

ఇక హౌసింగ్. 25 లక్షల ఇళ్లు కడుతున్నామన్నారు. అందరికీ ఇస్తే సంతోషమే. మాకేం అభ్యంతరం లేదు. కాని ముఖ్యమంత్రి గారు ఒకటి ఆలోచించాలి. ఏదైనా ఒక ఆలోచన వస్తే దయచేసి, దానినే పాలసీగా మార్చవద్దు. మీ ఆలోచనా విధానంతో, ఇరిగేషన్‌కు సగం బడ్జెట్ పెట్టాము అంటే, అక్కడ ఇంజనీర్లు లేరు, ఇ.పి.సి. ఇస్తే దోచుకు తింటున్నారు. రోజూ పుంఖానుపుంఖాలుగా వార్తలు వస్తున్నాయి. ఈ రోజు హౌసింగ్‌లో అదే జరుగుతోంది. హౌసింగ్‌లో దొంగ బిల్లులు తీసుకుంటున్నారు. కట్టిన వాటికే బిల్లులు తీసుకుంటున్నారు. దానిని డెఫినిట్‌గా మేము ప్రూవ్ చేస్తాము. డబ్బున్న వాళ్లే, ఉన్నత వర్గాల వారే నాలుగిళ్లు తీసుకుంటూ వుంటే, where is the supervision? దొంగతనంగా తీసుకున్నారు అని రాష్ట్రంలో ఎవరైనా చెప్పేవాళ్లున్నారా?
మ . 1 . 10

ఎంతోమందికి ఒక్కొక్క గ్రామంలో , ఆ తండా పేరు నాకు గుర్తు రావడంలేదు . మా టైంలో ఐదు వందల ఇండ్లు కడితే ఫ్రెష్‌గా మళ్లీ బిల్ తీసుకున్నారు . ఈ విధంగా ఆలోచన వచ్చింది కనుక కనీసం 25 లక్షలు ఎట్లా కడతారు అనే ఆలోచన చేయకుండా బడ్జెట్ కేటాయించి, మసిపూసి మారేడుగాయ చేయడానికి మీరు ప్రయత్నం చేస్తున్నారు . ఫండ్స్ మిస్‌యూజ్ అవుతునాయి . ఇది చాలా అన్యాయం . ఇంతటి బాధ్యతా రాహిత్యం గురించి మీరు ఆలోచన చేయాలని తెలియజేస్తున్నాను . ఇక రోడ్స్ అండ్ బిల్డింగ్స్, రోడ్లమీద పోవాలంటే , మరి ముఖ్యమంత్రిగారికి హె లికాప్టరు ఉంది . ఆ రోజులలో హెలికాప్టరులో మేము అక్కడ, ఇక్కడ తిరిగితే చాలా ఎద్దేవా చేశారు . గాలిలో తిరుగుతున్నారు అన్నారు . మీరు ఇప్పుడు గాలలోనుండి దిగడంలేదు . మీరు తిరగడంలేదు కనుక రోడ్లు ఏమన్నాకానీ, ఏమి పాడైపోయినా నాకు అభ్యంతరం లేదనేవిధంగా రోడ్ల మంత్రిగారు మాకు హా లిడే వచ్చిందని చెప్పేశారు . ఆయన ఆరోగ్యం బాగుండాలని కోరుకుంటూ, ఆయన ఆరోగ్యంతోపాటు రోడ్ల ఆరోగ్యం కూడా ఆ విధంగా ఉండవద్దు . మీరు రెవ్యూ చేయండి . రోడ్స్ 63,625 వేల కిలోమీటర్లు ఉంటే ఏమి కేటాయింపులు చేశారు ? కనీసం మెయిన్‌టెయిన్ చేస్తున్నారా ? మెయిన్‌టెయిన్ ఏ విధంగా చేస్తున్నారో ఒకసారి అర్థం చేసుకోండి . ఈనాడు మీరు ఎయిర్‌పోర్టులు కడుతున్నామని మాట్లాడుతున్నారు . ఉన్న బస్‌డిపోలను మూసివేస్తున్నారు . ఎయిర్‌పోర్టులు కడుతున్నారు . రోడ్ల మీద బస్సులు తిరిగే పరిస్థితి లేదు . ఈ విధమైన పరిస్థితిలో ఆ శాఖ కేటాయింపులు ఏ విధంగా ఇచ్చారు ? కనెక్టివిటీ రోడ్లు వేస్తే కనీసం రిపేర్స్ చేసుకునే దౌర్భాగ్యకరమైన పరిస్థితి కూడా మీకు

లేదంటే ఏ విధంగా ఈ ప్రభుత్వం పోతున్నదో, ఇంత దౌర్భాగ్యమైన పరిస్థితిలో ఈ ప్రభుత్వం పోతున్నారని తెలియజేస్తున్నాను .

ఛైర్మన్ : దేవేందర్ గౌడ్‌గారూ, కన్‌క్లూడ్ చేయండి .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : సార్, you are very kind enough - మీరు వచ్చిన తరువాత ఇంకొక గంట ఎక్కువ అవకాశం ఇస్తారని అనుకున్నాను .

CHAIRMAN: You have to cooperate, please conclude.

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : యు ర్ వెరీ చార్మింగ్ పర్సన్ . చాలా బాగా నవ్వుతూ ఉంటారు . కనీసం మిమ్ములను చూచిన తరువాత ఆందోళన ఆవేదన తగ్గించుకోవచ్చని మేము అనుకుంటుంటే, కన్‌క్లూడ్, కన్‌క్లూడ్, కన్‌క్లూడ్ అని మీరే చెప్పుకుంటూ పోతుంటే ఇంకా నేనెక్కడ కన్‌క్లూడ్ చేయను సార్ ?

CHAIRMAN: I certainly appreciate your comments, let us get back to the subject. It is almost forty-five minutes beyond your prescribed time.

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : సార్, స్పీకరుగారు ఉన్నారు . పాపం ఆయనను చూస్తే ఒక్కొక్కసారి మాకు చాలా బాధ వేస్తుంది . ఈ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలవుతున్నా కూడా ఇంతవరకు డెప్యూటీ స్పీకర్‌ను పెట్టుకోలేదు . ఆయన అలసిపోయి, అప్పుడప్పుడు మమ్ములను ఇంగ్లీషులో తిడుతుంటారు . ఆయన మాత్రం ఎంతకాలం, ఏమాత్రం చేయగలరు, అలసిపోతుంటారు . కనీసం డెప్యూటీ స్పీకర్‌ను పెట్టుకుంటే కొంత రిలీఫ్ ఉంటుంది . సార్, ప్యానల్ స్పీకర్‌గారు వచ్చారు ఫరవాలేదు

అధ్యక్షా, ప్రభుత్వ విధానం ఒకసారి ఆలోచన చేయండి . డెప్యూటీ స్పీకరుగారు లేరని చెప్పాను . మీరు వచ్చారు . మీరు డెప్యూటీ స్పీకరు కాదు గదా . డెప్యూటీ స్పీకరు ఉండాలని కోరాము . శాసనసభలో మూడు సంవత్సరాల నుండి పిటీషన్స్ ఇస్తే వాటిని రెవ్యూ చేసేవారు లేదు . ఇంతకుముందే ఒక సభ్యురాలు మా ప్రోటోకల్ చూచేవారు లేరని చెబుతున్నారు . కనీసం ఆయనను కూడా పెట్టుకోకపోతే ఎట్లా ?

ఛైర్మన్ : మీరు మాట్లాడేదాంట్లో డీవియేట్ కాకండి .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, క్యాబినెట్ అంటే ఏమిటి ? ఇది స్వంత వ్యవహారం రాజశేఖర రెడ్డిగారికి సంబంధించింది కాదు . ముఖ్యమంత్రిగారికి సంబంధించింది కాదు . రాష్ట్రానికి సంబంధించిన వ్యవహారం . రాష్ట్ర ప్రజానీకంతో ఎన్నుకోబడిన ప్రభుత్వాల ద్వారా మనం ఈనాడు ప్రభుత్వాలు నడిపించుకోలేని పరిస్థితి ఉంటే, మూడు సంవత్సరాలు అవుతున్నది . కనీసం క్యాబినెట్ ఎక్స్‌ప్యాన్షన్ చేసే పరిస్థితి లేదంటే మీరు ఏ విధమైన ప్రభుత్వం నడిపిస్తున్నారు ? ఎవరు ఏ మంత్రులో మాకు ఇప్పటికి కూడా తెలియదు, ఎవరికి ఎడిషనల్ పోర్ట్‌ఫోలియోలు ఉన్నాయో ప్రజానీకానికి తెలియదు . అన్ని మంత్రి పదవులు ఒక్కరే పెట్టుకుని ఒక్కొక్క మంత్రి అలసిపోతున్నారు . అంటే మీ దగ్గర ఎం.ఎల్.ఏలు

సమర్థులు లేరా ? దిక్కులేరా ? అటువంటి పరిస్థితి మీకుందా ? ప్రజాప్రతినిధులే పరిపాలన చేయాలని మన రాజ్యాంగంలో చెబితే కనీసం క్యాబినెట్ కూడా ఏర్పాటు చేసుకోకుండా 24 మందితో ఏదో ఒక రకంగా, ఇది కాంగ్రెస్‌పార్టీ ఇంటర్నల్ సమస్య కాదు . రాష్ట్రప్రజలకు సంబంధించిన సమస్య . రాష్ట్ర ప్రజలు మిమ్ములను ఎన్నుకున్నారు . ఎన్నుకున్న తరువాత మీరు పరిపూర్ణమైన క్యాబినెట్ , రెస్పాన్సిబిల్ క్యాబినెట్, ప్రజల కోరికలు ప్రతిబింబించేవిధంగా , ప్రజల మనోభావాలకు అనుగుణంగా, ప్రాతినిధ్యం కలిగించేవిధంగా క్యాబినెట్ ఉండాలి తప్ప , మిగతా మంత్రి పదవులు ఇస్తే అసంతృప్తి వస్తుంది కనుక ఇదేదో మీ స్వంత వ్యవహారంగా పెట్టుకుంటే ప్రజల పరిస్థితి ఏమిటి ? ప్రజలకు ప్రాతినిధ్యం వహించే వ్యక్తులు గవర్నమెంటు నడపజాలని పరిస్థితి ఉంటే వారి పరిస్థితి ఏమిటి ? But it is not your internal affair. ఇది స్వంత వ్యవహారం కాదు . రాష్ట్రానికి సంబంధించి, రాష్ట్ర ప్రజానీకం తెలుసుకునే పరిస్థితి ఉంది . దానికి వివరణ ఇవ్వాలి . ఇక్కడ ఈ పరిస్థితి ఉంటే, సెంట్రల్‌లో మినిస్టర్స్‌గా మనవారు ఉన్నారు . సెంట్రల్ మినిస్టర్స్‌గా తమిళనాడు వారు కూడా వున్నారు . వారికి ఎన్ని ప్రాజెక్టులు పోతున్నాయి ? ఎన్ని విధాలుగా విపరీతంగా డబ్బు వాళ్లు తీసుకుని పోతుంటే, వీళ్లు కనీసం నోరు విప్పరు . ఈ రాష్ట్రానికి రావలసిన నిధులు ఏమి వస్తున్నాయి ? ఎ ఐపిపిలో మీరు గత బడ్జెట్‌లో రు . 1200 కోట్లు చూపించారు . రు . 300 కోట్లు తెచ్చారు . ఇప్పుడు రు . 1250 కోట్లు చూపిస్తున్నారు . అందులో ఎన్ని వస్తాయో, ఎన్ని రావో తెలియదు . ఆ రోజులలో మా గవర్నమెంట్ ఉన్నపుడు కేంద్రంలో గొడవ అయ్యేది . ఏదన్నా ఆంధ్రప్రదేశ్ తీసుకుని పోతున్నారు, గవర్నమెంట్‌లో 70 శాతం నిధులు ఆరోజులలో మనం తెచ్చుకున్నాము . మరి మీరేమి చేస్తున్నారు, ప్రధానమంత్రిగారికి ప్రత్యేకమైన వినతి . ఏమి చేసుకోడాకి చెప్పండి . ఉదయం పేపర్లో చదువుకుని పొయ్యిలో పెట్టుకోడానికి తప్ప అదేమి వినతి ? రూపాయి వచ్చింది లేదు . తెచ్చింది లేదు . రు . 20 వేల కోట్ల రూపాయల ప్రత్యేక నిధితో ముఖ్యమంత్రిగారు బయలుదేరి పోయారు . ఏమి నిధులు తెచ్చారు, ఎక్కడెక్కడ నుండి తెచ్చారు ? ఇరిగేషన్ రంగంలో ప్రత్యేకమైన ప్రాజెక్టులు చేపట్టాలని మేము కేంద్రప్రభుత్వానికి విన్నవించుకున్నాము, ఇంతవరకు ఏమయింది ? ఆ విధమైన పరిస్థితిలో కేంద్రంలో నిర్వీర్యంగా, ఇచ్చినదానికంటే తెచ్చింది తక్కువ, ఇక్కడ నుండి ఇచ్చేది ఎక్కువ అయింది . ఆ విధంగా సూట్‌కేసులు మోయడం తప్ప ఈ ప్రభుత్వానికి ఇంకొకటి లేదు . ఇందులో బడ్జెట్‌లో హోం డిపార్ట్‌మెంట్ గురించి కొంచెం మెన్షన్ చేశారు తప్ప ఉపన్యాసంలో మినిస్టరుగారు పెద్దగా చెప్పలేదు . రోశయ్యగారికి హోం డిపార్‌మెంట్ సంగతి పట్టించుకోలేదు . నిజంగా అటువంటి పరిస్థితే . ఒకనాడు ఒక రాజుకు ఖైదీలను వదిలిపెట్టాలని ఆలోచన వచ్చింది . పాపం ఇంతమంది చాలారోజుల నుండి ఖైదీలు ఉన్నారు . జైలుకు వెళ్లారు . పోయి ఒక్కొక్కరినీ అడగడం మొదలు పెట్టారు . వాళ్లు ఒక్కొకరు అయ్యా, అన్యాయంగా నన్ను తెచ్చారు, ఏమీ తప్పు చేయలేదు . ఇంకొక ఆయన దగ్గరకు పోయి అడిగినా అన్యాయంగా తెచ్చి పెట్టారు అనే చెప్పాడు . అందరూ ఇలాగే చెప్పారు . చివరగా ఇంకొకాయన దగ్గరకు పోయి అడిగితే, అవునుసార్ నేను నేరం చేశాను, తప్పు చేశాను, ఖూనీలు చేశాను, అందుకే తెచ్చిపెట్టారు అని చెబితే, దానికి రాజు ఇంతమంది మంచివాళ్లలో నువ్వు ఒక్కడివే ఎందుకు ఉన్నావు, నిన్ను విడుదల చేశాను పో . మంచివాళ్లను విడుదల చేయకుండా హోం డిపార్ట్‌మెంట్ చేస్తున్న పరిస్థితి ఏమిటంటే, అసలు ఖూనీలు చేస్తున్నవారిని వదిలిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు . వాళ్లు నేరస్థులే , నేను కోర్టులను తప్పు పట్టడంలేదు . ప్రవర్తన మార్చుకున్న వారిని కూడా జైలులో పెడతారా ? మీ పరిపాలన ఆ విధంగా ఉంది . అసలు ఖూనీకోరులను ఎట్లా వదిలిపెట్టాలని ఎక్సర్‌సైజు చేస్తున్నారు గానీ మంచివారుగా ప్రవర్తన మార్చుకుంటే వారిని విడుదల చేసే పరిస్థితి లేదు . హోం డిపార్ట్‌మెంట్ చేతులెత్తేసింది . మంత్రిగారు పాపం

పెద్దమనిషి , ఏమన్నా అంటే ఇక ఆయన పరిశీలిస్తున్నాను అంటారు, ఆయన పరిశీలన, మా పరిశీలన ఇక దీనికే సరిపోతుంది తప్ప ఇంకొకటి లేదా అని అడుగుతున్నాను .
ము.1.20

అధ్యక్షా, కరప్షన్ గురించి కూడా ఒక్క మాట మనవి చేయాలి. విలేజ్ సెక్రటరీలను రెవిన్యూ సెక్రటరీలుగా పూర్తిగా మార్చివేసి, విలేజ్ అడ్మినిస్ట్రేషన్‌ను, లోకల్ బాడీలను అధ్వాన్నంగా మార్చేస్తున్నారు. లోకల్ బాడీలకు పవర్స్ ఇస్తున్నామని చెబుతున్నారు. ఆ పవర్స్ ఎక్కడకు పోయాయి ? డీ సెంట్రలైజేషన్ గురించి ఎన్నికలప్పుడు ఉద్యమాలు చేసిన మహానుభావులు ఈనాడు కనిపించకుండా పోతున్నారు. ఈనాడు వారి పంచాయతీలకే సమయం సరిపోతోంది తప్ప మా పంచాయతీలను గురించి పట్టించుకునే పరిస్థితి లేదు. ఇద్దరు మంత్రులు వారి పంచాయతీలను అనంతపురంలోనే సెటిల్ చేసుకుంటున్నారు, అందుకే వారి సమయం సరిపోతోంది.

వారు మా పంచాయతీలకు కావలసిన వనరుల గురించి ఎంత మాత్రమూ పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం ఎ.పి.ఐ.ఐ.సి. భూములను కూడా అమ్ముకుంటోంది. మేము చాలా ఇండస్ట్రియల్ డవలప్‌మెంట్ చేస్తున్నామని అంటారు. మరి మంత్రి గారి హామీ ఎక్కడకు పోయిందో, వారు ఏమేమి చేస్తున్నారో, ఎంత ఇన్వెస్టిమెంట్ వచ్చిందో, వారు తెలియజేస్తే బాగుంటుంది. ఆ విషయం మీద రోశయ్య గారు సమాధానంలో తెలియజేస్తే బాగుంటుందని కోరుతున్నాను. You are great Finance Minister of the State. ఇండస్ట్రియల్ ప్రమోషన్ కోసం వున్న ఏజన్సీ అయిన ఎ.పి.ఐ.ఐ.సి.ని భూములు అమ్ముకుని మాకు ఇవ్వమని చెబుతున్న మహా ప్రభుత్వం ఇది. ఇండస్ట్రీలకు కేటాయించిన ల్యాండ్స్, ఇండస్ట్రియల్ డవలప్‌మెంట్ కోసం కేటాయించిన ల్యాండ్స్‌ను అమ్మేసి రాష్ట్ర ఖజానాకు జమ కట్టమని చెప్పిన మహా ప్రభుత్వం. యాక్చువల్‌గా ఇండస్ట్రియల్ ప్రమోషన్ కోసం నిధులను కేటాయించి, భూములను కేటాయించి, వారికి మౌలిక సదుపాయాలను కల్పించి, ఆ సదుపాయాల ద్వారా ఇండస్ట్రీలను ఆకర్షించేందుకు ప్రయత్నించాలి కాని, వున్న భూములను అమ్మేసి మాకు ఇచ్చెయ్యండి, మేము మా బడ్జెట్‌ను పెంచుకుంటామని వత్తిడి తెచ్చే కార్యక్రమాలను చేస్తున్నారు. ఉన్న ల్యాండ్స్‌ను కోట్లాది రూపాయలకు అమ్మేసి, ఆ డబ్బును ప్రభుత్వ ఖజానాకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. ఏదో చిన్న చిన్న మొత్తాలంటే పోనీలే అని సరిపెట్టుకోవచ్చు.

ఎక్కడ ప్రొటెక్ట్ చేయలేమో అక్కడ వుండే ల్యాండ్స్‌ను ఆక్షన్‌కు పెడుతున్నారు. చిన్న చిన్నవి పరవాలేదు కాని, వేలాది ఎకరాలను, అందులోనూ పేదలకు ఇచ్చిన భూములను గుంజుకుని మరీ అమ్మేసి, బడ్జెట్‌ను పెంచుకుంటున్నారు, బడ్జెట్ సైజ్‌ను పెంచుకుంటున్నారు. మా జిల్లాలో ఆక్షన్‌ను పెడుతున్నారు. ఆక్షన్ పెట్టినా, అమౌంట్‌తో ఎటువంటి మౌలిక సదుపాయాలు లేని మా జిల్లా వంటి జిల్లాలలో కొంచం కూడా ఖర్చు పెట్టడం లేదు. ఆనాడు ముఖ్యమంత్రిగా వున్న నారా చంద్రబాబు నాయుడు గారు, స్కూల్ బిల్డింగుల కోసం అడగ్గానే రు.25 కోట్లు భూములను ఆక్షన్ పెట్టగా వచ్చిన అమౌంట్ నుంచి ఇచ్చారు. కాని ఆనాడు మాకు రు.100 కోట్లు కూడా రాలేదు. అందులో 25 శాతం మాకు ఇచ్చారు.

మరి మీరు ఈనాడు ఇన్ని వేల కోట్ల రూపాయలను తీసుకుంటున్నారు, మౌలిక సదుపాయాలను కల్పించడం లేదు. బడ్జెట్‌లో నిధులను చూపిస్తారు, వాటిని తీసుకెళ్లి లక్ష్మయ్య గారికి ఇస్తే, ఆయన కాంట్రాక్టర్లకు పంచిపెడతారు. ఈనాడు మీరు చేస్తున్న అవినీతి కార్యక్రమాలకు అంతూ పొంతూ లేకుండా

పోయింది, మీకు ఎక్కడి నిధులూ సరిపోవడం లేదు. మంత్రి గారు చివరి ఒక్క నిమిషమూ వదిలిపెట్టమని అన్నారు. నేను కోరేది శాసన సభను మాత్రం వదిలిపెట్టెయ్యండి, లేకపోతే దానిని కూడా అమ్మెయ్యగలరు. ఒక రోజున మేము పేపర్లో ఒక వార్తను చూసాము. మేము ఈ రాష్ట్ర క్యాపిటల్‌నే మార్చివేస్తున్నామని. మొత్తం సెక్రటేరియట్‌ను, అసెంబ్లీని మార్చేసే ప్రయత్నం కూడా చేసారు. అందువల్ల ఈ శాసన సభను, సెక్రటేరియట్‌ను అమ్మెయ్యకుండా చూడాలని కోరుతున్నాను. అవినీతి, అక్రమాలతో నిండిపోయిన ప్రభుత్వమిది. దీని అవినీతి ఏ విధంగా వుందంటే, ' మేము ఏ విధంగానైనా మానేజ్ చేయగలమనే ఆలోచనతో వున్నారు. ఒక రష్యన్ ప్రొవెర్బ్ వుంది. When money speaks, truth keeps silent. ఆటోమేటిక్‌గా డబ్బు మాట్లాడడం మొదలు పెట్టేసరికి న్యాయం నోరు తెరవకుండా వుంటుంది.

ఆ విధంగా ఢిల్లీలో వుండే వారి నోరు మెదపనివ్వలేదు. ఇక్కడ వుండే వారికి చేతి నిండా డబ్బులు వున్నాయి కాబట్టి మేము ఎవరినైనా కొనగలుగుతాము, ఏమైనా చేస్తామనే ధోరణిలో వున్నారు. దానికి సరియైన విధంగా మూల్యం చెల్లించక తప్పదు. అవినీతి అక్రమాలకు, దుర్మార్గాలకు, ధర్మం లేకుండా చేస్తున్న పనులకు, ఈ ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదు. హనుమంతుడు లంకకు వెళ్లి వచ్చి, రామచంద్రుడిని కలుసుకుని ' రామచంద్రా లంక చాలా బ్రహ్మాండంగా వుంటుంది, ఎక్కడ చూసినా పెద్ద పెద్ద భవనాలు వున్నాయి, రావణాసురుడి గురించి చెప్పాలంటే, చాలా మేధావి, చాలా శక్తివంతమైన వాడు, చాలా బలవంతుడని ' చెబుతాడు. రాముడు చాలా నీరసపడిపోతాడు. అటువంటి వ్యక్తిని ఏ విధంగా గెలవగలమని ఆలోచిస్తూ వుంటాడు. హనుమంతుడు కంటిన్యూ చేస్తున్నాడు, ' అన్నీ బాగానే వున్నాయి కాని నీతి లేని వాడు, ధర్మం లేని వాడు ' అంటాడు. రాముడు ఒక్కసారిగా లేచి ఖచ్చితంగా మనం అతనిని గెలుస్తాము, అతనిని ఓడించగలమని చెబుతాడు. కనుక నీతి నియమాలు లేని వాళ్లు, తమను తమ చుట్టు ప్రక్కల వుండే వారు కాపాడతారని అనుకోవడం చాలా పొరపాటవుతుంది. అందువల్ల నీతి నియమాలు లేని ప్రభుత్వం మీది. అన్నీ సర్వనాశనం చేసుకున్న ప్రభుత్వం కాబట్టి మీరు తప్పకుండా మూల్యం చెల్లించాల్సి వుంటుందని చెబుతున్నాను.

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

అధ్యక్షా, కాంగ్రెస్ సభ్యులు లాబీలలో కలిసినపుడు చెబుతూ వుంటారు, '' మీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిదేమున్నది, మా ముఖ్యమంత్రి గారు చాలా బ్రహ్మాండంగా మా వ్యక్తిగత పనులు చేసి పెడతారు, అందరికీ ఏ పనులు కావాలంటే ఆ పనులు చేసి పెడతారు, మీ ముఖ్యమంత్రి అట్లా ఏమైనా చేసి పెట్టారా '' అని అడుగుతూ వుంటారు. ఇట్లా చాలా చాలా చెబుతూ వుంటారు. ప్రజాస్వామ్యంలో మనం ప్రజా ధనం యొక్క ధర్మ కర్తలం, ప్రజా ధనాన్ని దుర్వినియోగ పరచకూడదు.

చైర్మన్ : ఈ సభను రేపు ఉదయం 8.30 గంటలకు వాయిదా వేస్తున్నాను.

( సభ 22-02-07 ఉదయం 8.30 గంటలకు సమావేశమగు నిమిత్తం, మధ్యాహ్నం 1.27 గంటలకు వాయిదా వేయబడినది )